ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

5-12-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 305, పేజీలు : 12 వెల : 6.50


**కొండచరియలు విరిగిపడి 47 మంది మృతి**

**మణిపూర్‌లో మళ్లీ హింస.. 13 మంది మృతి**

9వ

# ముంచెత్తుతున్న 'మిచౌంగ్'

- కోస్తాతీరంలో ముందుకు వచ్చిన సముద్రం
- పలు రైళ్ల రాకపోకలు రద్దు
- నిలిచిపోయిన విమానాలు
- విద్యాసంస్థలకు సెలవులు
- రంగంలోకి ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు
- నేడు మచిలీపట్నం - బాపట్ల మధ్య తీరం దాటే అవకాశం
- స్వర్ణముఖి బ్యారేజీ పది గేట్లు ఎత్తివేత
- తిరుమలలో పర్యాటక కేంద్రాలు మూసివేత

**విజయవాడ, డిసెంబరు 4, ప్రభాతవార్త ప్రతినిధి :** నైరుతి బంగాళా ఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాను ప్రభావం అత్యంత తీవ్రంగా ఉంది. జనజీవనం పూర్తిగా స్తంభించింది. పలు రైళ్లను రద్దు చేశారు. విశాఖ, విజయవాడ, తిరుపతిలోని ఎయిర్‌పోర్టులో విమానాల రాకపోకలకు అంతరాయం కలిగింది. రహదారులు ఏరులై పారుతు న్నాయి. రోడ్డు మార్గంలో వర్షం నీరు ప్రవహిస్తుండటంతో పలు ప్రాంతాలతో సంబంధాలు తెగిపోయాయి. నెల్లూరు తదితర ప్రాంతాల్లో సుమారు పది గంటల నుంచి విద్యుత్‌కు అంతరాయం కలిగింది. రోడ్లపై చెట్లు కూలిపోయాయి. విద్యుత్ స్థంభాలు ఈదురుగాలులకు వంగిపోయాయి. పంటచేలల్లో నీరు చేరి చెరువులను తలపిస్తున్నాయి. సిఎం జగన్ స్వయంగా తుఫాను పరిస్థితిని సమీక్షిస్తున్నారు. అన్ని జిల్లాల్లో ప్రత్యేక కంట్రోల్‌రూంలు ఏర్పాటుచేశారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో అధికారులు సిబ్బంది నిమగ్నమయ్యారు. ఎన్ఆర్ఎఫ్ బృందాలు ప్రజలకు సహకరించడంలో నిమగ్నమయ్యాయి. నెల్లూరు, బాపట్లతో పాటు పలు ప్రాంతాల్లో సముద్రం సుమారు కిలోమీటరు వరకు ముందుకు వచ్చింది. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. చెన్నయ్‌కి 90 కిలోమీటర్లదూరంలో కేంద్రీకృతమైన తుఫాను ప్రస్తుతం గంటకు పదికిలోమీటర్ల వేగంతో ముందుకు సాగుతోందని వాతావరణ శాఖ తెలిపింది. తీవ్ర తుఫాను ప్రభావంతో తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరిజిల్లాలో అతి భారీ వర్షాలు కురుస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది. నెల్లూరుకు సమీపంలోని స్వర్ణముఖినది పొంగిపొర్లడంతో బ్యారేజీ గేట్లనుఎత్తివేశారు. కొన్నిగేట్లు మొరాయించడంతో వరద నీరు గేట్ల పైనుంచి ప్రవహిస్తోంది. కృష్ణా, స్వర్ణముఖి, గోదావరి నదులు, సముద్రతీర ≫2



బాపట్ల సమీపంలో సముద్రతీరంలో తుపాను ప్రభావంతో ఈదురుగాలులు

## తుపాను బాధితులకు తక్షణ సాయం అందించండి

### బాధిత జిల్లాలకు రూ. 2 కోట్ల నిధులు

### సహాయక చర్యలు స్వయంగా పర్యవేక్షిస్తా

### దెబ్బతిన్న గుడిసెలకు రూ. 10 వేలు తక్షణ సాయం

### యుద్ధ ప్రాతిపదికన పంట నష్టం అంచనా

**విజయవాడ,డిసెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మిచౌంగ్ తుఫాన్‌ను అత్యంత సమర్ధవంతంగా ఎదుర్కోవాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.ఎక్కడిక్కడ అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండి.యుద్ధప్రాతిదికన సహయక చర్యలు అందించాలన్నారు.తుఫాను బాధితులను ఆదుకోవడానికి ఎంత ఖర్చయిన ప్రభుత్వం భరిస్తుందన్నారు. ఇప్పటికే ప్రతి జిల్లా యంత్రాంగానికి సహయక చర్యలకు నిధులు కేటాయించామన్నారు.చిన్న ఫోన్ కాల్ వచ్చిన అధికార యంత్రాంగం స్పందిస్తుందన్నారు.బంగాళా ఖాతంలో తీవ్రవాయుగుండం తుఫాను ఏర్పడిన పరిస్థితుల దృష్ట్యా తీసుకోవాల్సిన సహయక చర్యలపై సిఎం జగన్ సోమవారం ఉదయమే అన్ని తన మజిలీ కార్యాలయం నుంచి సిఎం జగన్ ఎనిమిది జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నత అధికార యంత్రాంగంతో వర్చువల్ సమీక్షాసమావేశం నిర్వహించారు. తుఫాను సహయకచర్యలు,ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం,వారికి అవసరమైన సదుపాయాలు సమకూర్చడంపై కీలక ఆదేశాలు జారీ చేసారు. విద్యుత్తు సరఫరా అంతరాయం కలుగకుండా చూడటం,రోడ్లుపై పడిన చెట్లు తొలిగించడం, రవాణా వ్యవస్ధకు ఇబ్బంది కలుగకుండా చర్యలు వంటి అంశాలపై ఆయన అధికారులకు పలు ఆదేశాలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను సందర్భంగా ప్రభుత్వ అధికార యంత్రాంగం అంత అలస్వతం లేకుండా వ్యవహరించాన్నారు. హుద్‌హుద్ లాంటి పెద్ద,పెద్ద తుఫాన్లును చూసిన అనుభవం మనకు ఉంది. తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉంటూ యంత్రాంగాం సీరియస్‌గా ఉండాల్సిన అనుభవం ఉందన్నారు.బాపట్ల సమీపంలో మంగళవారం సాయంత్రం తుఫాను తీరందాటే అవకాశం ఉంది వాతావరణ అధికారులు ≫2



సోమవారం రాప్తాడులో జరిగిన వైఎస్సార్సీ సామాజిక సాధికార బస్సు యాత్రలో మాట్లాడుతున్న మంత్రి మేరుగ నాగార్జున

## బడుగులకు మరింత మేలు

### రాప్తాడు బస్సుయాత్ర సభలో మంత్రి మేరుగ నాగార్జున

### సామాజిక సాధికార బస్సుయాత్రకు పోటెత్తిన జనం

**అనంతపురం, డిసెంబరు 4 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో సోమవారం జరిగిన వైఎస్సార్సీ సామాజిక సాధికార బస్సు యాత్రకు జనం పోటెత్తారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన బస్సు యాత్రకు వేల సంఖ్యలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వైఎస్సార్సీ కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. రాప్తాడులోని జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద సోమవారం సాయంత్రం జరిగిన సామాజిక సాధికారత సభకు వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షులు, పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, అధ్యక్షత వహించారు. సభలో బాపట్ల ఎంపి నందిగామ సురేష్ మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్‌గెలిస్తే.. ఆంధ్రలో టిడిపి వారి హడావుడి ఏంటి..? పెళ్లిళ్ల వంటి శుభ కార్యక్రమాలు జరిగినప్పుడు బయట విస్తర్లు పడవేస్తే.. కుక్కలు మొరిగినట్లుగా టిడిపి వారి చేష్టలు ఉన్నాయని, ఆయన ధ్వజమెత్తారు. టిడిపి ఆవిర్భావానికి కారకుడైన నందమూరి తారక రామారావుకే టిడిపి ≫2




రాప్తాడు బస్సు యాత్రలో పాల్గొన్న జనం

## మిజోరంలో జడ్పీఎండే హవా



### 27 సీట్లతో ప్రభుత్వం ఏర్పాటుకు రెడీ

**ఐజ్వాల్, డిసెంబరు 4:** ఈశాన్య రాష్ట్రం మిజోరమ్‌లో ప్రాంతీయ కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేస్తోంది. బిజెపి, కాంగ్రెస్‌లను వెనక్కినెట్టి మిజోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్ (జడ్‌పిఎం) అక్కడ ప్రభుత్వం ఏర్పాటుచేసే మెజార్టీ స్థానాలు గెలుచుకుంది. మొత్తం 40 స్థానాల్లో 27 స్థానాలను జడ్‌పిఎం గెలిచింది. ముందు నుంచి ఫ్రంట్‌రన్నర్‌గా ఉన్న మిజోనేషనల్ ఫ్రంట్‌కు 10 స్థానాలు మాత్రమే లభించాయి. బిజెపికి రెండుస్థానాలురాగా కాంగ్రెస్ ఒకే ఒక్క ≫2


రైల్వేకోడూరు నియోజకవర్గంలో కొట్టుకుపోయిన కాజ్‌వే


నెల్లూరులో భారీ వర్షాలకు జలమయమైన రోడ్లు

# ముంచెత్తుతున్న 'మిచౌంగ్'

≫ ప్రాంతాల్లో నివాశితులను ఆయా జిల్లాల అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఎగువ ప్రాంతాల్లో పునరావాస శిబిరాలు ఏర్పాటు చేసి, వారికి భోజన, వసతి సదుపాయాలు కల్పిస్తున్నారు. రాష్ట్ర, జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి, పరిస్థితులను సమీక్షిస్తున్నారు. స్వయంగా సీఎం జగన్, సీఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి పరిస్థితులను సమీక్షించి, అధికారులకు కీలకసూచనలు జారీ చేస్తున్నారు.ఎక్కడికక్కడ సహాయకచర్యలకు క్షేత్రస్థాయి సిబ్బందిని పురమాయిస్తున్నారు. కొన్ని చోట్ల వాతావరణ చల్లబడి, ముసురు వాతావరణం ఏర్పడింది. ఎడ తెరిపిలేకుండా సన్నటి జల్లులుగా వానపడుతోంది. తుఫాను ప్రభావిత జిల్లాలన్నింటిలోను ముందస్తు జాగ్రత్త చర్యగా సోమ, మంగళవారాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. తుఫాను కారణంగా మంచుపట్టినట్లు రహదారులపై ముసురు వాతావరణం ఉండటంతో వాహనాల ప్రయాణం ఇబ్బందిగా మారింది. పలు వాహనాలను రోడ్లపక్కగా నిలిపివుంచారు. కొన్ని ప్రాంతాల్లో చెట్లు కూలి రోడ్లపై పడ్డాయి. దాంతో ట్రాఫిక్‌కు ఇబ్బంది ఏర్పడింది. వాటిని తక్షణ చర్యల్లో భాగంగా రహదారుల నిర్వహణ సంస్థలు, పోలీసులు క్రేన్‌లతో వాటిని తొలిగిస్తున్నారు. విజయవాడ, విశాఖ, గుంటూరు. కాకినాడ, ఏలూరు తదితర నగరాల్లో మోస్తరు వానలేనా ఎడతెరిపిలేకుండా కురుస్తున్నాయి. విజయవాడలో వర్షం ప్రభావం సామాన్య, మధ్యతరగతి జీవనంపై పడింది. తిరుమలలోని తుఫాను ప్రభావం ఉంది. భారీ వర్షాలతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. తిరుమలలో పర్యాటక ప్రాంతాలను మూసివేశారు. శ్రీకాళహస్తి సమీపంలోని సర్వముఖి ఆనకట్టవద్ద 2,004 అడుగులు మేర నీటి ప్రవాహం కొనసాగుతోంది. వర్షాల కారణంగా నదీ ప్రవాహం పెరుగుతూ వస్తోంది. దీంతో దిగువ ప్రాంతాల వారిని అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని లంక మిట్టకు ముంపు ప్రమాదం పొంచి ఉందనే సమాచారంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు. ఉమ్మడిగోదావరి జిల్లాల్లో వాన ప్రభావం ఉంది. ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తుండటంతో కొన్ని జిల్లాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈదురుగాలులతో కొన్ని ప్రాంతాల్లో చెట్లు నేలకూలాయి. వరద నీటితో వాగులు,వంకలు పొంగిప్రవహిస్తున్నాయి.ఈదురుగాలులకు విద్యుత్తు తీగలు తెగిపడటంతో కరెంటు సరఫరాను నిలిపివేయింది.వానలో సైతం ఈ తీగలను గుర్తించి తొలిగించే ప్రయత్నంలో విద్యుత్తు సిబ్బంది పనిచేస్తున్నారు.తుఫాను కారణంగా బాపట్ల మండలం సూర్యలంక ఆదివి పల్లెపాలెం తీరంలో సముద్రం అల్లకల్లోలంగా మారింది. సముద్రంలో అలలు ఎగసిపడుతున్నాయి. తుఫాను ప్రభావంతో నెల్లూరు నగరంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. 13 పునరావాస కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. దాదాపు 250 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. తుఫాను కారణంగా ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా వర్షాలు పడుతున్నాయి పాఠశాలలకు విద్యాశాఖ సెలవు ప్రకటించింది., ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తుఫాను ప్రభావం కనిపిస్తోంది. తీర ప్రాంతమైన సూళ్ళూరుపేటలో ఈదురుగాలులతో కూడిన వర్షం పడుతుంది. తుఫాను ప్రభావంతో దాదాపుగా కోస్తాంధ్ర,రాయలసీమ ప్రాంత జిల్లాల్లో వానలు పడుతున్నాయి.,ఉత్తరాంధ్రలోను అక్కడక్కడ వానలు కురుస్తున్నాయి.

# తెలంగాణలో ఇంకా తేలని 'సీఎం'

## కాంగ్రెస్‌లో ఏకాభిప్రాయం రాకపోవడంతో ప్రమాణ స్వీకారం వాయిదా

**హైదరాబాద్, డిసెంబర్ 4,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి ఎంపిక వ్యవహారం ఉత్కంఠకు తెరలేపింది. సిఎల్పి నేత ఎంపిక చేసే బాధ్యత అధిష్టానంకు గెలిచిన ఎమ్మెల్యేలు ఇచ్చారు. సిఎల్పి నాయకుడు ఎవరనేది ఇంకా అధిష్టానం ప్రకటించలేదు. సిఎం పేరు అదిగో ఇదిగో ఇప్పుడే తొందరలోనే ప్రకటిస్తారు. ఏడుగంటలకు ప్రమాణస్వీకారం వుంటుంది అని హడావిడిచేశారు. సిఎం ఎవరనేది అధిష్టానం ప్రకటించకుండా వాయిదా వేసింది. ఏఐసిసి పరిశీలకులు కర్నాటక ఉపముఖ్యమంత్రి డికెశివకుమార్‌తో పాటు నలుగురు ఏఐసిసి పరిశీలకులను ఢిల్లీకిరమ్మని హైకమాండ్ పిలవడంతో వారు వెళ్లి పోయారు. టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డివైపు కాంగ్రెస్ అధిష్టానం మొగ్గుచూపిందని ఆయన పేరు ప్రకటన లాంఛనమే అని తొలుత ప్రచారం జరిగింది. తూర్పు జగ్గారెడ్డి మినహా కాంగ్రెస్ పార్టీలోని హేమాహేమీలు ఎమ్మెల్యేలుగా గెలుపొందటంతో ముఖ్యమంత్రి కుర్చీని ఆశించే బెల్లాహీపుల సంఖ్య ఎక్కువైంది. టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి సిఎం రేసులో ముందంజలో వుండగా మిగితా నాయకులు ఎన్నిలు ప్రచారార్భ్రమంలో తమ నియోజకవర్గాలకు మాత్రమే పరిమితమై ముఖ్యమంత్రి పరుగుపందెంలో వెనకబడినారు. రేవంత్‌రెడ్డి 63నియోజక వర్గాలలో 87 సమావేశాలలో పాల్గొని ప్రచారం చేశారు.రేవంత్‌కు సిఎం పదవి ఇస్తారనే ప్రచారంతోనే వీరంతా డికేను కలిసినట్లు ప్రచారం జరుగుతుండటంతో సిఎల్పి సమావేశంకు ముందు కాంగ్రెస్ సీనియర్లు ఉత్తమ్ కుమార్‌రెడ్డి కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, భట్టివిక్రమార్క, దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ళ శ్రీధర్‌బాబుతో డికె శివకుమార్ భేటి అయ్యారు.రేవంత్‌కు సిఎం పదవి ఇస్తారనే ప్రచారంతోనే వీరంతా డికేను కలిసినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ భేటి అనంతరం వీరంతా సిఎల్పి సమావేశం కోసం ఎల్లా హోటల్‌కు బయలు దేరారు. కాంగ్రెస్ హైకమాండ్‌కు ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపిక బాధ్యత ఇస్తూ సిఎల్పి తీర్మానం చేయగానే ఈ అంశంను ఏఐసిసి పరిశీలకులు మల్లికార్జున ఖర్గేకు తెలిపారు. సిఎం అభ్యర్థి పేరును హైకమాండ్ వెంటనే ప్రకటిస్తుందని ఆ వెనువెంటనే సాయంత్రం ఏడుగంటలకు ముఖ్యమంత్రితో పాటు నలుగురు మంత్రులు కూడా ప్రమాణస్వీకారం చేస్తారని హడావిడి చోటు చేసుకుంది. మరోవైపు రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం ఏర్పాట్లు చకచక జరిగింది. టెంట్లు, మైకులు కుర్చీలు పెద్ద ఎత్తున రాజ్‌భవన్‌కు చేర్చారు. ప్రమాణస్వీకారం వాయిదా పడిందని తెలియగానే జిఎడి, ప్రొటోకాల్, ఇంటెలిజెన్స్ ఇతర శాఖల అధికారులు రాజ్‌భవన్‌నుంచి వెళ్లి పోయారు. సోనియాగాంధీ ఇంట్లో జరిగే పార్లమెంటు వ్యూహరచన సమావేశం కంటే ముందే సిఎం అభ్యర్థి ప్రకటన వెలువడుతుందని ప్రచారం జరిగింది. ముఖ్యమంత్రి అభ్యర్థి ప్రకటన వెలువడలేదు.రేవంత్‌రెడ్డి తోపాటు మంత్రులుగా సీతక్క, భట్టివిక్రమార్క, ప్రమాణస్వీకారం చేయనున్నారనే వార్తలతో మాజీ పిసిసి చీఫ్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి అలక బూనారు. తనకు ఇప్పుడే మంత్రి పదవివ్వాలని ఆయన డిమాండ్‌చేశారని ప్రచారం జరుగుతోంది. ఢిల్లీలో పార్లమెంటు వ్యూహరచన సమావేశంలో తెలంగాణ అంశమే చర్చకు రాలేదని జయరాం రమేష్ తెలిపారు. మంగళవారం ఉదయం వరకు ఉత్కంఠత నెలకొనే అవకాశం వుంది. సిఎం ఎవరనేది తేల్చేందుకు శివకుమార్ వెంట నలుగురు ఏఐసిసి పరిశీలకులు ఢిల్లీ వెళ్లారు. కాగా, సిఎల్పి నాయకుడి పేరు ప్రకటన ఆలస్యం కావడమంటూ ఏమిలేదని కాంగ్రెస్‌కు ఒక విధానం వుంటుందని తెలంగాణ ఇంచార్జీ మాణికరావ్‌ఠాక్రే మీడియాకు తెలిపారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:04/12/23

DAY - SINGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 248920
2nd Prize Rs.7000/- 75115
3rd Prize Rs.3500/-
13745 16263 25460 31186 35192
40229 45086 49130 64553 70306
4th Prize Rs.200/-
1760 3041 4027 4913 5362 6496 7322
7613 8702 9001
5th Prize Rs.100/-
1447 1638 1651 3301 3878 3918 6057
7182 7675 7907
6th Prize Rs.50/-
0005 1895 3460 5140 6722 8091 9318
0191 2006 3648 5348 6953 8165 9436
0212 2014 3870 5635 6998 8181 9459
0243 2113 4007 5747 7102 8285 9569
0458 2236 4054 5811 7171 8356 9656
0484 2297 4188 5849 7199 8624 9803
0738 2356 4311 5886 7204 8682 9854
0957 2543 4467 5889 7208 8700 9889
0982 2629 4613 5978 7375 8718 9895
1034 2643 4756 6129 7481 8780 9908
1094 2865 4768 6175 7945 8817
1288 2932 4813 6256 7961 8987
1629 2933 4831 6355 8019 9025
1680 3020 4981 6538 8029 9216
1766 3310 5048 6541 8062 9233

DAY - KUIL SERIES Dr No:216
1st Prize Rs.100000/- 391978
2nd Prize Rs.7000/- 26209
3rd Prize Rs.3500/-
07268 07350 19096 27016 34503
42550 44929 46424 51770 60252
4th Prize Rs.200/-
0268 2036 3264 6148 7112 7387 7435
7682 9384 9970
5th Prize Rs.100/-
0728 1580 1769 3589 5021 6950 7543
7561 8502 9251
6th Prize Rs.50/-
0072 2463 3587 4716 6269 7823 9016
0124 2628 3614 4812 6530 8047 9049
0205 2647 3650 4985 6555 8172 9090
0776 2683 3675 5368 6741 8175 9132
0915 2795 3699 5437 6879 8201 9255
0964 2837 3933 5532 6999 8302 9391
1142 2899 3956 5617 7007 8355 9710
1200 3026 3974 5623 7017 8427 9724
1528 3049 4047 5709 7089 8448 9858
1577 3168 4057 5741 7326 8459 9964
1586 3282 4258 5749 7336 8702
2018 3314 4461 5884 7372 8703
2094 3453 4499 5967 7575 8795
2132 3461 4607 6038 7660 8832
2146 3549 4624 6219 7750 8887

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:04/12/23

DAY - ROSA SERIES Dr No:216
1st Prize Rs.100000/- 449273
2nd Prize Rs.7000/- 78595
3rd Prize Rs.3500/-
07997 26979 39125 41786 51810
53939 57310 69870 99107 99138
4th Prize Rs.200/-
0072 0238 0699 1988 2119 3132 5132
7723 8392 8556
5th Prize Rs.100/-
0222 0405 1052 1993 2173 6287 6365
8759 8992 9740
6th Prize Rs.50/-
0070 2020 3432 4664 5779 7129 8722
0399 2203 3545 4844 5824 7139 8921
0488 2223 3796 4915 5863 7174 8952
0685 2242 3890 4925 5948 7328 9074
0763 2375 3893 4942 5979 7512 9147
0842 2514 3913 4973 6001 7701 9187
0933 2638 3972 5030 6106 7709 9281
1003 2734 3996 5296 6193 7735 9345
1021 2736 4085 5349 6391 7765 9370
1229 2783 4276 5448 6488 7890 9450
1311 2792 4301 5518 6545 8017
1631 2869 4411 5546 6600 8285
1797 3016 4431 5682 6714 8324
1940 3262 4463 5689 6844 8344
1971 3337 4573 5767 7079 8621

DAY - DEAR SERIES Dr No:216
1st Prize Rs.100000/- 779365
2nd Prize Rs.7000/- 62557
3rd Prize Rs.3500/-
27047 30899 35149 36779 51489
70347 72187 74822 82223 97154
4th Prize Rs.200/-
0234 0896 1296 1743 6481 6807 7342
7968 9059 9520
5th Prize Rs.100/-
1106 1877 2358 2820 2967 3160 4970
6774 8008 9003
6th Prize Rs.50/-
0118 1688 2966 4994 7382 8437 9697
0279 1717 3289 5073 7399 8609 9706
0295 1896 3393 5210 7487 8746 9716
0309 2015 3773 5585 7553 8867 9753
0313 2131 3797 5708 7565 8946 9767
0387 2144 3826 5720 7600 9122 9825
0599 2179 4038 5812 7814 9132 9868
0804 2238 4139 5977 7831 9158 9891
0807 2346 4180 6099 7868 9356 9934
1221 2386 4185 6120 7895 9402 9961
1356 2428 4301 6134 8021 9418
1389 2669 4403 6550 8099 9436
1464 2795 4462 6993 8108 9443
1498 2822 4727 7127 8301 9626
1682 2915 4864 7159 8320 9650

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:04/12/23

DAY - THANGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 561852
2nd Prize Rs.7000/- 19920
3rd Prize Rs.3500/-
09198 11567 31083 32588 55372
66875 76993 81649 84782 97751
4th Prize Rs.200/-
2716 2816 2967 6306 7332 7467 7837
8587 9130 9787
5th Prize Rs.100/-
0276 2886 2941 3226 4026 6823 7889
8865 9140 9921
6th Prize Rs.50/-
0085 1547 3590 4554 5901 7706 9072
0218 1591 3694 4741 6120 7968 9120
0330 1602 3695 4776 6236 8040 9141
0595 1690 3822 4883 6345 8118 9377
0749 1702 3867 5022 6604 8338 9398
0759 1746 3869 5129 6748 8376 9461
1101 1895 3957 5198 6780 8483 9541
1122 1924 3982 5240 6841 8590 9646
1229 1931 3990 5296 6886 8869 9760
1288 1970 4196 5421 6887 8872 9818
1305 2460 4201 5432 6912 8928
1374 2561 4222 5548 7030 8987
1454 2609 4231 5560 7240 8993
1478 2710 4375 5614 7546 9019
1488 3543 4542 5759 7688 9058

DAY - VAIRAM SERIES Dr No:75
1st Prize Rs.50000/- 831467
2nd Prize Rs.7000/- 17470
3rd Prize Rs.3500/-
03902 07060 07120 31291 70250
75351 76047 81731 83239 84221
4th Prize Rs.200/-
0645 2521 5014 5168 6455 6964 7520
8123 8323 8745
5th Prize Rs.100/-
2312 2501 3749 3797 4286 5521 7731
8470 8558 8586
6th Prize Rs.50/-
0009 1757 2983 4362 5501 7148 9060
0278 1790 2991 4590 5595 7270 9200
0301 1793 3077 4638 5654 7700 9215
0325 1879 3080 4665 5846 7789 9365
0417 1892 3207 4708 6067 7797 9388
0458 2310 3252 4787 6167 7819 9577
0711 2383 3349 4823 6269 7943 9829
0765 2427 3526 4835 6311 8012 9898
0811 2510 3781 5011 6383 8177 9929
0959 2577 3893 5085 6386 8288 9953
1316 2687 4023 5090 6388 8292
1393 2781 4143 5139 6746 8851
1402 2785 4202 5336 6767 8936
1425 2848 4204 5424 6805 9038
1680 2864 4297 5456 7133 9053

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:04/12/23

DAY - NALLANERAM SERIES Dr No:216
1st Prize Rs.50000/- 746103
2nd Prize Rs.7000/- 22589
3rd Prize Rs.3500/-
05681 30584 34392 64744 65503
66421 85559 89113 91929 96544
4th Prize Rs.200/-
0913 2159 3073 4578 4962 5339 5990
6400 7657 9378
5th Prize Rs.100/-
0435 1009 1208 2681 4243 5018 6891
7368 8027 8672
6th Prize Rs.50/-
0057 1263 2547 4136 5629 7626 9354
0155 1311 2850 4229 5667 7761 9477
0229 1355 2881 4263 5850 7782 9595
0380 1765 3019 4527 6030 8024 9628
0381 1795 3110 4549 6240 8079 9646
0406 1821 3197 4628 6288 8229 9721
0592 1849 3233 4638 6444 8283 9776
0653 1903 3354 4683 6517 8383 9782
0684 2029 3398 4913 6813 8428 9790
0838 2047 3410 4973 6906 8649 9959
0855 2102 3445 5011 6943 8665
0943 2112 3624 5278 7052 8776
1096 2333 3896 5436 7139 8940
1168 2349 4027 5540 7174 9137
1216 2418 4029 5572 7425 9189

DAY - MANI SERIES Dr No:75
1st Prize Rs.50000/- 697522
2nd Prize Rs.7000/- 07545
3rd Prize Rs.3500/-
03031 11741 17628 39277 57410
60051 62027 85291 92283 95586
4th Prize Rs.200/-
0394 0454 2202 2236 3125 4189 6168
7245 9926 9990
5th Prize Rs.100/-
0187 1265 2637 2930 3565 5304 7098
7748 7827 8243
6th Prize Rs.50/-
0085 1980 3240 4849 6998 8025 9249
0288 2013 3342 4895 7088 8087 9269
0369 2016 3467 5042 7108 8110 9336
0389 2060 3492 5151 7120 8131 9362
0408 2112 3607 5488 7144 8500 9536
0453 2124 3880 5618 7336 8626 9558
0580 2139 3940 5664 7387 8661 9694
0609 2173 4234 6151 7438 8667 9729
0626 2191 4255 6238 7473 8684 9768
0632 2379 4406 6285 7477 8775 9974
0656 2718 4411 6287 7592 8905
0686 2901 4617 6315 7719 8952
0853 2943 4696 6337 7901 9015
1309 3184 4706 6391 7951 9056
1508 3210 4782 6861 7959 9065

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:04/12/23

DAY - KUMARAN SERIES Dr No:216
1st Prize Rs.50000/- 128413
2nd Prize Rs.7000/- 24963
3rd Prize Rs.3500/-
06062 08952 21304 27572 43366
46160 59701 67544 75811 82956
4th Prize Rs.200/-
0170 0455 0747 0878 2513 5004 6351
7231 7795 8891
5th Prize Rs.100/-
0418 4014 4040 4171 4544 6544 6576
6898 8779 9224
6th Prize Rs.50/-
0173 1542 3634 5140 6934 8265 8999
0240 1612 3679 5329 7013 8454 9206
0255 1835 3886 5349 7071 8455 9241
0597 1991 3957 5356 7083 8474 9419
0614 2555 4013 5433 7313 8506 9426
0708 2653 4019 5645 7333 8509 9437
0718 2662 4036 5691 7342 8596 9473
0724 2819 4056 5763 7476 8649 9545
0768 2853 4277 5932 7577 8651 9555
0800 2914 4282 6072 7768 8711 9620
0869 2980 4468 6370 7811 8725
0929 3026 4503 6483 7874 8738
1067 3322 4532 6677 7970 8776
1397 3426 4624 6753 8089 8796
1501 3478 5072 6873 8196 8873

DAY - VISHNU SERIES Dr No:216
1st Prize Rs.50000/- 938924
2nd Prize Rs.7000/- 54517
3rd Prize Rs.3500/-
02404 10551 37776 54294 61331
63811 64627 72946 93423 98991
4th Prize Rs.200/-
1487 2032 2207 2410 2783 3219 4422
5663 6016 6583
5th Prize Rs.100/-
1281 4218 4748 5415 5636 5931 7277
7279 7978 9487
6th Prize Rs.50/-
0346 1935 3454 4389 5746 7309 8312
0546 1940 3578 4421 5754 7360 8494
0603 1992 3938 4550 5785 7405 8709
0735 2081 3947 4615 5799 7534 8729
0758 2095 3951 4682 5800 7567 8868
0973 2172 4008 4691 5838 7664 8956
0985 2535 4049 4902 6003 7726 9254
1025 2554 4135 5051 6142 7743 9296
1050 2620 4198 5104 6242 7954 9337
1242 2745 4267 5174 6312 7987 9678
1245 2860 4271 5444 6459 8001
1403 2868 4287 5533 6508 8010
1417 2948 4342 5660 6756 8016
1561 2955 4372 5681 6926 8047
1738 3110 4375 5714 7004 8225

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:04/12/23

DAY - SWARNALAXMI SERIES Dr No:216
1st Prize Rs.50000/- 187749
2nd Prize Rs.7000/- 76852
3rd Prize Rs.3500/-
19238 19750 21182 21404 32169
32597 32798 43591 54722 65937
4th Prize Rs.200/-
0420 0781 0945 2267 2304 3215 3525
3881 9807 9893
5th Prize Rs.100/-
0663 1335 1359 2247 2650 2812 3590
8629 8734 9843
6th Prize Rs.50/-
0001 1638 2595 4653 6662 7967 9372
0099 1639 2697 4680 6706 8008 9395
0101 1782 2804 4715 6930 8009 9425
0110 1862 2897 4753 6942 8038 9538
0169 1866 2913 4797 6957 8308 9575
0204 1902 2985 4973 6977 8314 9705
0364 2027 3052 5039 7093 8348 9721
0422 2056 3251 5086 7119 8400 9773
0443 2074 3379 5303 7135 8495 9813
0648 2305 3538 5471 7232 8684 9925
0871 2386 3725 5477 7391 8686
1121 2403 3729 6113 7464 8993
1158 2423 3836 6277 7707 9143
1323 2428 3856 6464 7884 9310
1396 2480 3976 6628 7932 9341

DAY - LION SERIES Dr No:75
1st Prize Rs.50000/- 475453
2nd Prize Rs.7000/- 86387
3rd Prize Rs.3500/-
18700 29592 31703 42241 53435
64215 75700 86843 97205 97999
4th Prize Rs.200/-
0040 1114 2203 2459 3591 3860 5278
5642 6648 8243
5th Prize Rs.100/-
1564 2616 5178 5637 5663 5878 7311
8112 8712 8917
6th Prize Rs.50/-
0108 1568 3226 4646 6278 7273 9002
0473 1815 3305 4721 6303 7278 9059
0480 1844 3436 4951 6503 7489 9061
0686 1846 3554 5022 6515 7558 9183
0716 2108 3762 5201 6530 7564 9184
0852 2136 3834 5364 6579 7678 9209
0853 2154 4063 5383 6681 7792 9213
0945 2223 4105 5387 6683 8014 9214
0956 2344 4130 5388 6759 8088 9264
1016 2512 4259 5399 6820 8403 9434
1037 2595 4290 5657 6923 8436
1118 2623 4405 5697 6943 8461
1193 2652 4436 5969 7135 8537
1250 3104 4551 5987 7222 8925
1397 3111 4578 6187 7253 9000

# సాయం అందించండి

≫ చెబుతున్నారు.ఈ విషయాన్ని అన్ని స్థాయిల అధికార యంత్రాంగం పరిగణనలోకి తీసుకోవాలన్నారు. గంటలకు 110 కిలో మీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్న విషయాన్ని గమనించాలన్నారు. అత్యవసర ఖర్చులకు జిల్లాకు రూ.రెండు కోట్ల చొప్పున నిధులు ఇవ్వాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసారు.

ప్రతి జిల్లాకు సీనియర్ అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమించామని తెలిపారు.వీరంతాకూడా జిల్లాల యంత్రాంగంతో కలిసి సహాయక చర్యలను పర్యవేక్షిస్తారు. పశువులకు ఎలాంటి ప్రాణ నష్టం రాకూడదన్నారు.ఆ మేరకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.కోతకు వచ్చిన ఖరీఫ్ పంటను కాపాడకోవడం అన్నది చాలా ముఖ్యమన్నారు,నిన్న ఒక్క రోజే 97 వేల టన్నుల ధాన్యాన్ని సేకరించామన్నారు.6.5లక్షల టన్నుల ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించామన్నారు. పంటకోయని ప్రాంతాల్లో వీలైనంత మేర కోయకుండా వాయిదా వేసుకుంటే మంచిది అధికారులు చెప్పుతున్నారు.దీనిపై రైతులకు అవగాహన కల్పించాలి. కోసి ధాన్యాన్ని వెంటనే సేకరించడంపై అధికారులు దృష్టిపెట్టాలి.యుద్ధప్రాతిపదికన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయడంపై అధికారులు శ్రద్ధపెట్టాలన్నారు. తేమ,రంగులాంటి అంశాలను పట్టించుకోకుండా రైతులకు అండగా నిలవాలనా న్నరు.తుఫాను దృష్ట్యా రైతులకు తోడుగా నిలవాల్సి ఉందన్నారు.

అన్ని రకాలుగా రైతులకుతోడుగా నిలవడంఅన్నది అత్యంత ప్రాధాన్యత్తో కూడిన అంశంగా భావించాలన్నారు. 308 శిబిరాలు ఏర్పాటు గుర్తించామని,అప్పటి వరకు 181 తెరిచామన్నారు. అవసరమైన ప్రతి చోట పునారావాస శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు.ఇప్పటికే 5 ఎన్డీఆర్ఎఫ్ టీమ్స్,5 ఎస్టీఆర్ఎఫ్‌టీమ్స్ అందుబాటులో ఉన్నాయన్నారు.ఇతర రాష్ట్రాలకు లేని,మనకు మాత్రమే ఉన్న మరో బలం ఏంటంటే గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ అన్నారు.విలేజీ క్లినిక్స్ అర్బీకేలు కుడా మనకు ఉన్నాయన్నారు.ఇది మనకు ఉన్న పటిష్టమైన బలమన్నారు.ఇతర రాష్ట్రాలకు ఇటువంటి వ్యవస్థలేదన్నారు.అందువలన ఈ యంత్రాంగాన్ని బాగా వినియోగించుకోవాలన్నారు.ప్రజల ప్రాణాలను రక్షించడంలో,తుఫాను వల్ల భారీ వర్షాల వల్ల దెబ్బతినే అవకాశాలున్న ప్రాంతాల్లో వీరి సేవలను వినియోగించుకోవాలన్నారు.సహాయక శిబిరాల్లో వచ్చే ప్రజలకు మంచి సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు.మనం ఉంటే ఎలాంటి సదుపాయాలు కోరుకుంటామో, అలాంటి సదుపాయాలు ఉండాలన్నారు. మందులు, మంచినీరు,మంచి ఆహారం అందించాలన్నారు. కాస్త డబ్బు ఖర్చైనా పర్వాలేదు,సదుపాయాల విషయంలో ఎలాంటి లోటూ రాకూడదన్నారు.క్యాంపు నుంచి ఇంటికి వెళ్లేటప్పుడు చిరునవ్వుతో వారు ఇంటికి వెళ్లాలన్నారు.ప్రతి ఒక్కరికి రూ.1000,లేదా కుటుంబానికి గతంలో మాదిరిగా కాకుండా రూ.2500లు ఇవ్వాలన్నారు.క్యాంపులకు రాకుండా ఇళ్ళలోకి నీళ్లు చేరిన కుటుంబాల వారి 25 కేజీల బియ్యం,కిలో కందిపప్పు,లీటరు నూనె,కిలో ఉల్లిపాయలు,కిలో బంగాళా దుంపలు ఇవ్వాలన్నారు.ఈ రేషన్ వారికి సక్రమంగా అందించాలన్నారు.గాలులు,వర్షాలు వల్ల గుడిసెలు వంటివి దెబ్బతింటే తక్షణం రూ.10వేలు ఇవ్వాలన్నారు.బాధితుల పట్ల దయతో బాధ్యతతో,మానవత్వంతో సానుభూతితో అందించాలన్నారు.పరిహారాన్ని సకాలంలో అందించాలన్నారు.తుఫాను తగ్గుముఖం పట్టిన 24గంటల్లో వీటిని అందించాలన్నారు.

గ్రామ సచివాలయాలు,వాలంటీర్ల వ్యవస్థను వినియోగించుకుని బాధితులను గుర్తించి వెంటనే వారికి ఇవ్వాల్సినవి ఇవ్వాలన్నారు.ఎమర్జెన్సీ సర్వీసులు నిర్వహణపై దృష్టి పెట్టాలన్నారు. జనరేటర్లును అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గర్భిణీలను ఆస్పత్రులకు తరలించాలన్నారు.తుఫాను వల్ల వచ్చే వర్షాలు తగ్గుముఖం పట్టిన తరువాత వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలన్నారు.పారిశుద్ధ్య కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలన్నారు. తుఫాను,వర్షాలు తగ్గాక పంటలకు జరిగిన నష్టంపై వెంటనే ఎన్యుమరేషన్ పూర్తి చేయాలన్నారు. విద్యుత్తు రవాణా సౌకర్యాలకు అంతరాయం ఏర్పడితే వెంటనే యుద్ధ ప్రాతిపదికన వాటిని సరిచేయాలన్నారు,సాధారణ పరిస్థితులను తీసుకురావడంపై ప్రత్యేకాధికారులు దృష్టి పెట్టాలన్నారు. తాను కుడా ప్రజల దగ్గరకు వెళ్ళి, కలెక్టర్లు బాగా చేసారా? లేదా; అని అడుగుతానన్నారు. బాగానే చేసారనే ప్రజలు సంతోషంగా తనకు చెప్పాలన్నారు.తుఫాను బాధిత ప్రాంతాలో తిరుగుతాను,ప్రభుత్వ యంత్రాంగం పనితీరు అడిగి తెలుసుకుంటాను,సహాయం అందలేదు,బాగా చూసుకోలేదన్నా మాట బాధితుల నుంచి వినిపించకూడదన్నారు.సంతృప్తకరస్థాయిలో తుఫాను బాధితులందరికి సహాయంవ అందాలన్నారు. హోం మంత్రి తానేటి వనిత,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ కెవి రాజేంద్రనాద్‌రెడ్డి, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి ౣ,వివిధశాఖల ఉన్నతాధికారులు జి,సాయిప్రసాద్,ఎస్ఎస్ రావత్,బి.రాజశేఖర్,వి.విజయానంద్, ముద్దా తిరుమల కృష్ణబాబు, గోపాలకృష్ణ ద్వివేది, ప్రదుమ్న, అరుణ్‌కుమార్, జి,వీరపాండియన్, ఎస్.సురేష్ కుమార్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# బడుగులకు మరింత మేలు

≫అధినేత చంద్రబాబునాయుడు వెన్నుపోటు పొడిచిన వ్యక్తి అని ఆయన దుయ్యబట్టారు. జన్మభూమి కమిటీల పేరుతో టిడిపి కార్యకర్తలు రాష్ట్రాన్ని దోచుకునే విధంగా చేసి, పాలన కొనసాగించిన చంద్రబాబుకు రాబోయే ఎన్నికల్లో కూడా ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. చంద్రబాబుకు తోడుగా నిలిచిన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు కూడా చంద్రబాబు నుంచి వెన్నుపోటు తప్పదని ఆయన జోస్యం చెప్పారు. సింహం సింగిల్‌గానే వస్తుంది అన్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్సీ సింగిల్‌గానే పోటీ చేస్తుందని, దమ్మొంటే టిడిపికి పొత్తుల్లేకుండా బరిలోకి దిగాలని సవాల్ విసిరారు. సామాన్య వ్యవసాయ కూలీ అయిన తనను ఢిల్లీలో సభలో కూర్చునే విధంగా చేనసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. సిఎం జగన్ వల్ల అణగారిన వర్గాలకు ఎన్నో ఉన్నత పదవులు రానించాయని, స్కూళ్లల్లో ఇంగ్లీష్ విద్యను ప్రవేశ పెట్టారని, అమ్మఒడి ద్వారా పేద పిల్లల భవిష్యత్తునే మార్చే విధంగా చేశారని, ఆయన వివరించారు. రాబోయే ఎన్నికల్లో రాప్తాడులో ఎమ్మెల్యేగా ప్రకాష్‌రెడ్డి, ఎంపిగా గోరంట్ల మాధవ్‌ను, సిఎంగా వైఎస్ జగన్‌ను చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనిప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసింది అంతా ఇంతా కాదని వెల్లడించారు. అంబేద్కర్ లాంటి ఎందరో మహానుభావులు బడుగు బలహీన వర్గాలకు ఏ మేలు చేయాలనుకున్నారో ఆ మేళ్లను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా చేసి చూపించి అణగారిన వర్గాల్లో మహానేతగా నిలిచిపోయారని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో కుల గణన జరుగుతోందని దీని వల్ల అణగారిన వర్గాలకు రాబోయే రోజుల్లో ఇంకా మేలు జరుగుతుందని తెలిపారు. తెలంగాణ ఎన్నికల ద్వారా రాజకీయాలంటే సినిమాల్లో నటించినంత ఈజీ కాదని పవన్ కల్యాణ్‌కు అర్థమైందన్నారు. హాజరైన ప్రజలను చూస్తే రాప్తాడు ఎమ్మెల్యేగా ప్రకాష్‌రెడ్డిని, మళ్లీ అత్యంత మెజార్టీతో గెలిపంచుకోవాలని, ఎంపిగా గోరంట్ల మాధవ్‌ను గెలుపించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మరోమంత్రి గుమ్మనూరు జయరామ్ సభలో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నవరత్నాలు పథకాల ద్వారా సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేశారని, సొఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన కృషి అంతా ఇంతా కాదని వివరించారు. భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో చంద్రబాబు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు చేస్తున్న కార్యక్రమాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ముగ్గురు పెళ్లాలకే న్యాయం చేయని జనసేన అధినేత పవన్ కల్యాణ్ సామాన్య ప్రజలకు ఏం చేస్తారని ఆయన వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని చేయాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. రాప్తాడు నుంచి ప్రకాష్‌రెడ్డి మళ్లీ గెలిపించి సిఎంకు గిఫ్ట్‌గా ఇవ్వాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. టిడిపి హయాంలో రాప్తాడులో రక్తం పారిందని, వైఎస్సార్సీ హయాంలో ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎక్కడా గొడవలు, కక్షలు లేకుండా రక్తపాతం లేకుండా చర్యలు తీసుకున్నారని ఆయన వివరించారు. ఎంపి గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ..సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటకు వెనక్కు తగ్గడని ఆయన సామాన్యుల పాలిట, బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో మేలు చేశారని వెల్లడించారు. రాప్తాడులో ప్రకాష్‌రెడ్డిని 2024 ఎన్నికల్లో మళ్లీ గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సభలో పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య తదితరులు ప్రసంగించారు. ఈ కార్య సభలో ఎమ్మెల్యేలో అనంత వెంకటరామిరెడ్డి, డాక్టర్ సిద్దారెడ్డి, మడకశిర తిప్పేస్వామి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఉర్దు అకాడమి చైర్మన్ నదీమ్ అహ్మద్, రజకాభివృద్ధి సంస్థ చైర్మన్ రంగన్న, వైఎస్సార్సీ నాయకులు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, తోపుదుర్తి చందు, ఎడిసిసి బ్యాంకు అధ్యక్షులు లిఖిత, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీఎందే హవా

≫ స్థానంలో గెలిచి తన ఉనికిని కాపాడుకుంది. 21స్థానాల మెజార్టీ మార్కును జడ్‌పిఎం దాటి ఎక్కువ స్థానాలు సాధించడంతో ఇపుడు ఈశాన్యరాష్ట్రంలో జడ్‌పిఎం ప్రభుత్వం రాబోతోంది. రెండు పర్యాయాలు రాష్ట్రాని పాలించిన కాంగ్రెస్ పార్టీకి ఈసారి ఒకే ఒకస్థానం లభించి అందరినీ ఆశ్చర్యపరిచింది. మాజీ ఐపిఎస్ అధికారి అయిన జడ్‌పిఎం చీఫ్ ముఖ్యమంత్రి అభనయర్థి లాల్దుహోమా, స్టార్ ఇండియన్ ఫుట్ బాలర్ జెజెలాల్‌పెక్లువాలు కూడా విజేతలుగా నిలిచారు. ప్రస్తుత ముఖ్యమంత్రిజెఓరాంతంగా తన ఐజ్వాల్‌ఈస్ట్ వన్ సీటును కోల్పోయారు. డిప్యూటి చీఫ్ మినిష్టర్ తాన్లుయియా, కాంగ్రెస్ రాష్ట్ర అద్యక్షుడు లాల్‌స్వాతావంటివారు ఓటమి పాలయిన వారిలో ఉన్నారు. జడ్‌పిఎం పార్టీ తరపున గెలిచిన అభ్యర్థులందరినీ ఐజ్వాల్‌కు రావాలని ఆదేశాలు జారీ చేసారు. 2018 ఎన్నికల తర్వాత ఆరు ప్రాంతీయ కూటములనుంచి ఆవిర్భవించిన పార్టీగా జడ్‌పిఎం ఏర్పడింది. 2018లోనే పార్టీ ఎన్నికల్లోపోటీచేసి స్వతంత్ర అభ్యర్థులుగా ఎనిమిది మంది గెలిచారు. అయితే ఆనాడు పార్టీకి ఎన్నికల సంఘం గుర్తింపురాక పోవడంతో అందరూ స్వతంత్రులుగానే పోటీ చేసారు. ఐపిఎస్ అధికారిగా పనిచేసి రాజకీయాల్లోకి వచ్చిన లాల్దుహోమా మాట్లాడుతూ ఇవేమీ కొత్తకాదని ముందుగానే ఊహించానని, తాను అంచనావేసినట్లే గెలిచినట్లు చెప్పారు. రాష్ట్ర గవర్నర్ హరిబాబును కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరతామన్నారు. జడ్‌పిఎం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను భర్తీచేసేందుకు కృషిచేస్తుందని అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 05-12-2023, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
అష్టమి రా.12.37, పుబ్బ రా.3.37,
వ.రా.9.35-11.24, దు.ఉ.8.36-9.21,
2) రా.10.04-11.32
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** వాస్తవ పరిస్థితులను బేరీజు వేయడంలో నిర్ణయాలు తీసుకోనడంలో వెనుకటి చురుకుదనం లోపిస్తుంది.

**వృషభం:** డాక్యుమెంట్స్ లోపాలను గుర్తించి నష్టపోకుండా జాగ్రత్త పడతారు. వాహన యోగం.

**మిథునం:** న్యాయ నిపుణుల సలహాలు అవసరమవుతాయి. పొదుపు పథకాలకు గండి పడుతుంది.

**కర్కాటకం:** క్రిమినల్ కేసులకు సంబంధించి పరోక్షంగా ఇబ్బందులు ఎదురవుతాయి.

**సింహం:** ప్రతి విషయాన్ని సూక్ష్మదృష్టితో పరిశీలిస్తారు. దేవాలయ సందర్శనం చేసుకుంటారు

**కన్య:** మీ ఆలోచనలు సవ్యమైన దారిలో ఉండటం వలన ఫలితాలు కూడా మెరుగ్గా ఉంటాయి.

**తుల:** సన్నిహిత మిత్రులతో కలిసి నూతనమైన వ్యాపారాన్ని మొదలు పెట్టడానికి సమాలోచనలు సాగిస్తారు.

**వృశ్చికం:** మీ పై ప్రచారంలో ఉన్న అపవాదులను రూపుమాపుకునే ప్రయత్నాలకు గాను శ్రీకారం చుడతారు.

**ధనుస్సు:** ప్రజా సంబంధాలు వృద్ధి చేసుకోవడానికి ప్రాముఖ్యతనిస్తారు. వృద్ధాశ్రమాలను సందర్శిస్తారు.

**మకరం:** మీ మిత్రవర్గంలోని ఒకరితో అభిప్రాయ భేదాలు చోటు చేసుకుంటాయి. దైవదర్శనం.

**కుంభం:** మెరుగైన జీవితాన్ని సాగించడానికి అభివృద్ధి మార్గాలను అన్వేషిస్తారు. యోగా చేయండి.

**మీనం:** కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. విందు కార్యక్రమాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోల, హైదరాబాద్

# 'మిచౌంగ్'తో తిరుమలలో నిండిన జలాశయాలు

## గోగర్భమ్, పాపవినాశనం డ్యామ్‌గేట్లు అర్ధరాత్రి ఎత్తివేత, భారీవరదనీటితో రేణిగుంట విమానాశ్రయం రన్‌వే మూసివేత



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో గత మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో శేషాచలంకొండల్లోని ఐదు జలాశయాలు వరదనీరుతో నిండుకున్నాయి. కొండల్లోంచి వస్తున్న భారీగా వరదనీరుతో పూర్తిస్థాయిలో జలాశయాలు నీటిసామర్థ్యం చేరింది. నీటితో నిండిపోవడంతో సోమవారం రాత్రి గోగర్భమ్‌డ్యామ్, పాపవినాశనం డ్యామ్ గేట్లను ముందు జాగ్రత్తగా తెరచి నీటిని వదిలారు. ఈ కారణంగా లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను టిటిడి ఇంజనీరింగ్ అధికారులు, అటవీశాఖ అధికారులు తిరుపతి జిల్లా రెవెన్యూ అధికారుల సహకారంతో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఆదివారం ఉదయం నుండి సోమవారం ఉదయం 8గంటల వరకు తిరుమలలోనే 10 సెంటీమీటర్లు వర్షం కురిసింది. మిగిలిన ఆకాశగంగ, కుమారధార, పసుపుధార జలాశయాలు పూర్తి సామర్థ్యంతో నిండిపోయాయి. తిరుపతిజిల్లాలోనూ భారీ వర్షాలు కురుస్తుండటంతో సోమవారం ఉదయం నుండి రేణిగుంట విమానాశ్రయం రన్‌వేపైకి వరదనీరు చేరడంతో తాత్కాలికంగా మూసివేశారు. హైదరాబాద్, విజయవాడ,విశాఖపట్నంనుండి వచ్చిన పలు విమానాలు రేణిగుంటలో ల్యాండింగ్ సమస్యతో వెనక్కువెళ్ళాయి. వాతావరణం పూర్తిగా మారడంతో విమానాలు దిగేందుకు అనుకూలించలేదు. తిరుపతినుండి ఇతర ప్రాంతాలకు వెళ్ళాల్సిన విమాన ప్రయాణీకులు కూడా తిరుపతికి తిరుగుముఖం పట్టారు. తిరుపతి జిల్లాలో దాదాపు అన్ని మండలాలు, ముఖ్య పట్టణాల్లో పరిస్థితి వరదనీటితో జలమయంగా మారింది.

**తిరుమలలో నిండుకున్న జలాశయాలు:** మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో మూడురోజల నుండి కురుస్తున్న భారీ వర్షాలతో తిరుమలలోని ప్రధాన జలాశయాలన్నీ వరదనీటితో నిండిపోయాయి. తిరుమలఅంతటా ప్రధాన తాగునీటిని అందిస్తున్న గోగగర్భమ్‌డ్యామ్‌కు పూర్తిస్థాయిలో నీరు చేరింది. 2,894అడుగుల సామర్థ్యం కాగా సోమవారం సాయంత్రానికి 2,890 అడుగుల మేర వరదనీరు నిండిపోయింది. పాపవినాశనమ్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 697.14 అడుగులు కాగా 694అడుగులపైగా నీరు చేరింది. ఆకాశగంగ జలాశయమ్ 865మీటర్లు పూర్తిస్థాయి సామర్థ్యం కాగా 861అడుగులు వర్షపునీటితో కళకళలాడుతోంది. కుమారధార తీర్థమ్ డ్యామ్ పూర్తిస్థాయినీటి మట్టం 898.24 మీటర్లుకాగా 897మీటర్లు నీరుచేరింది. పసుపుధారడ్యామ్ సామర్థ్యం 898.28మీటర్లు కాగా 896మీటర్లు వరదనీటితో జలకళ సంతరించుకుంది. కొండపై జలాశయాలన్నీ పూర్తిస్థాయిలో నిండిపోవడంతో మళ్ళీ భారీవర్షం కురిస్తే గేట్లు తెరిచే అవకాశం ఉందని టిటిడి నీటి విభాగం వర్గాలు తెలిపాయి. కాగా సోమవారం రాత్రికి గోగగర్భమ్‌డ్యామ్, పాపవినాశనమ్ డ్యామ్ గేట్లు తెరిచి వరదనీటిని విడుదల చేశారు. వరదనీటితో నిండినజలాశయాలతో మరో ఏడాది వరకు తిరుమలకు తాగునీటి కష్టాలు తొలగిపోయినట్లేనని టిటిడి అధికారులు సమాచారం.

**రేణిగుంటవిమానాశ్రయం రన్‌వే మూసివేత:** తుఫాన్ ప్రభావంతో భారీవర్షాలతో తిరుపతికి సమీపంలోని రేణిగుంట విమానా శ్రయం రన్‌వేపైకి వరదనీరు చేరింది. వరదనీటితో విమానాశ్రయం మునగడంతో రన్‌వేను తాత్కాలికంగా సోమవారం రాత్రి వరకు మూసివేశారు. మళ్ళీ సోమవారం రాత్రి భారీ వర్షాలు కురిస్తే మంగళవారం కూడా ఇదే పరిస్థితి ఎదురుకానుంది. ముందుజాగ్రత్తగా విమానాల సర్వీసులను రద్దుచేసే సూచనలు ఉన్నాయనేది విమానాశ్రయ వర్గాల సమాచారం. మిచౌంగ్ తుషాన్‌తో తిరుపతి ,చిత్తూరుజిల్లాలు పూర్తిగా వరదనీటితో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.



# ముంచుకొస్తున్న 'మిచౌంగ్'

### అప్రమత్తంగా ఉండండి

### ప్రజలకు ఆసరాగా నిలవండి

### టిడిపి శ్రేణులకు లోకేష్ పిలుపు

**అమరావతి, డిసెంబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రానికి మిచౌంగ్ తుఫాన్ ముప్పు పొంచి ఉందని, విపత్తుల సంస్థ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని టిడిపిఇ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. తుఫాన్ సహాయక చర్యల్లో టిడిపి నేతలు , కార్యకర్తలు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మిచౌంగ్ తుఫాన్ తీవ్రత దృష్ట్యా యువగళం యాదయాత్రకు విరామం ప్రకటించానని తెలిపారు. విపత్తుల సంస్థ జారీ చేసిన హెచ్చరికలను ప్రజలు ఎప్పటికపుడు గమనిస్తూ జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో బయటకు రావొద్దని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడేలా మొబైల్ ఫోన్లు, చార్జింగ్ ఉంచుకోవాలని , శిథిల భవనాల్లో అస్సలు ఉండొద్దని హెచ్చరించారు. టిడిపి కేడర్ స్వచ్చందంగా తుఫాన్ సహాయక చర్యలు చేపట్టాలని, ప్రజలకు అండగా నిలవాలని లోకేష్ పిలుపునిచ్చారు.

## ఆగిన యువగళం 7నుంచి పునఃప్రారంభం

**అమరావతి, డిసెంబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** తుఫాన్‌కారణంగా రెడ్ అలర్ట్ ప్రకటించినందున టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 'యువగళం' పాదయాత్రకు 3 రోజులపాటు విరామం ప్రకటించినట్టు పార్టీ పేర్కొంది.ప్రస్తుతం పిఠాపురం నియోజకవర్గం ఉప్పాడ కొత్తపల్లి తీరంలో పొన్నాడ శీలంవారిపాకల వద్ద యువగళం పాదయాత్ర చేరుకుని ఉంది. తుఫాన్ కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షం,ఈదురు గాలులు వీస్తున్నాయి.. తుఫాన్ ప్రభావం తగ్గాక ఈనెల 7న మళ్లీ శీలంవారి పాకల నుంచి యువగళం పాదయాత్ర ప్రారంభించాలని నిర్ణయించుకున్నారు.

# యుద్ధ వీరులకు నివాళులర్పించిన ఇఎన్‌సి

### ఎట్ సీ వార్ మెమోరియల్ వద్ద నేవీ డే వేడుకలు



**విశాఖసిటీ డిసెంబర్ 4, ప్రభాతవార్త:** నేవీ దినోత్సవం సందర్భంగా సోమవారం యుద్ధ వీరులకు ఈఎన్‌సీ ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డులో గల అమరవీరుల స్తూపంవద్ద నివాళులర్పించారు. విక్టరీ ఎట్ సీ వార్ మెమోరియల్ వద్ద వైస్ అడ్మ్‌రాజేష్ పెంధార్కర్ పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించారు. ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, పోలీసు కమిషనర్ సాయి కాంత్ వర్మ, జీవిఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ,మాజీ వైస్ ప్రెసిడెంట్ నేవీ ఫౌండేషన్ వైజాగ్ చాప్టర్ ఎడిఎంటి సుధాకర్ అనంతరం ప్రముఖులు మాట్లాడుతూ 1612 లో సూరత్ లో మొదటి నావికా స్థావరం స్థాపించబడినప్పుడు భారత నౌకాదళం యొక్క ప్రయాణం తరచుగా బ్రిటీష్ ఇండియా కంపెనీతో ముడిపడి ఉండేదని చెప్పారు. ఏది ఏమైనప్పటికీ భారతదేశం యొక్క సముద్ర వారసత్వం తోపాటు సముద్రయాన వారసత్వం 10 ,11 వ శతాబ్దాలలో చోళ సామ్రాజ్యం నాటివి అని మరాఠా నౌకాదళం శతాబ్దాలుగా పరివర్తనకు ఇటీవలి ఉదాహరణ అని అన్నారు ప్రారంభ రోజుల నుండి నేటి ఆధునిక సాంకేతికంగా అభివృద్ధి చెందిన శక్తి వరకు భారత నౌకాదళం అద్భుతమైన వారసత్వాన్ని కొనసాగిస్తోందని చెప్పారు. ట్రఫాల్గర్ యుద్ధం జ్ఞాపకార్థం నేవీ డే (అప్పటి రాయల్ ఇండియన్ నేవీ) యొక్క మొదటి పునరావృతం 21 అక్టోబర్ 1944 న జరుపబడిందని చెప్పారు. 1972 మే లో సీనియర్ నేవల్ అధికారి కాన్ఫరెన్స్ సందర్భంగా నేవీ డే ప్రస్తుత అవతార్‌లో ఉండేదని నేవీ డే అప్పటి నుండి 1971 నాటి భారతదేశం - పాకిస్తాన్ యుద్ధంలో అరేబియా సముద్రం బంగాళాఖాతంలో జరిగిన అత్యంత విజయవంతమైన నౌకాదళ చర్య జ్ఞాపకార్థం జరుపుకుంటారని వివరించారు. దీని ప్రకారం నేవీ వీక్ ప్రతి ఏడాది డిసెంబర్ 1 నుండి 7 వ తేదీ వరకు నిర్వహించబడుతుందని అయితే డిసెంబర్ 4 వ తేదీ న నేవీడే గా గుర్తించబడిందని తెలిపారు. ఈ సందర్భంగా ఈఎన్‌సీ లోని సిబ్బంది తోపాటు సేశ సేవకు మాజీ ఉద్యోగులు అధికారులు, అనాధికారులు పాల్గొన్నారు.

# పుణ్య స్నానాలకు వెళ్లి శారదానదిలో ఇద్దరు మహిళలు మృతి

### జోగారావుపేటలో విషాదం



మృతులు మారేపురెడ్డి లక్ష్మి(40),అరట్ల మంగ(35)(ఫైల్)

**కశింకోట డిసెంబరు 4 ప్రభాతవార్త:** కార్తీక మాసం పురస్కరించుకొని పుణ్యస్నానాలకు శారదా నదిలోకి దిగిన ఇద్దరు మహిళలు నీటి ప్రవాహంలో చిక్కుకొని మృతి చెందిన ఘటన అనకాపల్లి జిల్లా కశింకోట మండలం జోగారావుపేటలో చోటుచేసుకుంది. కశింకోట పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.కార్తీక సోమవారం మూడవ వారం కావడంతో జోగారావుపేటకు చెందిన 5గురు మహిళలు నదిస్నానానికి సోమవారం తెల్లవారుజామున శారదానదికి వెళ్ళారు.నదిలో స్నానాలు చేసి దీపాలు వెలిగించి నదిలో వదులుతున్న సమయంలో నలుగురు మహిళలు కాలుజారి నదిలో పడడంతో అక్కడ లోతు ఎక్కువడా ఉండడంతో ఒక మహిళ తేరుకొని ఒడ్డుకు చేరుకుంది.మిగతా ముగ్గురు మునిగిపోతుండగా ఒడ్డున ఉన్న ఆమే చీరఅందించి ఒకరిని అతిక ష్టం గా ఒడ్డుకు లాగి కాపాడకలిగింది. ఆమే అప్పటికే స్మృహ కోల్పోయింది. వారిలో మారేపురెడ్డి లక్ష్మి(40),అరట్ల మంగ(35) మృతి చెందారు. మృతులు వ్యవసాయ కుటుంబాలకు చెందినవారు. విషయం తెలుసుకున్న కశింకోట అదనపు ఎస్సై జె.నాగేశ్వరరావు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రేవంత్‌రెడ్డి చంద్రబాబు శిష్యుడే: జెసి ప్రభాకర్‌రెడ్డి



**అనంతపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం హర్షించ దగ్గ విషయమని తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. రేవంత్‌రెడ్డిని చంద్రబాబు నాయుడు రాజకీయాలు తీసుకొని వచ్చారని, చంద్రబాబునాయుడు శిష్యుడే రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం తాడిపత్రిలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో టిడిపి, కాంగ్రెస్ రెండు మిత్ర పక్షాలన్నారు. రేవంత్‌రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి అయితే ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత పంపకాల విషయంలో నెలకొన్న విభేదాలు పరిష్కరించడానికి అవకాశం ఏర్పడిందన్నారు. మరో ఐదు నెలల్లో ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు వస్తాయని ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవుతారని జోష్యం చెప్పారు. గురుశిష్యులు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ముఖ్యమంత్రులు అయితే తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నెలకొని ఉన్న విద్యుత్ సమస్య, సాగునీటి సమస్యతోపాటు మరికొన్ని సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పాటుపడి చక్కని పరిపాలన అందించే వారికే తమ మద్దతు ఉంటుందని ప్రస్తుతానికి చంద్రబాబు నాయుడు మాత్రమే మంచి పరిపాలన అందించగల వ్యక్తికి ఆయనకు జై కొట్టామన్నారు. మాజీ మంత్రి జెసి దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వానికి అయినా ప్రజల నుంచి వ్యతిరేకత ఉంటుందన్నారు. వ్యతిరేకతను ప్రభుత్వానికి అనుకూలంగా మలుచుకుంటే విజయం సాధిస్తారని విస్మరిస్తే పరాజయం పాలవుతారని పేర్కొన్నారు.

# తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జలదిగ్బంధలో శ్రీకాళహస్తి: తిరుపతి ఎస్పీ పరమేశ్వరరెడ్డి



స్వర్ణముఖినదిలో నీటి ప్రవాహ ఉధృతిని పరిశీలిస్తున్న ఎస్‌పి పరమేశ్వరరెడ్డి

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:** మిచౌంగ్ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి సూచించారు. సోమవారం శ్రీకాళహస్తి పట్టణంలోని స్వర్ణముఖినది నీటి ఉదృతిని పరిశీలించి పోలీసు అధికారులకు పలుసూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా జీవనానికి ఎలాంటి ముప్పు లేకుండా జిల్లాలో ఎక్కడా ప్రాణనష్టం కలగకుండా ఉండాలని ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు తెలిపారు. 24గంటలు క్షేత్రస్థాయిలో పోలీసు సిబ్బంది అందుబాటులో ఉండి సహాయక చర్యలకు సిద్దంగా ఉండాలన్నారు. మిచౌంగ్ తుఫాను ప్రభావంతో సోమవారం ఆయన ఏర్పేడు మండలం కోబాక గ్రామం, కొత్తవీరాపురం, మరియు శ్రీకాళహస్తి పట్టణ పరిసరాల్లో లోతట్టు ప్రాంతాలల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి చేస్తున్న సహాయ చర్యలను పర్యవేక్షించారు. రాష్ట్ర వాతావరణశాఖ సమాచారం మేరకు రాగనున్న 24గంటల్లో కూడా ప్రజలు పోలీసులు ఇతరశాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వరదముంపు కలగబోయే లోతట్టు ప్రాంతాల్లో ప్రజలును పునరావాస కేంద్రాలకు సురక్షితంగా ముందుగానే చేరుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదే శించారు. పోలీసులు, ఇతరశాఖల సమన్వయం తో సమిష్టిగా పనిచేసి ప్రజలకు ఎలాంంటి ఇబ్బందులు కలడకుండా తాగునీరు, ఆహారంతో పాటు వసతి సదుపాయాలు కల్పించాలన్నారు. భయంకరమైన ఈదురుగాలులలో కూడిన భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఏదైనా అత్య వసర పరిస్థితులు ఉంటే తప్ప ప్రజలు దయచేసి తమ ఇండ్లనుంచి బయటకురావద్దన్నారు. ము ఖ్యంగా చిన్నారులను బయటకు పంపించరా దన్నారు. ప్రజలుకు ఎప్పుడు ఎక్కడ ఎలాంటి ఆపత్కాలం ఎదురైనా తక్షణమే 100,112, 8099999977 నంబర్లను కాల్‌చేసిన వెంటనే పోలీసులు స్పందించి సాయం అందిస్తారన్నారు. ఈపర్యటనలో అదనపు శాంతిభద్రతల డిఎస్పీ కులశేఖర్, డిఎస్పీలు గిరిధర్, ఎస్పీ భవ్యకిషోర్, భీమరావు, శ్రీకాళహస్తి సిఐలు అంజూయాదవ్, మల్లిఖార్జున, ఏర్పేడు సిఐ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

**జలదిగ్బంధంలో శ్రీకాళహస్తి పట్టణం:** ఆదివారం ఉదయం నుంచి సోమవారం రాత్రి వరకు ఈదురు గాలులతోకూడిన వర్షం పడడంతో పట్టణం జలదిగ్భందంలో ఇరుక్కుపోయింది. ముఖ్యంగా పట్టణంలో ప్రధాన ప్రాంతాలైన సన్నిధి వీధి, జయమారావువీధి, దక్షిణకైలాస్‌నగర్, రంగయ్యబడి, నగరివీధి, నెహ్రూవీధి, తేరువీధి, బజారువీధి, బలరాం సినిమా థియేటర్, పెద్ద మసీదువీధుల్లో మోకాలి లోతు నీళ్ళు రావడంతో ఈమార్గాల్లో ఉన్న ప్రజలు, భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాగా జయరామారావు వీధిలో ద్విచక్రవాహనాలు వర్షంపునీటిలో సగం మునిగిపో యాయి. ఇక దక్షిణకైలాస్‌నగర్ కాలనీ మొత్తం జలమయం కావడంతో ఈ ప్రాంతంలోని పలవురు ప్రజలు ఇతర ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. ముఖ్యంగా కాలువగట్లపైనే కట్టడాలు కట్టడంతోనే ఈపరిస్థితి నెలకొంది. ఇక ఓటేరు కాలువ మార్గంలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. మిచెంగ్ తుఫాను ఎన్నడూ లేనివిధంగా శ్రీకాళహస్తి పట్టణాన్ని జలదిగ్భందం చేసిందని చెప్పవచ్చు.

# తిరుమల సమాచారం

## తిరుపతి జిల్లాను వణికిస్తున్న తుఫాన్

### శ్రీవారిమెట్టుమార్గం మూసివేత

### తిరుమలలో పాపవినాశనం మార్గం బంద్

**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** మిచౌంగ్‌తుఫాన్ ప్రభావం తిరుపతి జిల్లాపై తీవ్రంగా చూపింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుఫాన్‌గా మారి బలమైన వర్షాలు కురుస్తుండటంతో గత మూడురోజులుగా తిరుమల, తిరుపతి,రేణిగుంట, శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు,గూడూరు, నాయుడుపేట ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. కొన్నిచోట్ల 24గంటల్లో 20మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. తుఫాన్ ప్రభావం తిరుమల, తిరుపతిలో తీవ్రంగా ఉంది. జలాశయాలు, గాలులు వీస్తుండటంతో కొండపై పాపవినాశనం మార్గంలో, పలుకాటేజీల వద్ద భారీ చెట్లు నేలకొరిగాయి. ఏఎన్‌సి ప్రాంతంలో గాలికి సోమవారం మధ్యాహ్నం ఓ వృక్షం విరిగి రోడ్డుపై పడింది. వర్షంతో భక్తులు ఎవరూ అక్కడ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఎడతెరపి లేకుండా సోమవారంఉదయం నుండి వర్షాలు కురుస్తుండటంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆలయం పరిసరాలు పూర్తిగా జలమయంగా మారాయి. వరదనీటితో భక్తులు కూడా ఆలయంవెలుపలకు వచ్చిన





చెరువులు నీటితో నిండిపోయి ప్రధాన రహదారులన్నీ జలమయంగా మారాయి. దీంతో తిరుమలకు ప్రధాన నడకమార్గమైన చంద్రగిరి శ్రీవారిమెట్టుమార్గంలో వరదనీరు ఉధృతంగా చేరడంతో నడకదారిని ,మెట్టుమార్గాన్ని మూసివేశారు. భక్తుల రాకపోకలను నిలిపివేశారు. తిరుమలకొండపై భారీగా వరదనీరు ప్రవహిస్తుండటంతో పాపవినాశనం మార్గం మూసివేశారు. జాపాలి ఆలయం, ఆకాశగంగ, శ్రీవారి పాదాలు వెళ్ళే దారులను మూసివేసి భక్తులను అనుమతించడం లేదు. సోమవారం ఉదయం నుండి మంగళవారం వరకు ఈ ఆంక్షలు అమలు కానున్నాయి. తుఫాన్ ప్రభావంతో భారీగా తరువాత లడ్డూల కౌంటర్లకు చేరుకోవడానికి తంటాలు పడుతున్నారు. తిరుపతి నుండి బయలుదేరే రైళ్ళను దక్షిణమధ్యరైల్వే రద్దు చేసింది. రైల్వేప్రయాణీకులు ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మంగళవారం తుఫాన్ నెల్లూరు-కావలి మధ్యలో రామతీర్థం వద్ద తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాస్త్రవేత్తల హెచ్చరికలతో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. తిరుపతి జిల్లాలో ఇప్పటికే పూర్తిస్థాయిలో రక్షణచర్యలకు ఉపక్రమించారు. కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి, లోతట్లు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా పునరావాసకేంద్రాలకు తరలిస్తున్నారు.

## కపిలతీర్థంలో స్నానాలు రద్దు

### వరదనీటి ఉధృతితో భక్తులను అనుమతించరు



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలకొండల్లోంచి పవిత్రమైన ఔషధమూలికలతో కలసి వరదనీరు మాల్వాడి గుండం మీదుగా పవిత్రమైన శైవాలయంకపిల తీర్థం జలాశయానికి చేరుతోంది. కొండల్లోంచి వరదనీరు భారీగా పరవళ్ళు తొక్కుతూ ఉధృతిగా వస్తుండటంతో కపిలతీర్థంలో భక్తులను స్నానాలకు అనుమతించడంలేదు. కార్తీకమాసంలో పవిత్రమైన నదీస్నానంకు తిరుపతి పరిసరాల్లోని ప్రజలేగాక అయ్యప్ప భక్తులు తెల్లవారుజాము నుంచి నిరంతరాయంగా పుణ్యస్నానాచాలరిస్తారు. అలాంటిది తుఫాన్ ప్రభావంతో వరదనీరు భారీగా చేరుతుండటంతో కొండల్లోంచి దుముకుతున్న వరద ఉధృతికి బండరాళ్ళు, విషపురుగులు వచ్చే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో భక్తులను స్నానాలకు టిటిడి అనుమతించడంలేదు. సెక్యూరిటీ సిబ్బందిని నియమించి భక్తులు ఎవరూ జలపాతం వైపు వెళ్ళకుండా నియంత్రిస్తున్నారు.

## ప్రమాదవశాత్తూ క్యూలైన్‌లో కాలుజారిపడిన భక్తుడు



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తుఫాన్‌తో భారీగా కురుస్తున్న వర్షాలతో వెంకన్న దర్శనానికి వచ్చిన భక్తుడు సోమవారం ఉదయం వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ క్యూలైన్‌లో ఆలయం లోనికి వస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారింది. క్రిందపడిన అతనికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న టిటిడివిజిలెన్స్ సిబ్బంది వెంటనే విజయకుమార్ భక్తుడిని 108లో అశ్వనీకి తరలించారు. క్యూలైన్‌లో వరదనీటికి అదుపుతప్పి కాలుజారడంతో క్రిందపడ్డాడు.

## నేడు అయోధ్యకాండ అఖండపారాయణం

**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోని ప్రజలఆయురారోగ్యంకోసం తిరుమలలో నాదనీరాజనం వేదికపై నేటి ఉదయం 5వవిడత అయోధ్యకాండ అఖండపారాయణం జరగనుంది. ఉదయం 7గంటలనుంచి 9గంటలవరకు అయోధ్యకాండలోని 186శ్లోకాలను ఏకధాటిగా పారాయణం చేస్తారు.



## భగవంతుని నామస్మరణతోనే మోక్షం

### వరాహ మహాదేశికన్ స్వామి

**తిరుమల,డిసెంబర్ 4 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు నిరంతరం భగవంతుని నామస్మరణ చేయడంతోనే మోక్షం కలుగుతుందని రంగనాథ శ్రీమద్ ఆండవన్ ఆశ్రమం మఠాధిపతి వరాహ మహాదేశికన్ స్వామితెలిపారు. శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థం సోమవారం ఉదయం శిష్య బృందంతోకలసి గోవిందుడిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఏపిలో కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తాం

### ఏపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతం

### ఘనంగా రోశయ్యకు నివాళులు



కె రోశయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

**విజయవాడ, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** తెలంగాణ ఎన్నికల స్ఫూర్తితో ఏపిలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడానికి కృషి చేస్తామని ఏపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతం అన్నారు. సోమ వారం విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె రోశయ్య వర్ధంతి సంద ర్భంగా ఆయన చిత్రపటానికి ఇతర కాంగ్రెస్ నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏపికి ప్రత్యేక హోదా సాధించటం, ఏపి ఆత్మ గౌరవం నిలబెట్టడం, మైనారిటీ, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు పూర్తి అండదండలందించడమే ధ్యేయంగా తాము అధికారంలోకి వచేస్తే పనిచేస్తామని 2024 ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈనెల 13న విజయవాడలో ఏపిసిసి రాజకీయ వ్యవహారాల కమిటీ సమా వేశంలో ఎన్నికల రోడ్‌మ్యాప్‌ను రూపొందించి ముందుకెళతామన్నారు. కార్యక్రమంలో ఏపిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీరామ్మూర్తి, ఉపాధ్యక్షులు గుర్నాథం, నగర పార్టీ అధ్యక్షుడు నరహరిశెట్టి నరహరి, పార్టీ నేతలు కొలనుకొండ శివాజీ, ఖుర్షీద్ పాల్గొన్నారు.


వార్త

మౌనంగా భరించడం కంటే,
పోరాడి ఓడటం మేలు.
- ఆర్థర్ హ్రోక్లో

# భారతావనిలో పౌష్టికాహారలేమి?


భారత్‌లో గత ఏడున్నర దశాబ్దాలుగా ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ప్రజలను పౌష్టికాహార లోపం నుండి గట్టెక్కించలేకపోతున్నారు. ఇప్పటికీ దేశంలో కోట్లాది మంది పౌష్టికాహార లోపంతో రకరకాల సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రపంచ జనాభాలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న బాలల్లో ఇరవైశాతంపైగా భారత్‌లోనే ఉన్నారని ఐక్యరాజ్యసమితి నివేదికలు చెబుతున్నాయి. ఐదు సంవత్సరాల్లోపు పిల్లల్లో దాదాపు నలభైశాతం మంది తక్కువ బరువుతో పుడుతున్నారని, వారిలో దాదాపు ఆరు,యేడు శాతం మంది పిల్లలు పుట్టిన ఐదేళ్లలోపలే మరణిస్తున్నారని ఎన్నో నివేదికలు వెల్లడించాయి. ఈ భూమ్మీద పుట్టినవారికి ఎవరికైనా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించింది. అలాంటిది కన్నులైన తెరవని పసిగుడ్డులకు సరైన ఆహారం అందక చనిపోతే దానికి బాధ్యత వహించాల్సింది ప్రభుత్వాలే. తల్లీబిడ్డకు పోషకాహారం అందివ్వకపోతే ఆ పాపం పాలకులదే. అందుకోసం దేశవ్యాప్తంగా కొత్త పథకాల గురించి ఆలోచించకపోయినా పర్వాలేదు ఉన్న పథకాలు ఏమేరకు అమలు చేస్తున్నారు? అర్హులకు ఎంతవరకు అందిస్తున్నారో? అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. ప్రపంచ వ్యాప్తంగా కూడా పోషకాహారలోపం పెచ్చరిల్లిపోతున్నది. ఇటీవల ప్రపంచ ఆహార విధాన నివేదిక వెల్లడించిన సమాచారం ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 2021లో పౌష్టికాహార లోపంతో బాధపడేవారి సంఖ్య దాదాపు డెబ్భై ఏడుకోట్లకు చేరింది. 2014తో పోలిస్తే 34 శాతంఅధికం. భారత్‌లో పోషకాహారం ప్రధానంగా సూక్ష్మ పోషకాహార సమస్య అధికంగా ఉంది. 2019–21 మధ్య కాలంలో అఫ్ఘానిస్థాన్‌లో ముప్పైశాతం, భారత్‌లో పదహారుశాతం, పాకిస్థాన్‌లో పదిహేడు శాతం ప్రజలు పోషకాహార సమస్యను ఎదుర్కొంటున్నారు. ఇక ప్రపంచ వ్యాప్తంగా పోష కాహార లోపంతో బాధపడుతున్నవారిలో మూడోవంతు భారత్‌లోనే ఉన్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వేలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా దేశంలో ఆరేళ్లలోపు పిల్లలు, తల్లులకు పౌష్టికాహారం అందించేందుకు 1975లోనే ఆనాటి కేంద్రప్రభుత్వం సమీకృత శిశుఅభివృద్ధి పథకం (ఐసీడీఎ) ప్రవేశపెట్టింది. ప్రధాన మంత్రి మాతృవందన యోజన, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం,తదితర ఎన్నో కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అయినా భారత్‌లో పోషకాహార లోపం ఎందరినో పట్టిపీడిస్తున్నది. 2022లో ప్రపంచ ఆకలి సూచీలో భారత్ 121 దేశాల్లో 107వ స్థానంలో ఉంది. ఈ పౌష్టికాహార లోపం కారణంగా ఆరోగ్యపరంగా ముఖ్యంగా మహిళల్లో చిన్నారుల్లో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఐదేళ్లలోపు పిల్లల్లో దాదాపు ముప్పైశాతానికిపైగా వయసుకు తగిన ఎత్తుకు పెరగడం లేదు. మరో 19 శాతం ఎత్తుకు తగిన బరువులో లేరు. 32శాతం పిల్లలు ఎదుగుదల లోపాలను ఎదుర్కొంటు న్నారు. మహారాష్ట్ర, జార్ఖండ్, అసోం, గుజరాత్ తదితర రాష్ట్రాల్లో ఈ పౌష్టికాహార సమస్యలు అధికంగాఉన్నాయి. ఇంకోవైపు పదిహేనేళ్ల నుండి 49యేళ్లవరకు ఉన్న బాలికలు, మహిళల్లో దాదాపు 57శాతం రక్తహీనతతో బాధపడుతున్నారు. భారత్‌లో 80శాతానికిపైగా సూక్ష్మపోషకాల కొరతను ఎదుర్కొంటున్నట్లు అంతర్జాతీయ అధ్యయనాలు ఎన్నోసార్లు వెల్లడించాయి. పౌష్టికాహారలోపాన్ని అధిగమించేందుకు 2024 నాటికి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పోషకాలు కలిగిన బియ్యాన్ని అందిస్తామనిప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రకటించారు. 2030 నాటికి పిల్లల్లో తీవ్రమైన పౌష్టికాహార లోపాన్ని నిరోధించేందుకు మూడు వేల మూడువందల యాభైనాలుగు కోట్ల రూపాయల వ్యయంతో ప్రత్యేకమైన పథకాన్ని తేవాలని ఒడిశా ప్రభుత్వం నిర్ణయించింది. పథకాలు, ఉద్దేశాలు అన్నీ సక్రమంగా ఎంతో సంతృప్తినిచ్చే విధంగా కన్పిస్తున్నా ఆచరణకు వచ్చేసరికి చాలావరకు కాగితాలకే పరిమితమవుతున్నాయి. దళారుల ప్రమేయం పెరిగిపోతున్నది. వాస్తవంగా చూసినా భారత్‌లో గత దశాబ్దకాలంగా ఆహార ధాన్యాల ఉత్పత్తులకు కొరత లేదు. రికార్డుస్థాయిలో పెరిగిపోతున్నాయి. గత ఆర్థిక సంవత్సరం చూసుకున్నా ముప్పైకోట్ల టన్నులకుపైగా దిగుబడులు వస్తున్నాయి. ఇలా ఆహారోత్పత్తులు భారీగా పెరుగుతున్నా అందరికీ తిండిగింజలు అందించలేకపోతున్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో పారిశుధ్యసౌకర్యాలు లేకపోవడం వల్ల అంటు వ్యాధులకు కేంద్రంగా మారుతున్నాయి. మరుగుదొడ్లు లేకపోవడం, కనీస పరిశుభ్రత పాటించకపోవడంతో సమస్యలు పెరుగుతున్నాయి. ఇక సమగ్ర శిశు అభివృద్ధి పథకం కింద మాతాశిశు సంరక్షణ కోసం వారికి పౌష్టికాహారం అందించే అంగన్‌వాడీలు లక్ష్యానికి దూరంగా ఉన్నాయని ఏనాడో 'కాగ్' చురకలు అంటించింది. అయితే నివేదికలను పట్టించుకున్నవారే లేరు. మాతాశిశు సంక్షేమంపై జరుగుతున్నది నిర్లక్ష్యానికి మచ్చుతునకే పౌష్టికాహార లోపం. ఒక పథకం రూపొందించి దాని అమలుకు వ్యవస్థను ఏర్పాటు చేసినా వాటిపై సక్రమ పర్యవేక్షణకు ఎలాంటి పటిష్టమైన ఏర్పాట్లు చేయకపోవడంవల్ల వచ్చే నష్టాలు అన్నీఇన్నీకావు. ఇవి పాలకులకు తెలియందికాదు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త పథకాల గురించి ఆలోచించకపోయినా ప్రస్తుతం ఉన్న పథకాల్లోని లోపాలను సవరించి పర్యవేక్షణ పెంచితే లక్ష్యాలను చేరుకోవడం సులువు అవుతుంది. దీనికి పాలకుల చిత్తశుద్ధి అవసరం. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే లక్ష్యసాధన కష్టసాధ్యమే అవుతుంది. అందుకోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధతీసుకోవాల్సిన అవసరం ఉంది.

మనల్ని అభినందించే అబద్ధాన్ని ఆశతో అమాంతంగా స్వీకరిస్తాం కాని, మనకు చేదు కలిగించే నిజాన్ని మాత్రం నెమ్మదిగా తీసుకుంటాం.



డైనిస్‌డై డెరాట్

ప్రతి ఒక్కరికీ తనను గురించి ఇతరులు ఏమి చెబుతున్నారో తెలిస్తే, ప్రపంచంలో మనకు నలుగురు మిత్రులు కూడా మిగలరు.



బ్లైయిసే పాస్కల్

## ప్రజావాక్కు

### తగిన బుద్ధి చెప్పారు

ప్రపంచంలో అతిపెద్దప్రజాస్వామిక దేశంమనది. నిష్పక్షపాత, స్వేచ్ఛాయుత ఎన్నికల వ్యవస్థ దానికి ఆధారం. ప్రజా తీర్పే శిరోధార్యం. అయితే ప్రస్తుత దేశవ్యాప్త రాజకీయాలలో పార్టీ ఫిరాయింపుదార్లు ఎక్కువవుతున్నారు. ఒక పార్టీ గుర్తు మీద పోటీ చేసి, గెలిచి తదనంతరం నైతికత అనేదే లేకుండా స్వార్థ ప్రయోజనాలు, డబ్బుకు అమ్ముడుపోవడమే పనిగా కొంత మంది అభ్యర్థులు ఆయారాం, గయారాం రాజకీయాలు చేస్తూ పార్టీలు మారుతున్నారు. వీరివల్ల ప్రజాతీర్పుకే గ్రహణం పడుతుంది. సిద్ధాంతాల భావజాలం తుంగలో తొక్కి అవాకాశ వాద రాజకీయాలు చేసే ఇటువంటి అభ్యర్థులను బహిష్కరించాలి. ప్రజాస్వామ్యవ్యవస్థలో రాజ్యాధికారానికి మూలం ప్రజలే అన్న విషయం గుర్తించాలి. ఈగోడ మీద పిల్లులని ప్రోత్సహించే నాయకులకు రాజకీయపార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారు. పార్టీ ఫిరాయింపుల చట్టానికి పటిష్టమైన సవరణ తీసుకువచ్చి దేశ సమగ్రతను సార్వభౌమత్వాన్ని సుస్థిరం చేయాలి.

-సుగంధ శ్రీనివాస్, ఊటూర్, కరీంనగర్‌జిల్లా

### ప్రాణాలకే ప్రమాదం

ప్రస్తుతకాలంలో సామాజిక మాధ్యమాల వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో అంతకు రెట్టింపు నష్టాలు కూడా ఉన్నాయి. ఏ చిన్న ఆరోగ్య సమస్యలు వచ్చినా వైద్యుడి దగ్గరికి వెళ్లి సంప్రదించకుండా సొంతంగా యూట్యూబ్, గూగుల్ వంటి సోషల్ మీడియాలో వెతికి వచ్చిన రోగానికి సంబంధించిన మందులను మెడికల్‌దుకాణాల్లో తెచ్చుకుని వేసుకుంటున్నారు. అలాగే యాంటిబయటిక్స్ వినియోగం పరిమితికి మించి పెరుగుతూ వస్తోంది. వీటివల్ల తాత్కాలికఉపశమనం లభించిన దీర్ఘ కాలికంగా నష్టాలేఎక్కువగా ఉన్నాయి. అలాగే వీటి వినియోగం వల్ల శరీరంలో యాంటీబయటిక్స్ నిరోధకత పెరిగి మందులకు లొంగని బ్యాక్టీరియాఏర్పడి ప్రాణాలుకోల్పోవలిసి వస్తోంది.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### ప్రత్యేక కోర్టులు అవసరం

రెండువేల పదహారు వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం రాష్ట్రంలోని వివిధ వైకల్యాలతో బాధపడుతున్న వికలాంగులు వివిధ రకాలైన వివాదాలు సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకకోర్టులను ఏర్పాటు చేయాలి. వికలాంగులకు సంబంధించిన భూములను ఇతరులుఆక్రమించడం, దాడులు చేయడం, దౌర్జన్యాలుచేయడం, దూషించడం జరుగుతుంది. వికలాంగుల కుటుంబ సమస్యలు,సివిల్,క్రిమినల్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక కోర్టులు అవసరం.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### చేయెత్తి జై కొట్టిన ఓటర్లు

చేతులతో కారును నెట్టివేసి చేయెత్తి జై కొట్టిన తెలంగాణ ఓటర్లు అత్యంతజాగరూకత, విజ్ఞతతో కాంగ్రెస్‌పార్టీకి తమను పాలించే అధికారం ఓటుద్వారా ఇవ్వడం ఒక గొప్పమార్పు. ప్రభుత్వ పనితీరు,సంక్షేమ పథకాలఅమలుతీరు, అభివృద్ధితో అవినీతి పెరగడం,పౌరులకు స్వేచ్ఛ లేకపోవడం,పోలీసులతో అణచివేత, ఎంతటి గొప్పనాయకుడినైనా అధికార, పోలీసుబలగంతో హింసించడం, శాసనసభ్యులు, మంత్రుల అహంకార ప్రవర్తన, ప్రగతి భవన్‌తలుపులు సామాన్యులకు మీడియా వారికి మూసుకుపోవడం, నిరుద్యోగుల పరీక్షల వల్ల మానసిక ఆవేదన మొదలగు వాటితో బిఆర్‌ఎస్ ఐదుసంవత్సరాల దీర్ఘ సెలవు ప్రజలు తమ ఓటు ద్వారా నిర్ణయించారు. ఎన్నుకున్న కాంగ్రెస్‌పార్టీ కూడా అత్యంత జాగ్రత్తగా ప్రభుత్వాన్ని ప్రజల కోసం నడిపించాలి. అవినీతి, బంధుప్రీతి, స్వార్థరహితంగా, లేకపోతే వారికి కూడా దీర్ఘసెలవు లభించగలదు. ప్రజలు జాగరూకతతో ఉన్నారు. ఇదివరకటిలాగ కాదు. తెలంగాణఓటర్లు విజ్ఞత ప్రదర్శించారు.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండజిల్లా

### యువతకు ఆదర్శం

సొంత గడ్డపై క్రికెట్ వరల్డ్ కప్‌లో విరాట్ కోహ్లి వండేల్లో యాభై శతకాలుసాధించడం ద్వారా సచిన్ టెండూల్కర్ రికార్డును అధిగమించడం జరిగింది. దీని ద్వారా ఇండియా ఖ్యాతి విశ్వవిఖ్యాతి అయ్యేలా చేశాడు. రెండు దశాబ్దాలుగా మొక్కవోని దీక్షతో జట్టుకు ప్రాతినిధ్యం వహించగలిగాడంటే అందుకు విరాట్‌లోని పట్టుదల, ఫిట్‌నెస్, క్రమశిక్షణలే కారణం. ఆ లక్షణాలే విరాట్‌ను ఉన్నత శిఖరాలపై నిలబెట్టాయి. రెండో ఇన్నింగ్స్‌లో విలువైన పరుగులు చేస్తూ ఛేజ్ మాస్టర్‌గా పేరు తెచ్చుకున్నారు. వండే క్రికెట్ చరిత్రలో సచిన్ టెండూల్కర్ నెలకొల్పిన అనేక రికార్డుల్ని కింగ్ కోహ్లి సునాయాసంగా అధిగమించి, కొత్త రికార్డులు నెలకొల్పాడు. అతనుయువతరానికి ఆదర్శప్రాయుడు.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

### తెలంగాణ ఉద్యమకారుల మనవి

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన 119 నియోజకవర్గాలలో ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ ఘన విజయంసాధించడం చాలాసంతోషకరం. జూన్ రెండు 2014వ తేదీన తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన తెలంగాణ ఉద్యమకారులను వారి ఆర్థిక సామాజిక రాజకీయ అంశాలను పరిశీలించి ముఖ్యమంత్రి నూతనంగా మొదటి సంతకం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇది నిరుద్యోగుల విజయమా?

కాంగ్రెస్, బిజెపి, బిఎస్పీ పార్టీలతోపాటు బిఆర్‌ఎస్ పార్టీ సైతం బలమైన వాగ్దానాలతో ముందుకు వెళ్లాయి. కెటిఆర్ లాంటి ప్రధా నమైన నాయకుడు సైతం నిరుద్యోగులతో ప్రత్యక్షంగా మాట్లాడాడు. అయినప్పటికీ నిరుద్యోగులు నమ్మలేదు. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యోగ ప్రకటన తేదీతోసహా తమ మేనిఫెస్టోను విడుదల చేసింది. ఇలాంటి అనుకూల ప్రకటనలు ఉద్యోగార్థుల్లో నూతన ఆశలు రేకెత్తించాయి. కాంగ్రెస్‌కి మద్దతు ఇవ్వాలని యువత ఆలోచించింది. అంతేకాకుండా బిఆర్‌ఎస్ అభ్యర్థులపై నిరుద్యోగులు పోటీ చేయాలనుకున్నారు. ఇటీవల ఉమ్మడి మహా బూబ్‌నగర్ జిల్లాల్లోని కొల్లాపూర్ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా బర్రెలక్క (శిరీష) అనే యువతి ఎన్నికల్లో నిలబడింది. నిరు ద్యోగంతో విసిగి వేసారిన ఈ యువతి పోటీ చేయడం పలువురి దృష్టిని ఆకర్షించింది. గట్టిపోటీని కూడా ఇచ్చింది. యువతలోని అసహనానికి, మార్పుకు ఇది సంకేతం. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ న్యాయనిర్ణేతలు. దీన్ని ప్రతినాయకుడు గుర్తించాలి.



సంపతి రమేష్ మహారాజ్

నీళ్లు, నిధులు, నియామకాలు ఈ మూడు లక్ష్యాలపై తెలంగాణ ఏర్పాటైంది. రాష్ట్ర సాధనలో విద్యార్థులు, యువత పాత్ర మరువలేనిది. స్వరాష్ట్రంలో మన ఉద్యోగాలు మనకే వస్తాయని అప్పటి ఉద్యమ నేతగా ఉన్న కెసిఆర్ విద్యార్థులు, యువతలో భారీగా ఆశలు రేకెత్తించారు. ప్రత్యేక రాష్ట్రం అనంతరం కెసిఆర్ రెండు సార్లు ముఖ్యమంత్రి అయ్యారు. ఈ తొమ్మిది సంవత్సరాల అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగార్థులు అనేక రూపాల్లో అసంతృప్తికి లోనయ్యారు. ముఖ్యంగా సమయానికి ఉద్యోగ ప్రకటనలు రాకపోవడం, నియామకాలు తరచూ కోర్టు కేసులతో ఆగిపోవడం, టిఎస్పీఎస్సీ పరీక్ష పేపర్ల లీకేజీ కావడం వంటివి యువతను విస్మయానికి గురిచేసింది. పేపర్ల లీకేజీలపై వేసిన సిట్ విచారణలో వందకుపైన నిందితులుగా తేలడం గమనార్హం. మరోవైపు ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు గుండెకాయ వంటి టిఎస్పీఎస్సీ పారదర్శకత విషయంలో యువత పెద్దఎత్తున ఆందోళన చేసింది. అయినప్పటికీ ప్రభుత్వం కంటితుడుపు చర్యలకే పరిమితమయింది. అంతేకాకుండా ప్రభుత్వంలోని అగ్రశ్రేణి మంత్రులు, ఎమ్మెల్యేలు నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యధోరణితో వ్యవహరించడం, చులకనగా మాట్లాడటం జరిగింది. దీంతో నిరుద్యోగులకు, ప్రభుత్వానికి మధ్య అంతరాలు పెరిగాయి. యువత నైరాశ్యంలోకి వెళ్లింది. వాస్తవంగా ప్రభుత్వ ఉద్యోగంకోసం యువత గత పది సంవత్సరాల నుంచి ఆర్థికంగా ఇబ్బంది పడుతూ చదివారు. మరోవైపు తమ పిల్లలు మంచి ఉద్యోగం సాధించాలని తల్లిదండ్రులు పడిన కష్టాలు అన్నీఇన్నీకావు. పరీక్షల తీర్పుతో కన్నబిడ్డల బాధచూడలేక తల్లడిపోయారు. ఇన్నాళ్లు నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలు ఇటీవల శాసనసభ ఎన్నికల్లో అన్ని రాజకీయపార్టీల్లో ప్రధానంగా చర్చ జరిగింది. తెలంగాణ రాజకీయ క్షేత్రంలో ప్రజలు సైతం మార్పురావాలని కోరుకున్నారు. ఇదే అంశం అధికారపార్టీ పరాజయానికి కారణమైనదని మేధావివర్గాల అంచనా. గత యేడాది మార్చిలో 80,039 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించారు. అనంతరం వరుస నోటిఫికేషన్లను టిఎస్పీఎస్సీ, పోలీసు నియామక మండలి విడుదల చేశాయి. ఈ క్రమంలో టిఎస్పీఎస్సీ పేపర్ల లీకేజీ వ్యవహారం నియామకాల ప్రక్రియలను కీలక మలుపు తిప్పాయి. దీని తర్వాత రాష్ట్రంలోని కాంగ్రెస్, బిజెపి, బిఎస్‌పి వంటి ప్రధాన రాజకీయ పార్టీలు నిరుద్యోగుల అంశంపై ప్రభుత్వంపై గళమెత్తాయి. అనంతర పరిణామాలతో బిఆర్‌ఎస్‌పట్ల నిరుద్యోగ యువతలో తీవ్ర వ్యతిరేకత మొదలైంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు నోటిఫికేషన్ రావడంతో ఆ వ్యతిరేకతను తమవైపు తిప్పుకొనేందుకు అన్ని



పార్టీలు ప్రయత్నించాయి. మరోవైపు పట్టణాల్లో చదువుతున్న నిరుద్యోగులు గ్రామాలకు చేరి ఓటు చైతన్యం చేశారు. తమకు ఉద్యోగాలు ఇచ్చే పార్టీలకే ఓటు వేయాలని తల్లిదండ్రులను తమ కుటుంబ సభ్యులతో అభ్యర్థించారు. ఓటుతో తమ బిడ్డల జీవితాలను చక్కదిద్దుకోవాలని ఆలోచించారు. ఎన్నికల సమయంలో తెలంగాణవ్యాప్తంగా చేపట్టిన నిరుద్యోగ చైతన్య బస్సుయాత్ర కూడా యువతను మరింత ఆలోచింపచేస్తున్నది. దీనికి కాంగ్రెస్ నాయకత్వం వహించడం మరింత బలాన్ని చేకూర్చింది. దీంతో రాష్ట్రంలో మెజారిటీ నిరుద్యోగ యువత, వారి కుటుంబాలు ఓట్లు కాంగ్రెస్ గెలుపునకు కారణమైనట్లు నిపుణులు పేర్కొంటున్నారు. మరోవైపు ఓట్లు రాబట్టేందుకు ప్రధాన పార్టీలన్నీ కూడా నిరుద్యోగుల అంశాన్ని ఎత్తుకున్నాయి. అయినప్పటికీ నిరుద్యోగులకు కాంగ్రెస్‌పార్టీ ఇచ్చినంత భరోసా మిగతా పార్టీలు ఇవ్వలేకపోయాయి. గతంలో సైతం కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగులకు, ఉద్యోగులకు మేలు జరిగిందని పలువురు భావించారు. మరోవైపు ఉద్యోగులకు కాంగ్రెస్ ఇచ్చిన సిపిఎస్ రద్దు ప్రకటన సానుకూలంగా మారింది. ఈసారి వీరి ఓట్లు కాంగ్రెస్‌కు అనుకూలంగా మారాయి. రెండు శాతం కన్నా తక్కువ ఓట్లతో అధికార పార్టీ ఓడిపోయినది. అనగా ఇందులో నిరుద్యోగులు, ఉద్యోగులే ఉంటారని విశ్లేషకులు అంచనా. వీరిని విస్మరిస్తే ఎలా ఉంటుందో తెలంగాణ ఎన్నికల సరళి స్పష్టం చేస్తుంది. రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేళ్లు పూర్తయినప్పటికీ నియామకాల్లో తీవ్ర జాప్యం జరిగిన సంగతి అందరికీ తెలిసింతే. ఈ తరుణంలో నియామకాల అంశానికి ప్రాధాన్యం ఏర్పడింది. గత కొన్ని నెలల క్రింద ప్రతిపక్షాలు సైతం ఇదే అంశంపై ప్రభుత్వంపై పోరాడాయి కూడా. ఇప్పుడు నియామకాల అంశం ప్రధాన ప్రచార అస్త్రంగా మారాయి. ప్రధానంగా తెలంగాణ యువత తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని కోరుకున్నది. అంతేకాకుండా వివిధ కేటగిరిలో పోస్టుల సంఖ్యను పెంచడం, ఉద్యోగ నియామకాలలో పారదర్శకత లాంటివి ప్రధాన డిమాండ్లుగా యువత అన్ని రాజకీయ పార్టీల ముందుంచాయి. దీని కనుగుణంగా కాంగ్రెస్, బిజెపి, బిఎస్పీ పార్టీలతోపాటు బిఆర్‌ఎస్ పార్టీ సైతం బలమైన వాగ్దానాలతో ముందుకు వెళ్లాయి. కెటిఆర్ లాంటి ప్రధానమైన నాయకుడు సైతం నిరుద్యోగులతో ప్రత్యక్షంగా మాట్లాడాడు. అయినప్పటికీ నిరుద్యోగులు నమ్మలేదు. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యోగ ప్రకటన తేదీతోసహా తమ మేనిఫెస్టోను విడుదల చేసింది. ఇలాంటి అనుకూల ప్రకటనలు ఉద్యోగార్థుల్లో నూతన ఆశలు రేకెత్తించాయి. కాంగ్రెస్‌కి మద్దతు ఇవ్వాలని యువత ఆలోచించింది. అంతేకాకుండా బిఆర్‌ఎస్ అభ్యర్థులపై నిరుద్యోగులు పోటీ చేయాలనుకున్నారు. ఇటీవల ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లోని కొల్లాపూర్ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా బర్రెలక్క (శిరీష) అనే యువతి ఎన్నికల్లో నిలబడింది. నిరుద్యోగంతో విసిగి వేసారిన ఈ యువతి పోటీ చేయడం పలువురి దృష్టిని ఆకర్షించింది. గట్టిపోటీని కూడా ఇచ్చింది. యువతలోని అసహనానికి, మార్పుకు ఇది సంకేతం. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ న్యాయనిర్ణేతలు. దీన్ని ప్రతినాయకుడు గుర్తించాలి. దీనికి అనుగుణంగా నూతనంగా ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడాలి. గెలిచిన అభ్యర్థులు స్వలాభం కోసం పార్టీలు మారే సంస్కృతిని విడనాడాలి. ప్రకటించిన హామీలను సరిగా అమలు చేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి. ముఖ్యంగా ఉద్యోగ నియామకాలతో యువతను సమర్థ మానవ వనరులుగా తీర్చిదిద్దాలి. అభివృద్ధి సమపాలల్లో నడవాలి. అప్పుడే వారిని ప్రజలు విశ్వసిస్తారు. ●

# అసలైన జాతి నిర్మాతలు వలసకార్మికులే!

ఐ.ప్రసాదరావు

మనం రోజు అనేక సందర్భాల్లో సినిమా నటులను, సెలబ్రిటీలను, రాజకీయ నాయకులను, పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలను తరచూ గౌరవిస్తూ ఉంటాం. కొన్నిసార్లు వారు చేసిన సేవలకు గుర్తింపుగా అవార్డులు ప్రదానం చేస్తూ ఉంటారు. కానీ ప్రజలకు, దేశ అవసరాలకు అనుగుణంగా నిర్మించే వివిధ టన్నెల్స్, బ్రిడ్జీలు, జాతీయ రహదారులు, రైల్వేలైన్లు, అందమైన భవనాలు, పెద్ద పెద్ద కంపెనీలు, విగ్రహాలు వంటి నిర్మాణాల్లో కీలకపాత్ర పోషించేది వలసకార్మికులే. వీరిని గుర్తించేది ఎవరు? దేశంలో వివిధ రాష్ట్రాల నుంచి సగటున 35 నుంచి 40 శాతం మంది ప్రజలు వివిధ ప్రాంతాలకు వలస వెళుతూ వివిధ నిర్మాణాల్లో కీలకపాత్ర పోషిస్తున్నారు. దీనికి ప్రధానకారణం ఆయా రాష్ట్రాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడం. ఆ ప్రభుత్వాలు ఉచితాలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తూ, ఉపాధి అవకాశాలు మెరుగుపరచకపోవడమే. దీంతో పొట్టచేత పట్టుకుని, కుటుంబ సభ్యులను వదిలి ప్రతీ సంవత్సరం కొన్ని లక్షల మంది దేశంలో పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన మహారాష్ట్ర,కేరళ, న్యూఢిల్లీ, బెంగళూరు, చెన్నై, పంజాబ్, హైదరాబాద్ వంటి రాష్ట్రాలకు, నగరాలకు వలస వెళుతున్నారు. ముఖ్యంగా బీహార్, ఉత్తర ప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాల నుంచి ఈ వలసలు ఎక్కువగా ఉంటున్నాయి అని తెలుస్తోంది. కొన్ని సందర్భాల్లో వలస కార్మికులు ప్రయాణ సమయాల్లోనే ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది. ఎంత బాధాకరం. వీరి కుటుంబాలకు రక్షణ, భద్రత ఏది? వలస కార్మికులతోటే దేశ ప్రగతి జరుగుతుంది. అద్భుతమైన కట్టడాలు ఆవిష్కరింపబడుతున్నాయి. మనదేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచవ్యాప్తంగా విరాజిల్లుతోంది. గుజరాత్‌లోని సర్దార్ వల్లభాయ్‌పటేల్ విగ్రహం, వివిధ జాతీయ రహదారులు, నూతన పార్లమెంట్ భవనం, తీగల వంతెనలు, సొరంగాలు, ఆనకట్టలు, బ్రిడ్జీలు, ఫ్లైఓవర్ బ్రిడ్జిటలు, గ్రీన్ బిల్డింగ్స్, అద్దాల భవంతులు, స్టూడియోలు ఇలా అనేక నిర్మాణాల్లో వలసకార్మికులు పాత్ర చిరస్మరణీయం. కానీ ఈ వలస కార్మికులను



కేవలం కూలీవారిగా మాత్రమే యజమానులు, సంస్థలు ప్రభుత్వాలు చూస్తున్నాయి. వీరి భద్రతకు, వేతనాలకు సరైన చట్టాలు అమలు చేయడం లేదు. ముఖ్యంగా ప్రమాదం సంభవించినప్పుడు సరైన పరిహారం, కుటుంబ సభ్యులకు భద్రత కల్పించడం లేదు. ఇంటర్ స్టేట్ మైగ్రేట్ వర్క్‌మెన్ యాక్ట్ 1979లో వచ్చింది. ఈ చట్టం ప్రకారం వలస కార్మికులకు నివాసం, సరైన వేతనాలు, ఆడ,మగ తేడా లేకుండా సమాన వేతనాలు, పిల్లలకు విద్యవైద్యం వంటివి సమకూర్చాలి. కానీ ఇవి ఏమైన సక్రమంగా అమలు జరగడం లేదు. కొవిడ్ కాలంలో 2020–21సంవత్సరకాలంలో వలస కార్మికులు వెతలు, మన అందరికీ కన్నీళ్లు తెప్పించింది. నేటికీ మన కళ్లముందు కదలాడుతుంది. నేడు సిల్క్యయారా టన్నెల్ ఉత్తరకాశీలో సుమారు పదుల సంఖ్యలో వలసకార్మికులు చిక్కుకుని ఉన్న సంఘటన మనఅందరిలో ఆందోళన కలిగించింది. ప్రస్తుతం దేశమంతటా వారందరూ క్షేమంగా బయటపడాలని కోరుకున్నారు. ప్రజలు కోరుకున్నట్లే కార్మికులందరూ క్షేమంగా బయటపడ్డారు. ఇటువంటి పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా ఉన్నకోట్ల వలస కార్మికుల భద్రత కోసం పదునైన చట్టాలు తయారుచేయాలి. వారి వేతనాల కోసం, కుటుంబ సభ్యుల విద్య,వైద్యం కోసం, ఆర్థిక భరోసా కోసం పటిష్టమైన చర్యలు చేపట్టాలి. దేశప్రజలకు అవసరమయ్యే వివిధ నిర్మాణాలు, సౌకర్యాలు నిర్మించుటలో వలస కార్మికుల పాత్ర మరువలేనిది. నిజమైన జాతి సంపద నిర్మాతలుగా వీరిని గుర్తించాలి. గౌరవించాలి. భవన నిర్మాణాల్లో, వ్యవసాయ రంగంలో, ఇటుక బట్టీల్లో, ప్రమాదకరమైన పరిశ్రమల్లో వీరు అందిస్తున్న సేవలు మరువలేనివి. దేశ జాతీయ ఉత్పత్తిలో వీరి పాత్ర ముఖ్యమైనదిగా అందరూ భావించాలి. శ్రీశ్రీ చెప్పినట్లు 'తాజ్ మహల్' సౌందర్యానికి కారకులైన శ్రామికులను మరువరాదు. అలాగే నేడు ఈ 21వ శతాబ్దంలో దేశానికి, ప్రజలకు అవసరమైన వివిధనిర్మాణాలు, సౌకర్యాలు నిర్మించుటలో వలస కార్మికుల సేవలు సదా కొనియాడదగినవి. వారే నిజమైన జాతి నిర్మాతలు అని గ్రహించాలి. వారి భద్రత కోసం ఇకనైనా మంచి నిర్ణయాలు పాలకులు తీసుకుంటారు అని ఆశిద్దాం. ముఖ్యంగా ప్రతీరాష్ట్రం ఆయా రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. అప్పుడు మాత్రమే వలస కార్మికులు అనే మాట కనుమరుగు అవుతుంది. ●

# వ్యవసాయ రంగంలో డ్రోన్ టెక్నాలజీ సాధ్యమేనా?

డి.జె.మోహనరావు

నవంబరు 29న జరిగిన కేంద్ర కేబినెట్లో వ్యవసాయ రంగంలో వినియోగం కోసం మహిళా సంఘాలకు డ్రోన్‌లను అందచేస్తామని నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయరంగంలో డ్రోన్ల అవశ్యకత, ఉపయోగాల గురించి పరిశీలిస్తే సుమారు 77 శాతం ప్రజానీకం వ్యవసాయం, దాని అనుబంధ రంగాల ద్వారా ఉపాధి పొందుతున్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ స్థూలజాతీయోత్పత్తిలో దాదాపు 17.5 శాతం వ్యవసాయ రంగం ద్వారా సమకూరుతుంది. ప్రస్తుతం ఈరంగం ఉత్పాదకతలో క్షీణత, వాతావరణ అనుకూలత, వ్యవసాయ కూలీల సంఖ్య తగ్గడం,అధిక రసాయన మందులు వాడకం, నైపుణ్యంతో కూడిన మానవ వనరుల లేమి మొదలైన సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ సవాళ్లను అధునాతన సాంకేతికతల సహాయంతో పరిష్కరించవచ్చు. భారతదేశంలో డ్రోన్ టెక్నాలజీని వ్యవసాయంలో ఉపయోగించడం సామాజిక, ఆర్థికపరంగా స్థిరమైన వ్యవసాయానికి దోహదం చేస్తుంది. నేల విశ్లేషణ, వ్యవసాయ రసాయనాలు, పంట పర్యవేక్షణ, నీటిపారుదల నిర్వహణ, పంట ఆరోగ్యం అంచనా, పశువుల పర్యవేక్షణ, విపత్తు నిర్వహణ, జియో–ఫెన్సింగ్, పంట బయోమాస్, నష్టం అంచనా, మిడతల నియంత్రణ మొదలగు పనులలో డ్రోన్లు ఉపయోగపడతాయి. రైతుల సమయం, శ్రమ, నీటి ఖర్చులను తగ్గిస్తుంది. వివిధ రసాయన ప్రభావాల నుండి రైతులను రక్షిస్తుంది. మెరుగైన సామర్థ్యం కలిగిన డ్రోన్‌లు భూమిలోని పెద్ద పంట పొలాలను త్వరగా సమర్థవంతంగా కవర్ చేస్తాయి. తద్వారా రైతులు డేటాను సేకరించడానికి,పంటలను మరింత సమర్థవంతంగా పర్యవేక్షించడానికి వీలుకల్పిస్తుంది. ఇది సమస్యలను ముందుగానే గుర్తించడంలో సహాయపడుతుంది. ఏదైనా వృక్ష సంపద లేదా పంట, కలుపు మొక్కలు, అంటువ్యాధులు, తెగుళ్ల వల్ల కలిగే పొలాల ప్రాంతాలలో వాస్తవ పరిస్థితిని అంచనా వేయడానికి డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. ఈ అంచనా ఆధారంగా ఈ ముట్టడిని ఎదుర్కోవడానికి అవసరమైన రసాయనాలను ఎంత పరిమాణంలో ఉపయోగించాలో తెలుసుకోవడానికి ఈ సమాచారం ఉపయోగపడుతుంది. దీనికి అయ్యే ఖర్చును తగ్గించుకోవచ్చు. డ్రోన్‌లు నేల నాణ్యత, తేమ, పోషక స్థాయిలపై డేటాను అందించగలవు. క్రాప్ సర్వేయింగ్, మ్యాపింగ్, స్ప్రేయింగ్ వంటి ప్రస్తుతం చేతితో చేసే అనేక పనులను డ్రోన్‌లు ఆటోమేట్ చేయగలవు. దీనివల్ల రైతులకు కూలీల ఖర్చు ఆదా అవుతుంది. మరింత సమర్థవంతమైన పంట వేయడం, సాంప్రదాయ పద్ధతుల కంటే డ్రోన్‌లను ఉపయోగించి పురుగుమందులు, ఎరువులను మరింత సమర్థవంతంగా పిచికారీ చేయవచ్చు. ఇది రైతుల సమయాన్ని, డబ్బును ఆదా చేస్తుంది. ఇది పంట ఉత్పత్తి పర్యావరణ ప్రభావాన్ని కూడా తగ్గిస్తుంది. యేటవాలులు లేదా అధిక వోల్టేజ్ విద్యుత్ లైన్లు వంటి మానవులకు కష్టమైన లేదా ప్రమాదకరమైన ప్రాంతాలను చేరుకోడానికి డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. ఇది ప్రమాదాలు, గాయాల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడు



తుంది. నానో, యూరియా, నానోడిఎపిలను పిచికారీ చేయడానికి కూడా డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. ఇవి కొత్తరకాలైన ఎరువులు, ఇవి సాంప్రదాయక వాటి కంటే మరింత ప్రభావవంతమైన, పర్యావరణ అనుకూలమైనవి. ఈ ఎరువులు పంట ఉత్పాదకతను ఎనిమిది శాతం నుండి 25 శాతం పెంచుతాయి. పర్యావరణ ప్రభావాన్ని 50–70 శాతం తగ్గిస్తాయి. మాన్యువల్ కార్మికుల అవసరాన్ని తగ్గించడం, పురుగుమందులు ఇతర రసాయనాల వినియోగాన్ని తగ్గిస్తాయి. పురుగుమందులు, ఎరువులు, ఇతర రసాయనాలను పంటలపై కచ్చితమైన, సమర్థవంతమైన పద్ధతిలో పిచికారీ చేయడానికి డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. ఇది వనరుల వృధాను తగ్గించడానికి, రైతులు, పర్యావరణాన్ని హానికరమైన రసాయనాల నుండి కాపాడడానికి సహాయపడుతుంది. పంటలను పొలాల నుండి మార్కెట్‌లకు వేగంగా,అనుకూలమైన రీతిలో రవాణా చేయడానికి కూడా డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. దీనివల్ల పంట కోత అనంతర నష్టాలను తగ్గించి రైతుల లాభాలను పెంచవచ్చు. విత్తనాలు, మొక్కలు, ఇతర ఇన్‌పుట్‌లను పొలాలకు రవాణా చేయడానికి, రహదారి మౌలిక సదుపాయాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి కూడా డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. డ్రోన్లు అధిక రిజల్యూషన్ చిత్రాలు, డేటాను క్యాప్చర్ చేయగలవు. రైతులకు వారి పంటల వివరణాత్మక వీక్షణను అందిస్తాయి. డ్రోన్‌లను వ్యవసాయ సరిహద్దులను మ్యాప్ చేయడానికి, భూమి రికార్డులను డిజిటలైజ్ చేయడానికి కూడా ఉపయోగించవచ్చు. ఇది భూ వివాదాలను పరిష్కరించడానికి, భూమి హక్కుల భద్రతను నిర్ధారించడానికి సహాయపడుతుంది. డ్రోన్‌లు పంటల నాణ్యత, పరిమాణాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఉత్పత్తి ఖర్చులను తగ్గించగలవు. కూలీల లభ్యత లేక అధిక వ్యయం, పొలంలో రసాయనాలు వేసేటప్పుడు వాటిని తాకడం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, పురుగులు లేదా జంతువుల కాటు వంటి అనేక సమస్యలను రైతులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంలో డ్రోన్లు హరిత సాంకేతికత వల్ల కలిగే ప్రయోజనాలతో కలిపి ఈ ఇబ్బందులను నివారించడంలో రైతులకు సహాయపడతాయి. పంట ఆరోగ్యం, పెరుగుదల, దిగుబడిపై సమాచారాన్ని అందించగలవు. ఇది రైతుల సమస్యలను ముందుగానే గుర్తించి, తదనుగుణంగా దిద్దుబాటు చర్యలు చేపట్టేందుకు సహాయపడుతుంది. ఫిక్కీ నివేదిక ప్రకారం డ్రోన్ పరిశ్రమ 2030 నాటికి భారతదేశ ఉత్పాదక సామర్థ్యాన్ని సుమారు 50 బిలియన్ల డాలర్లకు మెరుగుపరుస్తుంది. ఐదు లక్షల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలను సృష్టించగలదు. డ్రోన్‌లు పంటలను పొలాల నుండి మార్కెట్‌లకు వేగంగా, సౌకర్యవంతంగా రవాణా చేయడానికి ఉపయోగించవచ్చు. ఇది పంట తర్వాత నష్టాలను తగ్గించడానికి, రైతుల లాభాలను పెంచడానికి సహాయపడుతుంది. విత్తనాలు, మొక్కలు, ఇతర ఇన్‌పుట్‌లను పొలాలకు రవాణా చేయడానికి, రహదారి మౌలిక సదుపాయాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి కూడా డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. డ్రోన్లు రైతులకు అనేక ప్రయోజనాలను అందచేస్తుండగా, ఈ సాంకేతికతను అవలంబించకుండా నిరోధించే కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. డ్రోన్‌ల వాడకం వల్ల మానవ శ్రమ అవసరాన్ని తగ్గిస్తుందని, తమ జీవనోపాధిపై ప్రభావం పడుతుందని చాలా మంది రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇది డ్రోన్‌లను స్వీకరించడానికి రైతులలో ప్రతిఘటనను, విముఖతను సృష్టించవచ్చు. డ్రోన్ సాంకేతికత,సామర్థ్యాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకుంటే వ్యవసాయ రంగంలో వచ్చే సమస్యలను అధిగమించడమేకాక భారత దేశంలోని లక్షలాది మంది రైతుల జీవితాన్ని ఇవి మారుస్తాయి. ●



తుఫాన్ ప్రభావంతో తక్షణ చర్యలపై సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు.



సిటీలో సోమవారం కుండపోత వర్షం

# అమరావతి వార్త

## కాకాని శివాలయం భక్తులతో సందడి



పెదకాకాని, డిసెంబర్4ప్రభాతవార్త: పెదకాకాని శ్రీమల్లేశ్వం స్వామివారి దేవస్థానములో వేకువజామున నుండే భక్తులు యజ్ఞాలబావి వద్దపుణ్య స్నానములు అచరించి భక్తిశ్రద్ధలతో ఆలయప్రాంగణములో ప్రదక్షణలు చేసికార్తీకమాస దీపారాధనలు నిర్వహించారు. శ్రీ మల్లేశ్వరస్వామివారికి ప్రత్యేక అభిషేకములు జరిపించు కున్నారు, వర్షభావము అయినప్పటికి భక్తులకుఏవిధమైన అసౌకర్యము కలుగకుండ అలయసహయకమీషనర్ శ్రీనివాసురెడ్డి మరియు పాలకమండలి ఛైర్మన్ శివశంకరరావు, సభ్యులు భక్తులకు దగ్గరుండి పర్యవేక్షించినారు. ప్రత్యేక క్యూలైనులు ద్వారా భక్తులకు స్వామివారి దర్శనముతర్విత గతిన నడిపారు. భక్తులకు ఉదయం10.00ల నుండి అన్నప్రసాద వితరణ జరిపించారు. పెదకాకాని పోలీసుస్టేషన్ సిఐ.సురేష్‌బాబు శాంతి భద్రతలను స్వయముగా పర్యవేక్షించి ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

# తీరం అల్లకల్లోలం!



బాపట్ల, డిసెంబర్ 4, ప్రభాతవార్త : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో సముద్రతీరం అల్లకల్లోకంగా మారింది. బాపట్ల సముద్రతీరంలో సముద్రపు అలలు ఉవేత్తును ఎగిసిపడుతున్నాయి. మౌంచింగ్ తుఫాను ప్రభావంతో చీరాలో పరిదిలోని వేటపాలెం, ఓడరేవు, బాపట్ల మండల పరిదిలో సూర్యలంక సముద్రతీరం, పాండురంగాపురం తీరాలో సుమారుగా 20 అడుగులు సముద్రం ముందుకు వచ్చింది. దీంతో తీరప్రాంత ప్రజలు తీవ్ర భయబ్రాంతులకు గురవుతున్నారు. మౌంచింగ్ తుఫాను బాపట్ల జిల్లాలో బాపట్ల నిజాంపట్నం మద్య తీరం

**-ఎగిసి పడుతున్న సముద్రపు అలలు-అప్రమత్తమైన అధికారులు-ప్రాణ నష్టం లేకుండా ముందస్తు చర్యలు -800 మందిని పునరావాస కేంద్రాలకు తరలింపు**

దాటుతుందని అధికారులు తెలియజేసారు. దీంతో నిజాంపట్నంలో ఓడరేవులో మూడవ ప్రమాదసూచిక ఎగురవేసారు. మౌంచింగ్ తుఫానుప్రభావం తీవ్రత ఎక్కువ గా ఉండటంతో జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తమై తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. బాపట్ల ప్రాంతంలో సుమారు 43 పునరావాస కే ంద్రాలను ఏర్పాటు చేసి సుమారు 800 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. పునరావాస కేంద్రాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బ ందులు కల్గకుండా అన్ని చర్యలుతీసుకున్నారు. తీరప్రాంత గ్రామాల్లో వివిధ శాఖల అదికారులు పర్యవేక్షణ ఉండే విధంగా జిల్లా కలెక్టర్ అదేశాలు జారీ చేశారు. తీర ప్రాంతాలైన బాపట్ల, చీరాల రేపల్లె, నగరం ,వేటపాలెం, భట్టిప్రోలు ,పిట్టలవానిపాలెం, కర్లపాలెం, నిజాంపట్నం తదితర మండలాల్లో అధికారులు పటిష్ట చర్యలు చెపట్టారు. కార్తీక సోమవారం కావడంతో భక్తులు, పర్యాటకులు ఎవ్వరిని తీరంలోకి అనుమంతిచలేదు, ముందస్తు చర్యల్లో భాగంగా విపత్తులను ఎదుర్కోవడానికి తీరంలో మూడు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచారు. తీరంలో 350మంది గజ ఈతగాళ్ళు, 206 మెకనైజ్డ్ బోట్లను తీరంలో సిద ్ధంగా ఉంచారు. చేపల వేటకు మత్స ్యకారులు వేల్లరాదన్నారు. జిల్లాలో తుఫాను అత్యవసర సమాచారం కోసం కంట్రోల్‌రూమ్ నెంబర్ 8712655881 కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు.

## సమన్వయంతో పనిచేయాలి

బాపట్లరూరల్, డిసెంబర్4, ప్రభాతవార్త : తుఫాను ప్రభావం బాపట్ల పై ఉంన్నందున ప్రజలు బయటకు వెల్లరాదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు. తుఫాను నేపద్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష, ఎస్పీ వకుల్ జిందాల్, ఎమ్మెల్యే కోనా రఘుపతిలు సూర్యలంక సముద్రతీర ప్రాంతంలో పర్యటించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష మాట్లాడుతూ గుడిసెలలో నివాసముంటున్న వారిని తక్షణమే పునరాస కే ంద్రాలకు తరలించాలని అధికారులను అదేశించారు. తుఫాను నేపద్యంలో ప్రజలు



సురక్షింత ప్రాంతాలకు తరలి రావాలన్నారు. పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసామన్నారు. పంట దెబ్బతినే అవకాశం ఉన్నందున అధికారులు తక్షణమే నష్ట అంచనా నమోదు చేయాలన్నారు. గాలులు అధికంగా వీచే అవకాశం ఉన్నందున ప్రజలు బయటకు రావద్దన్నారు. లోతట్టు ప్రాంతాలుగా గుర్తించి 111 గ్రామాల్లో అధికారులు పర్యటించాలన్నారు. తుఫాను కారణంగా ప్రాణ నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తుఫానుతో రాబోయే 48 గంటలు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని శాసన సభ్యులు కోనా రఘుపతి తెలిపారు.



తుఫాను కేంద్రాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రా ష్ట్ర ముఖ్యమంత్రి వైఎస జగన్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అధికారులకు అదేశాలు ఇస్తున్నార న్నారు. జిల్లా యంత్రాంగం అప్రమత్తతో సమర్ధవంతంగా పనిచేస్తుందన్నారు. విపత్తులను ఎదుర్కోవడానికి యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. 35 మంది ఒక బృందంగా రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ముందస్తు ప్రణాళికతో అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిదిలో ప్రత్యేక బృందాలు, జేసిబి యంత్రాలను ,వాహానాలను సిద్దంగా ఉంచామన్నారు. ఆయన వెంట ఆర్డీవో జి.రవీందర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం రైతులు అధైర్యపడొద్దు: తహశీల్దార్

ఎ కొండూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో తుఫాన్ ప్రభావంతో ధాన్యం రైతులు అధైర్య పడవద్దని వీలైనంత త్వరగా ఆఫ్‌లైన్‌లో ధాన్యం కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల తహశీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు రైతులకు భరోసా కల్పించారు. రైతులు ధాన్యాన్ని బస్తాల్లో నింపి వాహనంలో లోడింగ్ చేసి ట్రక్‌షీట్ జనరేట్ చేసిన



తర్వాత సమీపంలోని రైస్ మిల్లులకు తరలించే విధంగా సిబ్బందికి ఆదేశాలిచ్చినట్లు తహశీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. అలాగే ప్రతి రైతు భరోసా కేంద్రం (ఆర్‌బికె)లో టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ వ్యవసాయ సిబ్బంది రైతులకు అందు బాటులో ఉండి రైతులకు అవసరమైన గోనె సంచులు సరఫరా చేస్తారని తెలిపారు. తుఫాన్ కారణంగా తేమ శాతంతో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తారని వీరు తెలిపారు. మండలంలోని కంభంపాడు, కోడూరు, గొల్లమండల, రేపూడి గ్రామాల్లో తహశీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ షేక్ టిప్పుసుల్తాన్ గ్రామాల్లో సందరి ్శంచి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయా గ్రామాల్లో రైతులు పాల్గొన్నారు.

## 24న తిరువూరు నుండి అరుణాచలానికి ప్రత్యేక సర్వీసు

ఎ కొండూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త: ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎపిఎస్‌ఆర్‌టిసి డిపో నుండి ఈ నెల 24న ఆదివారం సాయంత్రం 5గంటలకు సూపర్‌లగ్జరీ బస్ అరుణాచలం బయలుదేరుతుందని డిపో మేనేజర్ ఎ.వేణు తెలిపారు. అలాగే ఈ సూపర్ లగ్జరీ బస్ 25 సోమవారం ఉదయానికి కాణిపాకం చేరుకొని సోమవారం రాత్రి సమయానికి అరుణాచల క్షేత్రం చేరుకొని గిరి ప్రదక్షిణ దర్శనం పూర్తి చేసుకున్న అనంతరం 26న మంగళవారం కంచి, తిరుత్తణి దర్శన అనంతరం తిరుగు ప్రయాణంలో శ్రీకాళహస్తి దర్శనానంతరం, 27 బుధవారం రాత్రికి తిరిగి తిరువూరు చేరుకుంటుందని డిఎం వేణు తెలిపారు. 2+2 పుష్‌బ్యాక్ సీట్లు కలిగివున్న బస్సు అప్ అండ్ డౌన్ టికెట్ ధర తిరువూరు నుండి రూ.2800/లు విజయవాడ నుండి రూ.2500లు ఈ ప్రత్యేక బస్సు సర్వీస్ నెంబర్ 95184 ఈ నెంబర్‌తో భక్త ప్రయాణీకులు తమ సీట్లను ఆన్‌లైన్‌లో రిజర్వేషన్ చేసుకోవాలని లేదా ఎపిఎస్‌ఆర్‌టిసి రిజర్వేషన్ కౌంటర్ నుండి టికెట్లు పొందవచ్చని ఈ సదవకాశాన్ని భక్త ప్రయాణీకులు వినియోగించుకోవాలని డిఎం వేణు కోరారు. ఇతర వివరాల కొరకు 9885661835 చరవాణి నెంబర్‌కు సంప్రదించాలని వసతి భోజన ఖర్చులు ఎవరివి వారే భరించాలని ఈ విషయాన్ని గమనించాలని డిఎం వేణు తెలిపారు.

## తప్పులతడకగా రాష్ట్ర ముసాయిదా ఓటర్ల జాబితా : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, డిసెంబర్4, ప్రభాతవార్త: ఓటి జాబితాలతో ప్రజాస్వామ్యం మనుగడ, ఎన్నికల సంఘం విశ్వసనీయతే ప్రమాదంలో పడిందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. సోమవారం ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ ఇటీవల ఎన్నికల సంఘం అదికారులు ప్రకటించిన 2024 ముసాయిదా



ఓటర్ల జాబితా తప్పుల తడకగా ఉందని ప్రత్తి పాటి తెలిపారు. చిలకలూరిపేట నియోజకవర్గపరిధిలో చనిపోయినవారి ఓట్లు, డబుల్ ఎంట్రీలు, ఒకే డోర్‌నెంబర్‌లో అత్యధిక ఓట్లు ఉండలం అందుకు నిదర్శమని ప్రత్తిపాటి ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని అభ్యంతరాలు అపరిష్కృతంగా ఉండగానే అసలు ముసాయిదాను ఎలా ప్రకటించారో చెప్పాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. అత్యంత పారదర్శకంగా జరగవలసిన ఎన్నికల ప్రక్రియపైనే ఇది అనుమానాలు రేకెత్తించే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికి కూడ ఓటర్ల జాబితాలో పెద్ద ఎత్తును అక్రమాలు, అవకతవకలు, లోపాలు వెలుగుచూస్తూనే ఉన్నాయన్నారు. వీటిపై ఆధారాలతో పదే పదే పిర్యాదులిస్తున్నా ఎన్నికల అధికారులు వాటిని పట్టంచుకోవటంలేదని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామల మద్యనే చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఓటర్ల జాబితా అత్యంత అధ్వానంగా తయారైందన్నారు. విపక్షాల సానుభూతి ఓటర్లకు సమాచారం ఇవ్వకుండా ఓటు హక్కు తీసివేస్తున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితా నుంచి ఓట్ల తొలగింపు కోసం తప్పుడు దరఖాస్తులుఅందచేసిన వారిపై చట్టప్రకారం కఠినచర్యలు తీసుకోవాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. గతంలో ఎత్తిచూపిన తప్పులు, పొరపాట్లు సవరించకుండానే ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు పోలింగ్ కేంద్రాల పరిధిలో యధాతధంగా మృతుల ఓట్లు, డబుట్ ఎంట్రీ ఓట్లు వెలుగుచూశాయని అన్నారు. ఇంటి సంఖ్య లేకుండా ఓటర్ల జాబితాలో పేర్లు కనిపించాయని, మృతుల ఓట్లు కూడా తొలగించలేదని ప్రత్తిపాటి అన్నారు. చిలకలూరిపేట పట్టణ పరిధిలో మొత్తం 74 పోలింగ్ కేంద్రాలకు గాను 50 పోలింగ్ కేంద్రాలు పరిధిలో 1,923 మంది మృతుల ఓట్లు ఉన్నాయన్నారు. ఒకే పోలింగ్ కేంద్రంలో 375 డబుల్ ఎంట్రీలు గుర్తించామన్నారు. స్థానిక పోలింగ్ కేంద్రాలకు సంబంధం లేని 2,200 మంది ఓటర్లు ఉన్నారని ప్రత్తిపాటి అన్నారు. 15 ఏళ్ల క్రితం చిలకలూరిపేట నియోజకవర్గాన్ని వదిలేసి శాశ్వతంగా వలసవెళ్లిన 592 మంది ఓటర్లను గుర్తించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు చెందిన 271 మందిని గుర్తించం జరిగిందన్నారు. పర్చూరు, వినుకొండ నియోజకవర్గాల ఓటర్లను చిలకలూరిపేట పట్టణంలో వైసిపి బలంగా ఉన్న చోట చేర్చుతున్నారని ప్రత్తిపాటి ఆందోళన వ్యక్తం చేశారు.

## 'అయోడైజేషన్ పై పోరాటంలో ముందంజ'

గుంటూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త: దేశ ప్రజలకున్న అయోడైజేషన్ పై పోరాటంలో తాము ముందంజలో ఉన్నట్లు టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ ప్యాకేజ్ ఫుడ్స్ ఇండియా ప్రెసిడెంట్ దీపికా భాన్ ఒక ప్రకటనలో తెలిపారు. భారతదేశమంతటా అత్యుత్తమంగా శుద్ధిచేయబడిన ఉప్పుగా టాటాసాల్ట్ ఉద్భవించిందన్నారు. పిల్లల్లో మానసికాభివృద్ధికి కీలకమైన, సూక్ష్మమైన అయోడిన్ ఉప్పును తాము అందిస్తున్నామన్నారు.

## మిర్చిరైతు కుదేలు

యడ్లపాడు, డిసెంబర్ 4, ప్రభాతవార్త : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం క్రమేణా పెరుగుతూ తీవ్రవాయుగుండంగా మారుతున్న క్రమంలో భారీగా వీస్తున్న ఈదురుగాలులు, వర్ష ం కారణంగా మిర్చి రైతు అందోళనకు గురవుతున్నాడు. ఇప్పటి వరకు తీవ్ర వర్షాభావంతో నెలకొన్న వాతావరణ పరిస్తితుల నుండి ఇప్పుడిప్పుడే గట్టెక్కె క్రమంలో వాయుగుండం ప్రభావంతో వీస్తున్న ఈదురుగాలులు వల్ల తొలిగా వస్తున్న మిర్చి పంట పూత, పిందె





రాలిపోతుందని, ఇప్పటి వరకు కంటికి రెప్పలాగా కాపాడిన పైరు గాలులకు చీపురు కట్టలలాగా తయారు అవుతున్నాయని, దీని కారణంగా తీవ్రనష్టం కలిగే అవకాశం ఉందని, ఇప్పటి వరకు వేల రూపాయలు ఖర్చుచేయటం వల్ల ఏమి చేయలేని పరిస్తితులు నెలకొన్నాయని అంటున్నారు. కౌలు రైతులు, రైతులు పెట్టుబడులు నిమిత్తం, సాగు ప్రారంభ దశ నుండి ఇప్పటి వరకు అనేక రూపాలలో ఖర్చు చేయవల్సి వచి ్చందని, దీనికి తోడు మొక్క బతికించుకోవాటానికి ఈ ఏడాది పడిన కష్టం భవిష్యత్తులో ఎప్పుడూ పడలేదని, వాటిని బతికించి ఒక రూపానికి తీసుకు వస్తున్న తరుణంలో బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా భారీగా ఈదురుగాలులు ఉదయం నుండి వీయటం వల్ల పూర్తిగా మొక్కలు మోడులు అవుతున్నాయని, వీటిని తిరిగి యదావిధికి తీసుకు వచ్చే పరిస్తితులు ఉన్నాయోలేవో అర్ధం కాని విధంగా తయారు అయ్యిందంటున్నారు. ఇప్పటికే ప్రత్తి పంట పూర్తిస్థాయిలో పత్తితీతలు తీయ లేకపోవటం కారణం కూలీల కొరత ఉండటమేనని, దీని కారణంగా పత్తి తడిచి నాణ్యత లోపించి ధరపూర్తిగా పడిపోతుందని అంటున్నారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం తుఫాన్‌గా మారి సోమవారం లేదా మంగళవారం లోపే చెన్నై నుండి మచిలీపట్నం మధ్య ప్రాంతములో తీరాన్ని తాకే ప్రమాదం ఉందని తెలుపుతున్నారని, దీని కారణంగా మరింత ఈదురుగాలులు మరియు భారీ వర్షం పడే అవకాశాలు మెండుగా ఉన్నాయని అంటున్నారు. మిగిలి ఉన్న మిర్చి కాయ చివరికి పాడైపోతుందేగాని అది పనికి రాదని, ఏదిఏమైనా తుఫాన్ ప్రభావంతో రైతులు ఇబ్బందులకు గురికావటం మినహా మరేమిచేయలేని పరిస్థితులు నెలకొని ఉన్నాయని అంటున్నారు.

## 'దివ్యాంగ ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించాలి'

విజయవాడ, డిసెంబర్ 4, ప్రభాతవార్త : జిఓ 02 ద్వారా దివ్యాంగ ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు దివ్యాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. సోమవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సంఘ ప్రథమ వార్షికోత్సవం అనంతరం వికలాంగుల సంక్షేమ శాఖ కార్యదర్శి వెంకటరమణ మాట్లాడుతూ ఏపి పిటిడిలో పనిచేస్తున్న దివా ్యంగ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలన్నారు. గ్యారేజ్ విభాగంలో ఆర్టిజన్స్‌కు అసిస్టెంట్ లేక చాలా ఇబ ్బందులెదుర్కొంటున్నారని, వారికి అసిస్టెంట్‌ను కల్పించాలన్నారు. అలాగే యాక్సిడెంట్‌లో అంగవైకల్యం కలిగినవారికి సదరు సర్టిఫికెట్ వుంటేనే అలవెన్సు ఇస్తున్నారని, ఆ అధికారం డిపిటికి కల్పించాలన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్బంగా డిసెంబర్ 3ను డిపిటిఓ కార్యాలయంలో జరుపుకునేలా సర్క్యులర్ జారీచేయాలన్నారు. అంగవైకల్యాన్ని బట్టి, అర్హతలను బట్టి



డ్యూటిలో ప్రాముఖ్యత కల్పించాలన్నారు. రాష ్ట్ర ప్రధాన కార్యదర్శి డి జయరామయ్య మాట్లాడుతూ ఓడి డ్యూటి నందు అంగవైకల్య ఉద్యోగులకు ఇవ్వాలని, నైట్‌డ్యూటి చేసే మరుసటి రోజు షిఫ్ట్ డ్యూటీని కంటిన్యూ చేస్తుండడంతో శారీరక అనారోగ్యం ఎదుర్కోవాల్సి వస్తోందని, బ్రేక్‌అప్ డ్యూటీ సదుపాయం కల్పించాలన్నారు. కార్యక్రమంలో బొబ్బ హుసేన్‌రెడ్డి, షయ్యద్ హాసన్‌బాష, షేక్ జిలాన్‌భాష, అడప రామారావు, వెంకట రమణ, ఆలపాటి సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు నూతన హంగులు: కలెక్టర్‌కు ప్రజల మన్ననలు

నరసరావుపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త : పల్నాడు జిల్లాకు నూతన హంగులను తీసుకువస్తూ వినూత్న కార్యక్రమాలతో జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ తమదైన ప్రత్యేక ముద్రను పరిపాలనలో



చూపుతున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగానే ఆయన రాష్ట్ర, జిల్లా, మండల హద్దులను చూపే సైన్ బోర్డులను ఆయన ప్రత్యేకంగా చేపట్టారు. మిషన్ శోభాకృతలో భాగంగా జిల్లాలోని అంతర్‌రాష్ట్ర, అంతర్ జిల్లా, అంతర్ మండల సరిహద్దులను సూచించే 324 బోర్డులను ఏర్పాటు చేశారు. మండల ప్రత్యేక అధికారులతో జిల్లా స్థాయిలో రెవిన్యూ డివిజనల్ అధికారుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించేలా ప్రత్యేక ఆదేశాలను ఇచ్చారు. రాత్రి పూట సైతం కనిపించే విధంగా రిఫ్లెక్టివ్ మెటీరియల్‌తో బోర్డులను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. అంతర్ జిల్లాకు సంబంధించి 58 బోర్డులు, అంతర్‌రాష్ట్ర విభాగానికి సంబంధించి 8 బోర్డులు, మండలాలను సూచించే విధంగా 258 బోర్డులను జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఏర్పాటు చేయించి ప్రజల మన్ననలను పొందారు.

## జిల్లాస్థాయి కరాటే బెల్ట్ టెస్ట్ పోటీలు

నరసరావుపేట టౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా స్థాయి కరాటే బెల్ట్ టెస్ట్ పోటీలు సోమవారం స్థానిక స్టేడియంలో ఆర్‌బి డ్రాగన్స్ షటోఖాన్ కరాటే దూ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి 256 మంది బాల బాలికలు పాల్గొన్నారు. ఏపి అధ్యక్షులు ఓ.శివకృష్ణ, ఎగ్జామినర్‌గా ఇండియా కార్యదర్శి పి.రాంబాబు, జి.సాయిరాం పోటీలను పర్యవేక్షించారు. కమర్షియల్ ట్యాక్స్ అధికారి సీతారామయ్య పోటీలను పర్యవేక్షించారు. కార్యక్రమంలో కాల్వ రవి, కెప్టెన్ బిఎస్‌ఆర్‌కె రాజు, శివారెడ్డి, ఆనంద్‌బాబు, ఎం.విజయలక్ష్మి, ఎ.రవికుమార్ తదితరులు పాల్గొని తమ సందేశాలను ఇచ్చారు. గెలుపొందిన విజేతలకు కరాటే బెల్ట్‌లు, మెడల్స్ అందించారు. కోచ్‌లు ఎస్.శిరీష, సునీత, మధుమతి, ఆనంద్, రవి, జాఫర్, నాగూర్, మస్తాన్, చైతన్యదీప్తి, సాత్విక్ పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో రూ.3 కోట్ల ఆస్తి నష్టం

నరసరావుపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త : స్థానిక చిలకలూరిపేట రోడ్డులో గల చరిష్మా సూపర్‌మార్కెట్‌లో సోమవారం తెల్లవారుజామున భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది.



యాజమాన్యం తెలిపిన వివరాల ప్రకారం అగ్ని ప్రమాదంలో రూ.3 కోట్ల మేర ఆస్థి నష్టం జరిగిందని తెలిపారు. చరిష్మా సూపర్ మార్కెట్‌కు సంబంధించి సత్తెనపల్లి, పిడుగురాళ్ళ, నరసరావుపేట, ఫిరంగిపురం తదితర ప్రాంతాలలో బ్రాంచ్‌లు ఉన్నట్లు నిర్వాహకులు ఏలూరి నాగేశ్వరరావు తెలిపారు. ప్రమాదం ఎలా జరిగిందో అర్ధం కావడం లేదని, సి.సి.ఫుటేజ్ లభిస్తే సమాచారం వస్తుందని తెలిపారు. కాగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సమాచారం తెలుసుకొని సంఘటనా స్థలాన్ని సందర్శించారు. రెవిన్యూ, అగ్నిమాపకశాఖ అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని నిర్వాహకులకు అండగా నిలవాలని అధికారులకు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సూచించారు.

## 'జగనన్నకు చెబుదాం' నిర్వహణ

నరసరావుపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త : జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి స్థానిక కార్యాలయంలో సోమవారం నిర్వహించరు. ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. మానుకొండవారిపాలెం గ్రామానికి చెందిన పేరిరెడ్డి తన స్నేహితులతో కలిసి సెంట్రల్ బ్యాంక్‌లో రుణం తీసుకున్నట్లు తెలిపారు. అయితే తన స్నేహితుడు బ్యాంక్‌లో వాయిదాలు




చెల్లించడం లేదని తెలిపారు. మేడికొండ రంగారావు అనే వ్యక్తి తన వద్ద ఉన్న రెండు ఎద్దులను గురజాల మండలానికి చెందిన వ్యక్తికి విక్రయించగా పైకం చెల్లించడం లేదని తెలిపారు. సత్తెనపల్లికి చెందిన కొండలు పొలం కొనుగోలు చేసేందుకు అడ్వాన్స్ ఇవ్వగా అవి తీసుకున్న పొలం యజమాని రిజిస్టర్ చేయకుండా, అడ్వాన్స్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ఆయా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో డిఎస్పీలు కె.వి.మహేష్, యు.రవిచంద్ర, సి.ఐ.లు, ఎస్.ఐ.లు పాల్గొన్నారు.

## నేడు పాఠశాలలకు శెలవు



యడ్లపాడు, డిసెంబర్ 4, ప్రభాతవార్త : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్రతుఫాన్‌గా మారి పడుతున్న వర్షాలకు సంబంధించి జిల్లా కలెక్టర్ ఆదేశాలను సారంగా మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలకు సోమవారం మధ్యాహ్నం నుండి మంగళవారం వరకు శెలవు దినంగా ప్రకటించటం జరిగిందని మండల విద్యావనరులశాఖ ఎంఇవో నాగరత్నం తెలిపారు. కావున పాఠశాలలు ఎవరూ తెరవ రాదని తెలియజేయటం జరిగిందన్నారు. ఆదేశాలను అతిక్రమించి ఎవరైనా ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు పాఠశాలలను తెరువుట జరిగితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని లేదా పాఠశాల గుర్తింపులు రద్దుచేయటం జరుగుతుందని తెలిపారు.

## తుర్లపాడు స్మశానవాటికలో ఇబ్బందులపై 'గ్రీవెన్స్'లో ఫిర్యాదు

యడ్లపాడు, డిసెంబర్ 4, ప్రభాతవార్త : మండల పరిధిలోని తుర్లపాడు గ్రామంలోని బీసి సోదరులకు సంబంధించిన స్మశానవాటికలో గత కొన్ని సంవత్సరాల నుండి నీటితో నిండిపోయి ఉండటం వల్ల అక్కడ ఖననం చేయటానికి ఇబ్బందులు పడతున్న సమస్యను పరిష్కరించేందుకు నియోజకవర్గ



అంధ్రప్రదేశ్ బీసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కాకుమాను రమేష్ అధ్వర్యంలో గ్రామంలోని బీసి సోదరులతో కలసి సోమవారం గ్రీవెన్స్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ శ్యామ్‌ప్రసాద్ వినతి పత్రం అందజేయటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు వెంటనే స్పందించి సమస్యను సత్వరమే పరిష్కరించమని స్ధానిక అధికారులను అదేశించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు యామా మురళి, కార్యదర్శి దన్నవరపు వెంకట్రావు, నియోజకవర్గ మహిళా నాయకురాలు తెప్పలి కాసులు మరియు గ్రామస్తులు పాల్గొనటం జరిగిందన్నారు.

## వినుకొండలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



వినుకొండ, డిసెంబర్4 ప్రభాత వార్త: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల వినుకొండలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేశారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్.కె నాయుడు ఆధ్వర్యంలో పట్టణంలోని శివయ్య స్థూపం సెంటర్ వద్ద భారీ బాణాసంచా పేల్చి ప్రజలకు మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో మునగపాటి ప్రసాద్,బాబునాయక్, జి. ప్రసాద్, కోటేశ్వరరావు, మీరావలి, రెహమాన్, సాయి, రమేష్, చిరంజీవి, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## కోటప్పకొండలో అభివృద్ధి పనులకు శ్రీకారం : ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త : మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సోమవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా త్రికోటేశ్వరస్వామిని దర్శించుకొని ఆయన ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రూ.80 లక్షలతో నిర్మించనున్న దేవస్థానం నిత్య అన్నదాన



మండపం నందు వంటశాలకు, వసతి గదులకు, లిఫ్ట్‌కు, పలు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. నిర్మాణానికి చిలకలూరిపేట పట్టణానికి చెందిన సుధీర్, శ్రీధర్ సహకారం అందిస్తున్నారని తెలిపారు. రానున్న తిరునాళ్ళ సమయానికి ఈ పనులు పూర్తి చేస్తామన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా కోటప్పకొండలో సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో గోలమారి శ్రీనివాసరెడ్డి, ఆలయ మేనేజర్ సి.హెచ్.నాగిరెడ్డి, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అధికారపార్టీకి తొత్తులుగా మారిన రెవెన్యూ, మైనింగ్ అధికారులు : డాక్టర్ అరవింద్‌బాబు విమర్శ

నరసరావుపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త : రెవిన్యూ, మైనింగ్ అధికారులు అధికారపార్టీకి తొత్తులుగా మారారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఈ మేరకు ఆయన వినతిపత్రం అందజేశారు.



నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ మైనింగ్ తవ్వకాలపై పలుమార్లు తాము ఫిర్యాదు చేశామని తెలిపారు. రెవిన్యూ, మైనింగ్ అధికారులు అసలు ఉన్నారో లేరో అర్ధం కావడం లేదన్నారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన కోటప్పకొండ, ములకలూరు గ్రామాలలో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాత్రి, పగలు తేడా లేకుండా ములకలూరు, పెట్లూరివారిపాలెం, విప్పర్లపల్లి, వడ్లమూడివారిపాలెం, పరగటిచర్ల తదితర గ్రామాలలో మట్టిని తరలిస్తున్నారని తెలిపారు. అధికారం ఒక సొత్తు కాదన్నారు. రానున్న రోజుల్లో వైకాపాకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఈ సందర్భంగా హెచ్చరించారు.

## నాగసరపు రామారావుకు నివాళి


నరసరావుపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త : స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాల మాజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నాగసరపు రామారావు 11వ వర్ధంతిని సోమవారం స్థానిక కళాశాల ఆవరణలో నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ మున్సిపల్ ఛైర్మన్, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నాగసరపు సుబ్బరాయగుప్తా అధ్యక్షత వహించారు. కళాశాల అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్, కమిటీ సభ్యులు, అధ్యాపకులు కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి




నివాళులర్పించారు. రూపేష్ గుప్తా, రామ్‌దేవ్ గుప్తాలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గుప్తా మాట్లాడుతూ 55 సంవత్సరాల పాటు కళాశాలను అభివృద్ధి చేశారని తెలిపారు. పట్టాభిరామస్వామి ఆలయ నిర్వహణ, కర్మల సత్రం, చలివేంద్రం వంటి ఎన్నో సేవా కేంద్రాలను నడిపారని గుర్తు చేశారు. కళాశాల అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్ మాట్లాడుతూ నాగసరపు రామారావు జీవితం అందరికీ ఆదర్శమని, ఇందిరా ప్రియదర్శిని అవార్డు గ్రహీత ఆశయాల బాటలో ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సోము మల్లయ్య, కమిటీ సభ్యులు పెనుగొండ వెంకటేశ్వరరావు, బొలిశెట్టి రామ్మోహన్‌రావు, లక్ష్మణరావు, బత్తుల మురళి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కొణిజేటి రోశయ్య మహనీయుడు : ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య మహనీయుడని, ఆయన చూపిన మార్గం తమకు ఆదర్శమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం రోశయ్య ద్వితీయ వర్ధంతిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక శివునిబొమ్మ సెంటర్‌లో ఏర్పాటు చేసిన రోశయ్య వర్ధంతి



కార్యక్రమంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్‌గా, ఏపి ముఖ్యమంత్రి రోశయ్య విజయవంతంగా పని చేశారని తెలిపారు. రాజకీయాలు, రాష్ట్ర ఆర్ధిక వ్యవహారాలపై ఆయనకు మంచి పట్టు ఉండేదన్నారు. నిస్వార్ధ సేవలను రాష్ట్రానికి అందజేశారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

నరసరావుపేట టౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు తిరుపాల్, జాయింట్ సెక్రటరీ ఉదయ్‌కుమార్ ఆదేశాల మేరకు విద్యార్థులకు సభ్యులు అవగాహన కల్పించారు. సోమవారం మాదల గ్రామంలోని సాంఘిక సంక్షేమశాఖ హాస్టల్ వసతి గృహంలో, జెడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా అధ్యక్షులు పి.కృష్ణకుమారి మాట్లాడుతూ దిశ చట్టం గురించి విద్యార్థులకు తెలియజేశారు. బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి సూచనలు చేశారు. వినియోగదారుల హక్కుల గురించి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ లాజర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఖాజీగా ముఫ్తీ అనస్కాన్ నియామకం

చిలకలూరిపేట,డిసెంబర్4,ప్రభాతవార్త: చిలకలూరిపేట నియోజకవర్గ ప్రభుత్వ ఖాజీగా పట్టణానికి చెందిన ముఫ్తీ అనస్కాన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం మతపెద్దలు ఎర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైసిపి యువనాయకుడు విడదల గోపి హజరాయ్యరు. అనంతరం సభా కార్యక్రమంలో పాల్గొని ముఫ్తీ అనస్కాన్‌ను విడదల గోపి, వైసిపి నాయకులు, మత పెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషిచేసిన రాష్ట్ర వైద్య




ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజినికి, వైసిపి యువనేత విడదల గోపికి ప్రభుత్వ ఖాజీగా నియమితులైన అనస్కాన్ ధన్యవాదాలు తెలియచేశారు. అనంతరం ముస్లిం మతపెద్దలు విడదల గోపిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, బషీర్‌మేస్త్రి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తోట రాజేంద్ర ప్రసాద్, పార్టీ పట్టణ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, విడదల కమలేంద్ర, నాదెండ్ల మండల జెడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్, మైనారిటి అద్యక్షుడు బేరింగ్ మౌలాలి, ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు కొచ్చెర్ల కిషోర్, హుదా సొసైటీ అధ్యక్షుడు అబ్బాస్‌ఖాన్, యువజన విభాగం అధ్యక్షుడు కందుల శ్రీకంత్, మైనారిటి ఉపాధ్యక్షుడు యూసూఫ్, ఖాజా, ఉస్మాన్ పాల్గొన్నారు.

## జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ విరాళం

చిలకలూరిపేట,డిసెంబర్4,ప్రభాతవార్త: మండలంలోని పోతవరం గ్రామంలో ఈనెల 6వతేదీన హజరత్ మౌలానా మౌల్వి మొహమ్మద్ అబ్దుల్లా భాషా గారి 72వ ఉరుసు మహోత్సవం జరగనున్నది. కాగా ఈ ఉరుసు మహోత్సవంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు విరాళంగా రూ 50వేలను జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా సోమవారం పెద్దలకు



అందచేశారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, పోతవరం సర్పంచ్ షేక్ అబ్దుల్ భాషా, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలో సిఆర్ క్లబ్ ఆవరణలో న్యూ షావోలిన్ కుంగ్‌ఫూ అకాడమి వారు నిర్వహిస్తున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మెమోరియల్ జాతీయస్థాయి టోర్నమెంట్‌కు రూ 50వేలు విరాళాన్ని జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా సోమవారం నిర్వాహకులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, పోతవరం సర్పంబర్ భాషా, మానుకొండ శేషారెడ్డి, విక్రం, యడ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'పెన్షన్లను రూ.7వేలకు పెంచాలి'

చిలకలూరిపేట,డిసెంబర్4,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం వృద్దులకు, వితంతువులకు, విభిన్న ప్రతిభావంతులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌ను పెంచి ఇవ్వాలని ఎపి మహిళా సమాఖ్య కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల డిమాండ్ చేశారు. వృద్దులకు, వితంతువులకు రూ 2,750 నుండి రూ 6వేలకు పెంచాలని, అదేవిధంగా విభిన్న ప్రతిభావంతులకు ప్రస్తుతం ఇస్తున్న రూ3వేల పెన్షన్‌ను రూ 7వేలకు



పెంచాలని ఆమె డిమాండ్ చేశారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముందు మహిళలతో ధర్నా నిర్వహించారు. అనంతరం వినతిపత్రాన్ని డిప్యూటి తహసిల్దార్ రవికుమార్‌కు అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృద్దులు జీవితకాలం కుటుంబం కోసం, సంపద సృష్టికోసం, సమాజాభివృద్ది కోసం అహర్నిశలు కష్టపడి వృద్దాప్యపు దశకు చేరుకోగానే ఎటువంటి అర్దిక పరమైన అండ లేకపోవడంతో వారి బ్రతుకులను దీనంగా వెళ్లబోసుకుంటున్నారన్నారు. వారికి పెన్షన్ పెంచి ఇవ్వడం ద్వారా వారి స్దితి మెరుగుపడుతుందన్నారు. వారు గౌరవ ప్రదంగా జీవించేందుకు కూడా సహకరించినట్లు అవుతందన్నారు. ఈ కార్యక్రమంలో దేవకీబాయి,పూసపాటి సామ్రాజ్యం, రాచపూడి శ్రీలక్ష్మిపార్వతి,పి వెంకాయమ్మ, ఏడుకొండలు, వేంకటేశ్వర్లు, కుసుమకుమారి పాల్గొన్నారు.

## 6న పోతవరంలో మౌలానా మౌల్వి మహమ్మద్ అబ్దుల్లా భాషాబాబా ఉరుసు



చిలకలూరిపేట,డిసెంబర్4,ప్రభాతవార్త: మండలంలోని పోతవరం గ్రామంలో ఈనెల 6వతేది బుధవారం మౌలానా మౌల్వి మహమ్మద్ అబ్దుల్లా భాషాబాబ 72వ ఉరుసు కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతుందని అబ్దుల్ ఖుద్దుస్ తెలిపారు. బుధవారం రాత్రి పాత్రికేయుడు మస్తాన్‌వలి ఆధ్వర్యంలో ఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ మల్లెల రాజేష్ నాయుడు సహకారంతో భారీ అన్నదాన కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు. 7వ తేది గురువారం దీపారాధన కార్య క్రమం జరుగుతందన్నారు. కావున ఈ ఉరుసు కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి భక్తులు పెద్దఎత్తున ఉరుసు కార్యక్రమంలో పాల్గొని బాబా ఆశీస్సులు తీసుకొని అన్న దాన కార్యక్రమంలో పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు.

## 'తుఫాన్ తీవ్రతపై అప్రమత్తంగా ఉండాలి'

యడ్లపాడు, డిసెంబర్ 4, ప్రభాతవార్త : ప్రస్తుతం వాతావరణ పరిస్దితులు, ప్రకృతి వైపరిత్యాల దృష్ట్యా జిల్లా కలెక్టర్ వారి అదేశాలను సారంగా మండలములోని అందరూ గ్రామ రెవెన్యూ అధికారులు, సచివాలయంలో రెవెన్యూ సేవలకు ముఖ్యముంగా పట్టాదార్ పాసుపుస్తకాలకు



సంబంధించిన విషయాలపై మండలములోని సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్‌లతో తహశీల్దార్ వైవిబి కుటుంబరావు సోమవారం అత్యఅవసర సమావేశం కార్యాలయంలో నిర్వహించారు. డిజిస్టర్ మేనెజ్మెంట్‌కు సంబంధించిన చర్యలు, అప్రమత్తత తదితర విషయాల గురించి అధికారులతో చర్చించారు. అధికారులు ఎప్పటికప్పుడు తుఫాన్ హెచ్చరికలు గమనించుతూ ఉండాలని, అవసరమైన వస్తు సామాగ్రిని సిద్దం చేసుకోవాలని, అత్య అవసర సహాయం కొరకు టోల్‌ఫ్రీ నెంబరు 1070, 112, 18004250101 సం ప్రదించవచ్చునని, వాయుగుండం తుఫానుగా మారే అవకాశం ఉందని, కావున ప్రజలు అప్రమత్తతతో ఉండాలని కోరారు.

## ఈదురుగాలులతో రహదారులపై నేలవాలిన చెట్లు

యడ్లపాడు, డిసెంబర్ 4, ప్రభాతవార్త : తుఫాన్ ప్రభావం కారణంగా ఉదయం నుండి కురుస్తున్న వర్షంతో పాటు భారీగా ఈదురుగాలులు వీస్తున్నాయి. వీటి కారణంగా మండల పరిధిలోని బోయపాలెం నుండి కొండవీడు వెళ్ళే మార్గంలో రోడ్డ ప్రక్కనే ఉన్న పెద్ద చెట్టు కొమ్మలు విరిగి రహదారిపై పడిపోతున్నాయి. దీని కారణంగా వాహనాలకు ఇబ్బందులుగా మారుతున్నాయి. అంతే కాకుండా గాలి ప్రభావం గంట గంటకు పెరుగుతున్న సందర్భంగా మరిన్ని చెట్లు కూడా పడేఅవకాశాలు



ఉన్నందున ప్రయాణాలు చేసే వాహనదారులు అప్రమత్తతతో తమ ప్రయాణాన్ని కొనసాగించాలని, ఎక్కడా చెట్ల సమీపంలో అగటంగాని, నిలబడటం గాని ఉండరాదని అధికారులు పేర్కొంటున్నారు. దీనికితోడు ఈదురుగాలులకు చెట్లు కరెంటు తీగలపై పడటంతో ఉదయం నుండి గ్రామాలలో విద్యుత్ అంతరాయం వస్తూనే ఉందని, బాగుచేయటం మరలా ఎక్కడో ఒక చోట గాలులకు చెట్లు పడిపోవటం బాగుచేయటమే సరిపోతుందని విద్యుత్ అధికారులు తెలుపుతున్నారు.

# తుఫాన్ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

బాపట్ల,డిసెంబర్ 4,ప్రభాతవార్త : జిల్లాలో తుఫాను నేపథ్యంలో ప్రజలుఅప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌భాష తెలిపారు. స్దానిక కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుఫానుప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు.గ్రామాల్లో పారిశుధ్యకార్యక్రమాలు చెపట్టాలన్నారు. తుఫాను



కారణంగా దెబ్బతిన్న విద్యుత్ స్థంబాలు మార్చడానికి చర్యలు తీసుకోవాలన్నారు. తుఫానుతో జిల్లాలో ప్రాణ,ఆస్తి నష్టం కల్గకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన మాంచింగ్ తుఫాను తీరానికి 300 కిలో మీటర్ల దూరంలో ఉందని అత్యవసరంగా 14 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి 800 మందిని తరలించామని ఆయన తెలిపారు.అదే విధంగా 14 మంది గర్భిణీలను వైద్యశాలలకు తరలించడంజరిగిందన్నారు. పునరావాస కేంద్రాల్లో తాగు నీరు,భోజనం కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాకు ఎస్డీఆర్ఎఫ్,ఎస్డీ ఆర్ఎఫ్ బృందాలు సిద ంగా ఉంచామన్నారు. 350 మంది గజ ఈతగాళ్ళ ,206 మెకనైజ్ బోట్లను అందుబాటులో ఉంచటం జరిగిందన్నారు. విపత్తును ఎదుర్కొని మండల స్థాయిలో తక్షణమే పునరుద్దరణ కార్యక్రమాల నిర్వహణకు 50 బృందాలను నియమించామన్నారు. తీర ప్రాంతాలైన చిన్నగంజాం, వేటపాలెం,చీరాల,బాపట్ల,కర్లపాలెం,పిపిపాలెం,రేపల్లె ,నిజాంపట్నం మండలాల్లోని అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రహదారులపై చెట్లు కూలితే తక్షణమే తొలగించే విధంగా అన్ని యంత్రాలను సిద్ధంగా ఉంచుకో వాలన్నారు. భారీ వర్షాలు కురిస్తే ఆహార పంటలకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 85902 హేక్టార్లలో ధాన్యం సాగువుతుందన్నారు. 7వేల హేక్టార్ల ధాన్యం పంట కోసారని,1250 హేక్టార్లలో ధాన్యం కోసి కుప్పలు వేసారని మరో 700 హేక్టార్లలో పంట కోత సిద్ధంగా ఉందన్నారు. మిగిలిన 78వేల హేక్టార్లల్లో ధాన్యం పంట 25 రోజులకు కోత దశకు చేరుకుందన్నారు. పొలాలలో నీరు నిల్వ లేకుండా దిగువ ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.తుఫాను హెచ్చరికతో 258 గ్రామాల్లో పోలీసు బృందాలను నియమించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.ఎస్డీఆర్ఎఫ్,ఎన్డీ ఆర్ఎఫ్ బృందాలతో కలిసి పనిచేసేలా ప్రణాళికలురూపొందించుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్,అడిషనల్ ఎస్పీ పి.మహేష్,డిఆర్ఓ వెంకటరమణ,ఆయాశాఖల జిల్లా అదికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసరం తప్పితే బయటకు రావొద్దు: 'వేగేశన'



బాపట్ల,డిసెంబర్4,ప్రభాతవార్త : మాంచింగ్ తుఫాను కారణంగా రానున్న రెండు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు.స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాంచింగ్ తుఫాను తీరానికి చేరువ అవుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరమైతే తప్ప ఎవ్వరూ బయటకు రాకూడదన్నారు. మత్స్యకారులు ఎవ్వరూ చేపల వేటకు వెల్లకూడదన్నారు.ఫోన్లు ఎప్పటికప్పుడు చార్జింగ్ పెట్టుకుని తుఫాను సమాచారాన్ని తెలుసు కోవాలన్నారు. తీరప్రాంతాల ప్రజలు అ ప్రమత్తంగా ఉండి అధికారులు సూచనలు పాటించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.

# టిడ్కో గృహాలకు నారా లోకేష్ సహకారంతో మంచినీటి సరఫరా

మంగళగిరి,డిసెంబర్ 4,ప్రభాతవార్త : నారా లోకేష్ సహకారంతో టిడ్కో గృహాలకు సరఫరా చేసే తాగునీరు ట్యాంకర్ల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు.మంగళగిరి టిడ్కో గృహ సముదాయానికి తాగునీరు అందక స్థానికులు నానా ఇబ్బందులు పడుతున్నారు.తాగునీటి సరఫరా ఎందుకు నిలిచిందో



కూడా సరైన సమాధానం అధికారుల వద్ద నుండి లేదు.ప్రజలు నీటికోసం అవస్థలు పడుతున్నారు.పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెంటనే స్పందించారు.ఉదయం నుండి జోరు వర్షంలో సైతం జలధార పేరుతో మంచినీటి ట్యాంకర్లను పంపించి తాగునీటిని సరఫరా చేయిస్తున్నారు.వాటర్ ట్యాంకర్లను పంపి తాగునీటిని సరఫరా చేయించిన నారా లోకేష్‌కు టిడ్కో గృహాల నివాసితులు ధన్యవాదాలు తెలిపారు.మంచినీటి పునరుద్ధరణ జరిగే వరకు ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందని మంగళగిరి పట్టణ పార్టీ అధ్యక్షులు దామర్ల రాజు తెలిపారు.

# వరి పొలాలను పరిశీలించిన ప్రత్యేకాధికారిణి

తెనాలి, డిసెంబర్ 4, ప్రభాత వార్త : అకాల రుతు పవనాల కారణంగా ఏర్పడిన అల్పపీడనం తుఫానుగా మారి రైతాంగాన్ని కలవర పెడుతున్న ప్రస్తుత తరుణంలో వరి కోతలు కోయని పొలాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండలంలోని బుర్రిపాలెం గ్రామ శివారు పొలాల్లో వ్యవసాయశాఖ తెనాలి నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ వనజ, మండల వ్యవసాయాధికారి జి.ప్రేమ్‌కుమార్‌లు పర్యటించారు.



పొలాలను పరిశీలించిన క్రమంలో స్పెషల్ ఆఫీసర్ వనజ మాట్లాడుతూ తుఫాన్ ముంపు ఉద్భృతి ఉన్నందున రైతులందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వరిపైరు 15వేల ఎకరాల్లో సాగు జరిగిందని, ఇందులో 2వేల ఎకరాలు మాత్రమే పొలాల్లో కోసి ఉన్నట్లు, మిగతాది కోయవలసి ఉందన్నారు. వ్యవసాయాధికారి జి.ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ పొలాల గట్ల వెంబడి గాడి తీసుకుని ఒకవేళ నీరు నిలిస్తే తీసేందుకు వీలుగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోసిన ధాన్యంను, పనలకు భద్రపరుస్తూ చూసుకోవాలని తెలిపారు. తహశీల్దార్ రవిబాబు మాట్లాడుతూ అల్పపీడనం కారణంగా రానున్న తుఫాన్ వల్ల పల్లపు ప్రాంతాల్లో ఉన్న వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిత్యావసర సరుకులు రేషన్ షాపు ద్వారా అందించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మోహన్, వాణి, హరీష్, దీప్తి, రైతులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



# 9న జాతీయ లోక్‌అదాలత్

బాపట్లరూరల్,,డిసెంబర్ 4,ప్రభాతవార్త : జాతీయ లోక్ అదాలత్ ను పురస్కరించుకుని ఈ నెల 9వ తేదిన బాపట్లజిల్లా కోర్టు అవరణలో జాతీయ లోక్ అధాలత్ జరుగుతుందని బాపట్ల మండల లీగల్ సర్వీసెస్ కమిటి చైర్మన్,6వ అదనపు జిల్లా కోర్టు జడ్జీ కె.పి బాలాజి తెలిపారు.స్దానిక జిల్లా కోర్టు అవరణలో ఆయన సోమవారం జాతీయ లోక్ అదాలత్ పై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 9వ తేదిన రెండవ శనివారం జరిగే జాతీయ లోక్ అధాలత్‌లో కక్షిదారులు



అన్ని రకాల కాంపౌండ్,క్రిమినల్ కేసులు,సివిల్ కేసులు,రెవిన్యూ కేసుల నుంచి సత్వర పరిష్కారం పోందవచ్చున్నారు.కక్షిదారులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జీ జి.వాణి,అడిషనల్ సీనియర్ జడ్జీ ఎం.పవన్‌కుమార్,అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జీజి.రుక్మిణి,బార్ అసోసియేషన్ అధ్యక్షులు భీమా లీలాకృష్ణ,న్యాయవాదులు,పోలీస్ అదికారులు,రెవిన్యూ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మోడీతోనే దేశాభివృద్ధి: భాజపా నేతలు

పొన్నూరు, డిసెంబరు 4,ప్రభాతవార్త: ప్రధానమంత్రి మోడి నేతృత్వంలోని భారతీయ జనతాపార్టీతోనే దేశాభివృద్ధి అని దేశ ప్రజానీకం నమ్ముతున్నారని అందుకే ఎన్నికల్లో బిజెపికి ప్రజలు అధికారాన్ని ఇస్తున్నారని బిజెపి నాయకులు పలువురు స్పష్టం చేశారు. స్థానిక బిజెపి కార్యాలయంలో సోమవారం విజయోత్సవ వేడుకలను నిర్వహించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో రాజస్థాన్,చత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో బిజెపి విజయకేతనం ఎగురవేడంతో పార్టీ శ్రేణుల్లో



జోష్ పెరిగింది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మళ్ళీ బిజెపి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ సాధిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి ఆనందార్హాతిరేకాలు పంచుకొన్నారు. ఈ కార్యక్రమంలో పరాశరం రంగవల్లి, కలపాల విజయలక్ష్మీ, కలపాల శ్రీనివాసరావు, మొగిలిపువ్వు సాంబశివరావు, గోవాడ వెంకటకృష్ణారావు, దానబోయిన శివయ్య, భట్టిప్రోలు రామకృష్ణ, వరికూటి సుధాకర్, పి.సతీష్, చిలకపాటి లక్ష్మణ్‌రామాచార్యులు, తదితరులున్నారు.

# జర్నలిస్టులకు అండగా ఉంటాం: నరేంద్ర

పొన్నూరు, డిసెంబరు 4,ప్రభాతవార్త: జర్నలిస్టులకు అండగా ఉండేందుకు తాను ఎప్పుడూ ముందుంటానని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన జర్నలిస్ట్ యూనియన్ నాయకులు సోమవారం మాజీ ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌ను మర్యాదపూర్వకంగా



కలిశారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ జర్నలిస్ట్‌ల అసోసియేషన్ సంక్షేమ నిధికి ఆర్థికపరమైన సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. పాడిరైతులతో పాటు జర్నలిస్టులకు కూడా డివిసి వైద్యశాల సేవలను అందజేస్తామన్నారు.జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత వైద్య సేవలు అందిస్తామన్నారు. డివిసి హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ ధూళిపాళ్ళ జ్యోతిర్మయి మాట్లాడుతూ జర్నలిస్టులను, వారి కుటుంబాలను ఆదుకొనేందుకు తాము ఎప్పుడూ ముందుంటామన్నారు. నరేంద్రకుమార్ నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

# గ్రేస్ ఫౌండేషన్ ఆర్థికసాయం

కొల్లూరు, డిసెంబర్ 4, ప్రభాత వార్త : వేమూరు మండలంలోని బలిజేపల్లి గ్రామంలో సోమవారం కనపర్తి ఏలియా మరణించిన కారణంగా ఆ కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి షాలెంరాజు రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు ఎలిచెర్ల శోభన్‌బాబు, పులివర్తి మేరీస్‌బాబు, పచ్చిగల్ల అనిల్, ఎలిచర్ల సురేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ



కొల్లూరు, డిసెంబర్ 4, ప్రభాత వార్త : మండలంలోని రావికంపాడు గ్రామంలో సోమవారం సచివాలయంలో సంక్షేమ పథకాల ప్రదర్శన బోర్డు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఐ.సత్యనారాయణరావు, వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, అంబటి కిరణ్‌బాబు, ఐల సుబ్బారావు, గుమ్మడి నాగేశ్వరరావు, ఇఓపిఆర్‌డి రవిబాబు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలపై ఎంపిపి నాంచారమ్మ సమీక్ష

కొల్లూరు, డిసెంబర్ 4, ప్రభాత వార్త : మండల కేంద్రమైన కొల్లూరులోని మండల పరిషత్ హాల్లో సోమవారం మండల పరిషత్ అధ్యక్షురాలు కమ్మెల నాంచారమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఐ.సత్యనారాయణరావు, తహశీల్దార్ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ



మురాల రాంబాబు, కమ్మెల సాంబశివరావు, మండల పరిధిలోని ఎంపీటీసీలు, సభ్యులు, గ్రామ సర్పంచ్‌లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఇరుముడి కార్యక్రమం

పొన్నూరు, డిసెంబరు 4,ప్రభాతవార్త: మండల కేంద్రమైన చేబ్రోలులో పురుషోత్తపట్నం గోకుల్ కృష్ణ స్వగృహంలో జరిగిన అయ్యప్పస్వామి పూజా కార్యక్రమంలో ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ పాల్గొన్నారు. గోకుల్ కృష్ణ అయ్యప్పస్వామి దీక్ష పూర్తయిన తర్వాత శబరిమల యాత్రకు బయలుదేరే సందర్భంలో గ్రామంలోని గ్రామ దేవత శ్రీరావులమ్మ తల్లి దేవాలయంలో ఇరుముడి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన రావి వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానసిక ప్రశాంతతకు కొంత సమయాన్ని ఆధ్యాత్మికతకు కేటాయించాలన్నారు.



అయ్యప్పస్వామి మాల ధరించిన స్వాములు వారు నిర్ధేశించుకొన్న దీక్షా కాలంలో చాలా కఠరో దీక్ష చేస్తారని, దీని ద్వారా మానవుల్లో చాలా మార్పు వస్తుందన్నారు. ఇలాంటి కార్యక్రమంలో తాను కూడా పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. గోకుల కృష్ణ శబరిమల యాత్ర విజయవంతంగా పూర్తి చేసుకొని రావాలని, ఆ అయ్యప్పస్వామి కరుణాకాటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుతున్నట్లు చెప్పారు. రావి వెంకటరమణ అభిమానులు, బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 'జాగ్రత్తలతో నష్ట నివారణా చర్యలు'

పొన్నూరు, డిసెంబరు 4,ప్రభాతవార్త: మిచాంగ్ తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు రైతులు తగు జాగ్రత్తలు పాటిస్తే పంట నష్టాన్ని కొంత వరకు తగ్గించుకోవచ్చని వ్యవసాయ సహాయ సంచాలకురాలు వి.రామకోటేశ్వరి తెలిపారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం పర్యటించిన ఆమె రైతులతో మాట్లాడారు. పలు సూచనలు చేశారు. వర్షాలు కురిసే సమయంలో వరి పంటను కోయడాన్ని పూర్తిగా నివారించాలన్నారు. నిలిచిన నీరు బయటకు వెళ్ళే విధంగా చూసుకోవాలన్నారు. పొట్ట దశలో ఉన్న వరిపైరు 2,3రోజుల కంటే ఎక్కువ కాలం నీటిలో మునిగి ఉంటే తాలు



గింజలు ఏర్పడతాయని, ధాన్యం కూడా రంగు మారుతుందని, ధాన్యం రంగు మారకుండా ఉండటానికి కార్బెండిమ్ ఒక గ్రాము లీటరు నీటితోపిచికారి చేయాలన్నారు. బిపిటి5204రకం నిటిలో మునిగితే మొలకత్తే అవకాశం ఉన్నందున గింజ మొలకెత్తకుండా నివారించడానికి ఐదుశాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేయాలన్నారు. వరి పంట కోసి పనలు చేలో ఉన్నట్లయితే తక్షణమే పనలను కట్టలు కట్టి గూడు/కుప్పలు వేసి వర్షానికి తడవకుండా చూడాలన్నారు. నూర్పిడి ధాన్యం తడిస్తే 2-3రోజులు ఎండలో ఆరనివ్వాలని, లేకపోతే ధాన్యం మొలకెత్తడమే కాకుండా రంగు మారుతాయన్నారు. ఎండబెట్టేందుకు అవకాశం లేని పరిస్థితిల్లో మొలకెత్తకుండా నష్టాన్ని నివారించడానికి ఒక క్వింటాల్ ధాన్యానికి ఒక కిలో ఉప్పు, 20కిలోల పొడి పొట్టు కలపాలన్నారు. ఈ విధంగా పలు సూచనలతో రైతుల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య ఉన్నారు.

# పేదలకు ఆహార పొట్లాల పంపిణీ



పొన్నూరు, డిసెంబరు 4,ప్రభాత వార్త: తుఫాను కారణంగా కురుస్తున్న వర్షాలకు, ఈదురు గాలులకు ఆహారం దొరకడం కష్టంగా మారింది. ఈ విషయాన్ని తెలుసుకొన్న పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుమలశెట్టి ఉమాశంకర్ ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. రైల్వేస్టేషన్, బస్టాండ్, వివిధ కూడలల్లో ఆకలితో అలమటిస్తున్న పేదలకు ఆహార పొట్లాలను అందజేసి వారి ఆకలి తీర్చారు. పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఉమాశంకర్ మాట్లాడుతూ తుఫాను కారణంగా చాలా మంది యాచకులు ఆహారం దొరకక ఇబ్బందులు పడుతున్నారని, వారికి ఆహార పొట్లాలను అందించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. తనను సంప్రదించినా సంయుక్తంగా పేదల ఆకలిని తీర్చవచ్చని సూచించారు.

# కాంగ్రెస్ సీనియర్ నేత జక్కా మృతి: పలువురు ఘననివాళి



పొన్నూరు, డిసెంబరు 4,ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, నియోజకవర్గ సమన్వయకర్త, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కా శ్రీనివాసరావు(56) సోమవారం తెల్లవారు జామున అకాల మరణం చెందారు. జక్కా శ్రీనివాసరావు అన్ని పార్టీల నాయకులతో సత్స సంబంధాలు కలిగి ఉండడం, అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొనుండడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకే కాకుండా మిగతా పార్టీల నాయకులకు, కార్యకర్తలకు కూడా అన్నలాగా పిలుచుకునే స్వతంత్ర్యం కలిగిన నాయకుడు. కాంగ్రెస్ పార్టీ అన్నా, సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలన్నా మరింత అభిమానం. కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న అభిమానంతో, దేశంలో ఇందిరమ్మ రాజ్యం రావాలనే ఆకాంక్షలతో రాహుల్‌గాంధీ ఇటీవల నిర్వహించిన జోడా యాత్రలో కూడా పాల్గొన్నారు. కర్ణాటకలో జరిగిన ఎన్నికల్లో కూడా జక్కా పాల్గొని ఆ పార్టీ అభ్యర్థుల గెలుపుకు తన వంతు కృషి చేశారు. నిన్న కాక మొన్న జరిగిన తెలంగాణా ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు విశేషంగా కృషి చేశారు. తెలంగాణాలోనే మకాం వేసి ఏపి నుంచి వెళ్ళి తెలంగాణాల్లో నివశిస్తున్నవారి ఇళ్ళకు వెళ్ళికాంగ్రెస్ పార్టీకి ఓటెయ్యాలని, కాంగ్రెస్‌ను గెలిపించాలని ప్రచారం చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది, ఆ సంబరాన్ని చూసేందుకు జక్కా లేకపోవడం దురదృష్టకరమని పలువురు చెప్తున్నారు. రాహుల్ నేతృత్వంలో తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని పలువు రుతో చెప్పినట్లు నాయకులు చెప్తున్నారు. పార్టీలు వేరైనప్పటికీ జక్కా శ్రీనివాసరావు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళనరేంద్రకుమార్‌కు మంచి సన్నిహిత సంబంధాలున్నాయి. వ్యాయామ ఉపాధ్యాయుడిగా చేస్తూ రాజకీయాలపై మక్కువతో ఆ ఉద్యోగాన్ని వదిలేసి పూర్తిస్థాయి రాజకీయ నాయకుడిగా ఎదిగారు. కాంగ్రెస్ పార్టీలో సర్పంచి స్థాయి నుంచి ఎదిగిన జక్కా 2019ఎన్నికల్లో పొన్నూరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే పదవికి పోటీ చేసి ఓటమి చెందారు. జక్కా సేవలను మెచ్చిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సుమారు ఒక నెల రోజుల క్రితం జక్కాను రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా ఎంపిక చేసింది. దీంతో జక్కా మరింత ఉత్సాహంగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని ముందుకు సాగారు. జక్కా మృతి వార్త తెలుసుకొన్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ, వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు జక్కా భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ ఫోన్‌లో కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. జక్కా అంతిమయాత్రలో కాంగ్రెస్, టిడిపి, వైకాపా, బిజెపి నాయకులు, కార్యకర్తలు, పలు స్వచ్ఛంద సంస్థలు, జక్కా క్లాస్‌మేట్లు, సమకాలికులు హాజరై చివరిసారిగా కన్నీటి వీడ్కోలు పలికారు.







# హృతిక్‌రోషన్ 'ఫైటర్' క్యారెక్టర్ ఫస్ట్‌లుక్

బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్‌రోషన్ హీరోగా దీపికా పదుకొనే హీరోయిన్‌గా నటించిన తాజా చిత్రం ఫైటర్.. యువ ప్రతిభావంతుడైన దర్శకుడు సిద్దార్థ్ ఆనంద్ తెరకెక్కిస్తునానన్నరు. ఏరియల్ యాక్షన్ డ్రామా మూవీగా రూపొందుతోంది.. ప్రారంభం నుంచి



అందరిలోనూ భారీ అంచనాలను రేకెత్తించింది. ఈ చిత్రాన్ని వయాకామ్ 18 స్టూడియోస్ , మార్ ఫ్లిక్స్ పిక్చర్స్ సంస్థలపై మమతా ఆనంద్, రామన్ చిబ్ , లంకు పాండే భారీఎత్తున నిర్మిస్తున్నారు.. విషయం ఏంటంటే.. సోమవారం నేషనల్ నేవిడే సందర్భంగా ఈ మూవీలో ప్యా టీ అనే పాత్ర పోషిస్తున్న హీరో హృతిక్ రోషన్ ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేశారు.. విశాల్ శేఖర్ సంగీతం అందిస్తున్నారు. ఈమూవీలో అనిల్‌కపూర్, అక్షయ్ ఒబెరాయ్, సంజీదా షేక్ కీలకపాత్రల్లో కన్పించనున్నారు. ఈచిత్రం వచ్చేఏడాది జనవరి 25న భారీస్థాయిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# చాముండేశ్వరిని దర్శించుకున్న చెర్రీ



గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ తాజాగా శంకర్ దర్శకత్వంలో 'గేమ్ చేంజర్ ' చిత్రంలో నటి స్తున్నారు. ఈమూవీకి సంబంధించిన షూటింగ్ తాజాగా మైసూర్‌లో ప్రాంతంలో జరుగుతోంది. రామ్‌చరణ్ తాజాగా మైసూరులోని చాముండేశ్వరి ఆలయాన్ని సందర్శిం చారు.. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.. కాగా పొలిటికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా గేమ్ చేంజర్ మూవీ రూపొందుతోంది. ఈ చిత్రంలో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తోంది.. ప్రము ఖ నిర్మాత దిల్‌రాజు ఈచినరతాన్ని భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు. సంగీత సంచలనం థమన్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రంపై ఇప్పటికే అభిమానులు, ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే.

# భారీ మూవీ 'యష్ 19'కు సర్వం సిద్ధం

కేజీఎఫ్1, కేజీఎఫ్2 చిత్రాలతో బాక్సాపీసు వద్ద సెన్సేషన్ క్రియేట్ చేసిన రాకింగ్ స్టార్ యష్... పాన్‌ఇండియా స్టార్‌గా అవతరించారు. సినిమా సక్సెస్‌లో నటనకే పరిమితం కాకుండా గొప్ప చిత్రాన్ని రూపొందించంలో బహుమఖ ప్రతిభతో సినిమాను సక్సెస్ చేయించటం యష్ ఇన్‌వాల్వ్‌మెంట్ గురించి తెలిసిందే.. కేజీఎఫ్ చాప్టర్ 2 బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత యష్ తదుపరిమూవీ కోసం ఏడాదిపాటు సైలెంట్‌గా వెయిట్ చేశారు.ఇపుడు తదుపరి చిత్రం



ఎలా ఉంటుందో అని అందరిలోనూ ఆసక్తి పెరిగిన నేపథ్యంలో తనపై నమ్మకంతో ఎదురు చూస్తున్న కోట్లాది మంది అభిమానుల కోసం బెస్ట్‌అవుట్‌పుట్ ఇవ్వాలని డిసైడ్ అయ్యారు.. ఎట్టకేలకు తన తదుపరి ప్రాజెక్టుకు సంబంధించిన బిగ్ అనౌన్స్‌మెంట్ ఇవ్వటానికి సిద్ధమయ్యారు.. ఈ విషయం తెలియగానే ఆయన అభిమానుల్లో సంతోషం నెలకొంది.. యష్ 19 అనే వర్కింగ్ టైటిల్‌తో యష్ తన తదుపరి చిత్రానికి సంబంధించిన అధికారక ప్రకటన ముహూర్తాన్ని కరారు చేశారు. యష్ నిర్మాణ సంస్థ కెవిఎన్ ప్రొడక్షన్‌తో కలిసి సోషల్‌మీడియా వేదికగా యష్ 19 టైటిల్‌ను డిసెంబర్ 8న ఉదయం 9.55 గంటలకు ప్రకటించనున్నారు.. భారీ యాక్షన్ థ్రిల్లర్‌తో సెన్సేషన్ క్రియేట్ చేసిన యష్ తదుపరి సినిమాను ఎలా చేయాలనే దానిపై ఆలోచించి అందరికీ నచ్చేలా అన్ని ఎలిమెంట్స్ ఉన్న కథాంశంతో ముందుకు రావటానికి ఆయన సిద్ధమయ్యారు. తన సోషల్‌మీడియా డీపీని లోడింగ్ అంటూ మార్చుకోవటం విశేషం.. రాకింగ్ తన ప్రొఫైల్ పిక్చర్‌నుకూడ చాలా మార్చటం సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యింది.. ఇపుడు యష్ 19 అంటూ నెంబర్ వన్ స్థానంలో ట్రెండింగ్ అవుతోంది..

# చిలకా ప్రొడక్షన్స్ నిర్మాణ రంగంలోకి...

వరల్డ్ యానిమేషన్ రంగంలో తనదైనగుర్తింపు పొందిన గ్రీన్ గోల్డ్ గ్రూప్ ఇపుడు చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్ పేరుతో ఈ సంస్థ చిత్ర నిర్మాణ రంగంలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ బ్యానర్ లోగోను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ఆవిష్కరించారు. యానిమేషన్ రంగంలో రెండు దశాబ్దాలకుపైగా రాణిస్తూ గుర్తింపు తెచ్చుకుంది.. ఈ సంస్థ 2010 నుంచి వారి




వ్యాపార రంగాన్ని మరింత విస్తరించింది.. 2021లో గ్రీన్ గోల్డ్‌ను స్థాపించి గాడ్‌ఫాదర్, దసరా, బంగార్రాజు, చార్లి వంటి చిత్రాలకు వర్క్‌చేసి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా నిర్మాత రాజీవ్ చిలకా మాట్లాడారు.. లయన్ కింగ్ సినిమా చూసి ఇలాంటి సినిమాను ఇండియాలో ఎందుకు తీయకూడదు అన్పించిందన్నారు. వరల్డ్ డిస్నీ నాకు ఎపుడూ ఓ ఇన్‌స్పిరేషన్ అనాననరు. యానిమేషన్ రంగంలోకి అడుగుపెట్టినపుడు చాలా ఇబ్బందులుండేవని, వాటిని అధిగమిస్తూ సిన్సియర్‌గా కష్టపడుతూ వచ్చామన్నారు.. కార్యక్రమంలో శ్రీనివాస్ చిలకా, నిర్మాత శరత్ మరార్‌పాల్గొన్నారు. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ, ఇలాంటి కొత్త ప్రయోగం చేసే వారికి, బ్యానర్లను పరిచయం చేయటం ఆనందంగాఉందన్నారు.. ఈప్రొడక్షన్స్ మంచిచిత్రాలను సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు.

# నేను గ్రీన్ లైట్... మీరంతా.. షేకై పోవాలి..



ముంబై భామ దక్షా నగర్కార్.. 'హోరా హోరి' మూవీ తో ఎంట్రీ ఇచ్చింది.. తొలి సినిమాతోనే అందరినీ ఆకట్టుకుంది.. ఆ తర్వాత హుషారు సినిమా సక్సెస్ అందుకుంది. వెంటనే జాంబీ రెడ్డి వంటిమూవీతోమరో సక్సెస్‌తో టాలీవుడ్‌లో మంచి నటిగా గుర్తింపు పొందింది. అంతే కాదు రవితేజ 'రావణాసుర', బంగార్రాజు మూవీస్‌తో తెలుగు ప్రేక్షకులను మెప్పించి వారికి చేరువైంది.. మాస్ ఆడియెన్స్‌లోఅమ్మడు క్రేజీ బ్యూటీ ముద్ర వేసుకుంది.సోషల్‌మీడియాలో యాక్టివ్‌గానే ఉంటోంది.కొత్త ఫొటో షూట్లతో తన అభిమానులకు అందాల విందు వడ్డిస్తూనే ఉ ంది.తాజాగా చీరకట్టు అందంలో తళుక్కున మెరిసి కుర్రకారుకు కిక్కిచ్చేలా ఫోజులిచ్చింది.ప్యారెట్ గ్రీన్ చీరలో అందాల విందును వడ్డించేలా ఉన్న ఫొటోలకు ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. అందమైన ఫొటోతోపాటు 'నేను గ్రీన్ లైట్.. మీరంతా షేకైపోవాలి.. ' అంటూ క్యాప్షన్ పెట్టింది.

# అది కాస్త .. సవాల్‌గా అన్పించింది.

నాచురల్ స్టార్ నాని తాజా చిత్రం 'హాయ్ నాన్న'.. వైర ఎంటర్‌టైన్‌మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్‌గా రూపొందింది.. ఈచిత్రంతో శౌర్యున్ దర్శకుడిగా పరిచయం అవుతునాననరు. ఇందులో మృణాల్ ఠాకూర్ హీరోయిన్.. శ్రుతిహాసన్ కీలకపాత్రలో నటించారు.. ఈచిత్రాన్ని చెరుకూరి మోహన్, డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల నిర్మిస్తునాననరు. ఈచిత్రం డిసెంబర్7న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈనేపథ్యంలో హీరోయిన్ మృణాల్ ఠాకూర్ మీడియాతో మాట్లాడారు..

**'సీతారామం' తర్వాత మీపై చాలా అంచనాలు ఏర్పాడ్డాయి.. ఈసినిమా చేయటానికి స్ఫూర్తి ఏంటి?**

సీతారామం తర్వాత ప్రేక్షకులు ఇంకా వైవిధ్యమైన పాత్రల్లో చూడాలనుకుంటున్నారు.. కచ్చితంగా వారందరినీ అలరించాలి..అందుకే నా మనసుకు దగ్గరైన పాత్రలు ,సినిమాలుచేయటంపై దృష్టిపెట్టాను.. సీతారామం తర్వాత ప్రేక్షకుల్లో కచ్చితంగా అంచనాలు ఉంటాయి.. హాయ్ నాన్న చేయటానికి ప్రధాన కారణం కథ.హాయ్ నాన్న చాలా అద్భుతమైన కథ.. తెరపై విరాజ్, యష్ట ప్రయాణాన్ని చూసిన ప్రేక్షకులు కచ్చితంగా వారితో ప్రేమలో పడిపోతారు.

**మీ పాత్రలో ఉండే వైవిధ్యం ఏంటి?**

సీతారామం, హాయ్ నాన్న దేనికవే ప్రత్యేకమైన చిత్రాలు. సీతారామం 60,70ల్లో జరిగే కథ,, హాయ్ నాన్న నేటితరాన్ని ప్రతిబింభించేలా ఉంటుంది. ఇందులోనా పాత్ర కూడ న్యూఏజ్



అమ్మాయిగా ఉంటుంది. నాపాత్రలో అన్ని ఎమోషన్స్ ఉంటాయి.. యష్ట పాత్రలో చాలా లేయర్స్ ఉంటాయి.. హాయ్ నాన్న హ్యూమన్‌రిలేషన్స్ ఎమోషన్స్‌ను అద్భుతంగా ప్రజెంట్ చేస్తుంది.. అద్భుతమైన కథ, ఒక్క మాటలోచెప్పాలంటే డివైన్ చిత్రీకరణ చేస్తున్నపుడు అదే భావనతో నటించాను..

**ఫాదర్ నేపథ్యంలో ఉండే కథ కదా.. మీఫాదర్‌తో మీకు ఉన్న అనుబంధం గురించి చెప్పండి?**

నాన్న గురించి ఎంత చెప్పినా తక్కువే.. నా బిగ్గెస్ట్ ఇన్‌స్పిరేషన్ నాన్న.. ఈ రోజు నేను ఇలా ఉండ టానికి కారణం మా నాన్న.. ఎన్ని సమస్యలు ఉన్నా హాయిగా నవ్వుతూ జీవితాన్ని గడపాలని నేర్పించారు.. మంచి విషయాలు జరగటానికి సమయం పడుతుందని, జీవితంలో ఓర్పుతో ఉండాలని చెబు తుంటారు.. నాన్న నా జీవితానికి మూలస్థంభం.

**హీరో నానితో నటించటం ఎలా అన్పించింది?**

నానిచాలా సపోర్టివ్ , నటించేటపుడు చాలా విలువైన సలహాలు, సూచనలు ఇచ్చేవారు. ఆయన వండర్‌ఫుల్ కోస్టార్.. ఆయనతోనటిస్తుంటే పెర్ఫామెన్స్ మరింత ఎలివేట్ అవుతుంది. నానిగారితో వర్క్ చేయటం మంచి అనుభూతి..ఇందులో చాలా అద్భుతమైన పెర్ఫామెన్స్ ఉంటుంది.. మీరంతా తెరపైచూసి ఎంజాయ్ చేయాలని ఎదురుచూస్తున్నాను.

**హాయ్ నాన్న.. పై చాలా నమ్మకంగా కన్పిస్తున్నారు.. కారణం?**

నమ్మకం ఉంది..దీంతోపాటు నిజాయితీ ఉంది... చాలా నిజాయితీగా పనిచేశాం.. ఒక ఆరిస్టుగా ఎలాంటి సినిమా చేస్తున్నామో మన మనసుకి తెలిసిపోతుంది. కథని పాత్రలను బలంగా నమ్మి అంతే నిజాయితీతోచేసిన సినిమా ఇది.. నేనేకాదు,, నానిగారు, శౌర్యున్ మా డిఒపి పాను, సంగీత దర్శకుడు టీం అంతా నిజాయితీగా పనిచేసినవాళ్లే.. నానిగారు ఎంత హంబుల్‌గా ఉంటారో మనం దరికీ తెలిసిందే.

**హాయ్ నాన్నలో సవాల్‌గా అన్పించిన సన్నివేశం ఏంటి?**

హాయ్ నాన్నలో పాట పాడటం కాస్త ఛాలెంజ్‌గా అన్పించింది.. ఇందులో అమ్మాడి పాటలో పర్ఫెక్ట్‌గా లిప్ సింక్ చేయాలి.. నేను ప్రొఫెషనల్ సింగర్‌ను కాదు.. ప్రతి పదాన్ని ట్యూన్‌కి తగట్టు లిప్ సింక్ చేయాలి.. అది కాస్త సవాల్‌గా అన్పించింది.

**దర్శకుడు శౌర్యున్‌తో వర్క్ చేయటం ?**

శౌర్యున్ గారితో వర్క్‌చేయటం వండర్‌ఫుల్ ఎక్స్‌పీరియన్స్,. కొత్త దర్శకుడితో పనిచేస్తున్నామనే భావన రాలేదు.. తన విజన్, అప్రోచ్ చాలా క్లారిటీగా ఉంటాయి. తన క్రియేట్ చేసిన మ్యాజిక్ డిసెంబర్ 7న ప్రేక్షకులు చూస్తారు. విజువల్ ఎమోషనల్ ట్రీట్.. తన దర్శకత్వంలోమళ్లీ నటించాలని ఉంది.

**వైర ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ హౌస్‌లో వర్క్‌చేయటం?**

వండర్‌ఫుల్ ప్రొడక్షన్ హౌస్.. మోహన్‌గారు, విజయేందర్‌రెడ్డి గారు ప్యాషనేట్ ప్రొడ్యూసర్లు.. గోవా, ఊటీ, ముంబై, హైదరాబాద్ ఇలా చాలా అద్భుతమైన లొకేషన్స్‌లో షూట్ జరిగింది.. ఎక్కడా రాజీపడకుండా సినిమాకు కావాల్సిన ప్రతిదీ సమకూర్చారు.. మరిన్నిచిత్రాలు చేయాలని ఉంది.

**తదుపరి ప్రాజెక్టుల గురించి చెప్పండి?**

ఫ్యామిలీ స్టార్ సినిమాచేస్తున్నాను.. అలాగే హిందీ సినిమాల షూటింగ్ జరగుతోంది.. తెలుగులో కొన్ని కథలువింటున్నాను..మంచికథ రావటానికి సమయం పడుతుంది..

# నిర్మాత సుధాకర్ కన్నుమూత



తెలుగుసినీ నిర్మాత ,కెమెరామెన్ మన్నం సుధాకర్ (62) సోమవారం మృతిచెందారు..కొద్దిరోజుల క్రితం ఆయన చెన్నైలోని తన ఇంట్లో కాలుజారి కిందపడ్డారు.. అప్పటి నుంచిఆయన చికిత్స తీసుకుంటూ పరిస్థితి విషమించి కన్నుమూశారు. సుధాకర్ స్వస్థలం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం కారుమంచి గ్రామం. తెలుగులో ఆయన 'నా మనసిస్తారా', 'వాలి','సేవకుడు', 'తారకరాముడు', 'ఆక్రోశం' వంటి సినిమాలను నిర్మించారు. సుధాకర్ మృతిపట్ల పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు.

# మార్చిలో 'వార్ 2' స్టార్ట్...

ఎన్టీఆర్ ఇపుడు బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నారు. స్టార్ హీరో హృతిక్ రోషన్‌తో కలిసి వార్ 2 అనే సినిమాలో ఆయన నటించబోతున్నట్టు అధికారిక ప్రకటన వచ్చింది.. ఇదిలా ఉండగా ఏడాది క్రితం నుంచి ఈప్రాజెక్టుపై చర్చ జరుగుతూనే ఉంది. ప్రస్తుతం 'దేవర' షూటింగ్‌లో ఉన్న ఎన్టీఆర్ ఈ ప్రాజెక్టును డిసెంబర్‌లో ముగించేసి, వెంటనే అదే నెలలోనే వార్2 షూటింగ్‌లో జాయిన్ కావాల్సి ఉంది.. అయితే దేవర ఆలస్యం అవ్వటంతో వార్2 వర్క్ ఆలస్యంగా వర్క్ జరుగుతూ వచ్చింది. ఇపుడు దీని కోసం కొత్త ముహూర్తం నిర్ణయించినట్టు తెలిసింది. విశ్వసనీయ సమాచారం



మేరకు 2024 మార్చి నెలలోవార్ 2 సినిమా షూటింగ్‌లో యంగ్ టైగర్ పాల్గొనున్నారని తెలిసింది.. మొదటి షెడ్యూల్‌లోనే యాక్షన్ ఎపిసోడ్స్ చిత్రీకరణ ఉంటుందని సమాచారం.. ఆపై మేనెలలో వార్2 షూటింగ్‌లోఆయన పాల్గొంటారని తెలిసింది.. కథ విషయానికొస్తే ఇద్దరు స్నేహితుల మధ్యలో విభేదాలురావటంతో కొట్టుకోవటం, మళ్లీ మంచి కోసం ఏకం అవుతారని తెలిసింది.. హృతిక్, ఎన్టీఆర్ కాంబినేషన్‌లో యాక్షన్ సన్నివేశాలను హాలీవుడ్ స్టంట్స్ కొరియోగ్రాఫర్‌తో డిజైన్ చేయించబోతున్నట్టు సమాచారం.

# నాగార్జున 'నా సామిరంగ' నుంచి వరలక్ష్మిగా ఆషికా రంగనాథ్

తన దశాబ్దాల కెరీర్‌లో ఎందరో ప్రతిభావంతులైన దర్శకులను కింగ్‌నాగార్జున పరిచయంచేశారు. ఇపుడు తన తాజాచిత్రం నా సామిరంగ..తో మరో నూతన దర్శకుడు విజయ్ బిన్నీకి అవకాశం ఇచ్చారు. ఈసినిమాలో ఆషికా రంగనాథ్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సోమవారం మేకర్స్ ఆమె ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. పోస్టర్ ద్వారా 'వరలక్ష్మి'గా పరిచయమైన ఆషికా రంగనాథ్ సాంప్రదాయ దుస్తుల్లో ఆభరణాలతో ఆకర్షణీయంగా ఉంది.. ఆషికా అద్దం ముందు నిల్చొని బీడీ తాగుతూ బయటి నుంచి తనను గమనిస్తున్న నాగార్జునను అనుకరిస్తున్నట్టు మేకర్స్‌న ఒక గ్లింప్స్‌ను కూడ విడుదల చేశారు.. ఇందులో దూరం నుంచి ఒకరినొకరు మెచ్చుకుంటూ కన్పించటం చాలా డిలైట్



ఫుల్‌గా ఉంది.. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. నాగార్జున మ్యాసీగా కన్పించగా, అషికా రంగనాధన హాఫ్ శారీలో అచ్చ తెలుగు అమ్మాయి లుక్‌లో ఆకట్టుకుంది.. ఈ సినిమా ఫస్ట్ సింగిల్‌ను త్వరలో విడుదలచేస్తామని మేకర్స్ తెలిపారు. ఆస్కార్ విజేత చంద్రబోస్ లిరిక్స్ అందిస్తున్నారు. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రాన్ని టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పతాకంపై నిర్మాత శ్రీనివాస చిట్లూరి మ్యాసివ్ బడ్జెట్‌తో భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. పవన్‌కుమార్ ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.. ఈసినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది.ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకున్నాయి.. బ్లాక్‌బస్టర్ రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ ఈచిత్రానికి కథ, మాటలు అందంచారు. 'నా సామిరంగ' 2024 సంక్రాంతి కానుకగా గ్రాండ్‌గా విడుదల కానుంది..

# 'హరోం హర' పెద్ద విజయం సాధిస్తుంది: సుధీర్‌బాబు

హీరో సుధీర్‌బాబు పాన్‌ఇండియా చిత్రం హరోం హర.. సెహరిఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో ఎస్ఎస్‌సి బ్యానర్‌పై సుమంత్ జి.నాయుడు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో మాళవిక శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఇటీవలే తెలుగు, మలయాళం, హిందీ, తమిళ, కన్నడ భాషల్లో విడుదలైన



హరోం హర టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.ఈ నేపథ్యంలో యూనిట్ టీజర్ సక్సెస్ సెలబ్రేషన్స్‌ను నిర్వహించింది. సుధీర్‌బాబు మాట్లాడుతూ, నా జీవితంలో నేను ఏంసాధించినా అది సూపర్ స్టార్ కృష్ణగారి గిఫ్ట్ అని, ఆయన ఆశీస్సులు నాకు ఎపుడూ ఉంటాయని నమ్ముతున్నానని అనాననరు. మా ట్రైలర్ లాంచ్ చేసిన ప్రభాస్, మమ్ముట్టి, టైగర్ ష్రాఫ్, విజయ్ సేతుపతి, కిచ్చా సుదీప్ గార్లకు ధన్యవాదాలు అన్నారు. టీజర్‌కు మంచి రివ్యూలు వచ్చాయని తెలిపారు.. ముందుగా నిర్మాత సుమంత్‌గారికి థాంక్స్ చెప్పాలన్నారు. సాగర్ ఈ కథ చెప్పినపుడు చాలా బాగా నచ్చిందన్నారు. పరిశ్రమకు ఇలాంటి మంచి నిర్మాతలు కావాలని అందరి సపోర్ట్ ఉండాలన్నారు.. ఈసినిమా విజయంతర్వాత మైత్రీ, సితార, వైజయంతీ లాంటి బ్యానర్స్‌లానే కథను నమ్మి ఎంతైనా పెట్టి నిర్మాణ సంస్థగా ఎస్ఎస్‌సి కూడ పరిశ్రమలోకి వచ్చినట్టేనని నమ్ముతున్నానని అన్నారు. సాగర్ తనను కొత్తగా ప్రజెంట్ చేశారన్నారు..టీజర్ అద్భుతంగా వచ్చిందన్నారు. ఈచిత్రంలో ఒక బలమైన పాత్ర పోషించానని, హరోం హర బాక్సా ఫీసు వద్ద పెద్ద విజయాన్ని సాధిస్తుందని తెలిపారు..నా కెరీర్‌లో గేమ్ ఛేంజర్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు జ్ఞానసాగర్ ద్వారక, నిర్మాత సుమంత్ జి.నాయుడు మాట్లాడారు.

# 'తికమకతాండ' మూవీ ట్రైలర్

ప్రముఖ దర్శకుడు విక్రమ్ కె.కమార్ చేతులమీదుగా 'తికమకతాండ' చిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు..కార్యక్రమంలో చిత్ర దర్శకుడు వెంకట్, హీరోలు హరికృష్ణ, రామకృష్ణ, హీరోయిన్లు యాని, రేఖ, నిరోష తదితరులు పాల్గొనానరు. ట్రైలర్ విడుదల అనంతరం విక్రమ్ కె.కుమార్ మాట్లాడారు.. మంచి విజయం సాధించాలని కోరుకుంటూ యూనిటకు బెస్ట్‌విషెస్ తెలిపారు.. ఈచిత్రాన్ని డిసెంబర్ 15న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. తిరుపతి సత్యం సమర్పిస్తున్న ఈచిత్రాన్ని టిఎస్ ఆర్ మూవీ మేకర్స్ పతాకంపై తిరు పతి శ్రీనివాసరావు నిర్మిస్తున్నారు.. సురేష్ బొబ్బిల్లి సంగీతం అందిస్తున్నారు.



# ముంచెత్తిన 'మిచౌంగ్' తుపాను



**చెన్నై, డిసెంబరు 4:** బంగాళా ఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుపాను తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాలను చుట్టుముట్టింది. భారీ వర్షాలు కురుస్తున్నాయి. తమిళనాడు ఉత్తరకోస్తాలోని చెన్నై, చెంగల్పట్టు, కాంచీపురం, నాగపట్టణం, కడలూరు, తిరువళ్లూరుజిల్లాలు ఈ తుపాను వర్షాలకు అతలాకుతలం అయ్యాయి. చెన్నై నగరంలోని అనేక లోతట్టుప్రాంతాలు వర్షపునీట మునిగిపోయాయి. నెల్లూరు మచిలీపట్టణం మధ్య మంగళవారం మధ్యాహ్నానికి తీరం దాటుంతుందన్న హెచ్చరికలతో కుంభవృష్టి వర్షాలు కురుస్తున్నాయి. మీనంబాక్కంలో 196 మిల్లీమీటర్లు, నుంగంబాక్కంలో 154.3 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదయింది.

భారీ వర్షాల కారణంగా విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు అన్నీ కూడా సోమవారం మూతపడ్డాయి. ప్రైవేటు కంపెనీలు కూడా తమతమ ఉద్యోగులను ఇంటి నుంచే పని విధానానికి అనుమతించాలని ప్రభుత్వం కోరింది. సుమారు ఐదు వేలకుపైగా సహాయ శిబిరాలను కోస్తాజిల్లాల్లో ఏర్పాటుచేసారు. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నప్పటికీ భారీ వర్షంతో పార్కింగ్‌చేసిన కార్లు కూడా వర్షపునీటిలో కొట్టుకునిపోవడం కనిపించింది. మిచౌంగ్ తుపాను సమసనయలను అధిగమించేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధం అయిందని, భద్రతాప్రమాణాలను ప్రజలు పాటించాలని ముఖ్యమంత్రి కోరారు.

## తమిళకోస్తాలో కుండపోత వర్షం

కేవలం అత్యవసరాలకు మినహాయించి ప్రజలు ఎవ్వరూ బయటకు రావద్దని కోరారు. వ్యాసర్పాడి, బేసిన్‌బ్రిడ్జిని భారీ వర్షాల కారణంగా రాకపోకలు నిలిపివేసారు. దీనివల్ల ఆరురైళ్లను రద్దుచేసారు. చెన్నై సెంట్రల్ రైల్వేస్టేషన్‌నుంచి కోయంబత్తూరు, మైసూరు పోయే రైళ్లకు విఘాతం కలిగింది. రద్దుచేసిన రైళ్లప్రయాణీకులకు పూర్తిమొత్తం రీఫండ్ చేస్తామన్నారు.

మొత్తం 14 సబ్ వేలను కూడా మూసి వేసారు. వీటిలో ఎక్కువ వర్షపునీరు నిలిచిపోవడమే కారణమని తేలింది. మొత్తం 12 దేశీయ రూట్ల విమానాలు నాలుగు అంతర్జాతీయ విమానాలు కూడా రద్దయ్యాయి. అలాగే బయటినుంచి వచ్చే ఆరు అంతర్జాతీయ విమానాలను బెంగళూరుకు బదలాయించారు. చెన్నై ఎయిర్‌పోర్టురన్‌వేను సోమవారం మూసివేస్తున్నట్లు ప్రకటించారు. ఎనిమిది ఎన్డీఆర్ఎఫ్, తొమ్మిది ఎస్డీఆర్ఎఫ్ బృందాలు తుపాను పీడిత విల్లుపురం, మైలాదుత్తురై, నాగపట్టణం, తిరువళ్లూరు, కడలూరు, చెంగల్‌పట్టు జిల్లాల్లో సహాయక కార్యక్రమాల్లో పాల్గొంటున్నాయి.

చెన్నై బయట ఉన్న చెంమరమబాక్కమ్ రిజర్వాయరునుంచి నీటిని డిశ్చార్జి చేస్తున్నారు. 1500 క్యూసెకులవరకూ విడుదలచేసారు. దీనివల్ల లోతట్టు ప్రాంతాల్లో వర్షపునీటిని కూడా బయటకు పంపించేందుకు వీలవుతుందని అంచనా.



## మణిపూర్‌లో మళ్లీ చెలరేగిన హింస

### 13 మంది మృతి

**ఇంఫాల్,డిసెంబరు 4 :** ఇరు జాతుల మధ్య వైరం కారణంగాఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి.కొద్ది రోజుల క్రితం శాంతి పునరుద్ధరణలో భాగంగా తిరుగుబాటు వర్గంతో రాష్ట్ర ప్రభుత్వాలు ఒప్పందం చేసుకున్నాయి.దీంతో ఘర్షణలు తగ్గుతాయని భావించారు.కాని సోమవారం తెంగ్నౌపాల్ జిల్లా సైబాల్ సమీపంలోని లీతు గ్రామంలో రెండు తెగలకు చెందిన జనం మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఒకరినొకరు కర్రలు, రాళ్లతోకొట్టుకున్నారు. తుపాకులతో కాల్చుకున్నారు. 13 మంది మృతి చెందారు. అయితే, ఈ ఘర్షణలో ప్రాణాలు కోల్పోయిన వారు లీతూ గ్రామానికి చెందిన వారు కాదని అధికారులు ప్రాథమిక విచారణలో తేలింది. వేరే ప్రాంతం నుంచి వచ్చి ఈ గ్రూపు గ్రామంలోని మరో తెగకు చెందిన గ్రూపుతోఘర్షణకు దిగిందని భద్రతాధికారులు చెప్తున్నారు. స్థానికులు కాకపోవడంతో మరణించిన 13 మంది ఎవరనేది ఇంకా గుర్తించలేదు. ఘటనపై కేసునమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. కాగా, ఈ ఏడాది మే 3న మణిపూర్‌లోని మైతీ, కుకీ తెగల మధ్య ఘర్షఘణలు చెలరేగాయి. ఈ ఘర్షణలు కొన్ని నెలలపాటు కొనసాగాయి.

ఈ హింసాత్మక ఘటనల్లో మొత్తం 182 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 50వేల మంది నివాసాలను కోల్పోయారు. ఈ ఘర్షణల కట్టడి కోసం ఆ రాష్ట్రంలో భారీగా బలగాలను మోహరించారు. ఇంటర్నెట్ సేవలపై కూడా నిషేధం విధించారు. ఇటీవలే పరిస్థితి అదుపులోకి రావడంతో ఇంటర్నెట్ సేవలను తిరిగి పునరుద్ధరించారు. ఇంతలోనే మళ్లీ తెగల నడుమ ఘర్షణలు చోటు చేసుకోవడం కలకలం రేపుతోంది.





## కొండచరియలు విరిగిపడి 47 మంది మృతి

**టాంజానియా,డిసెంబరు 4 :** కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షల కారణంగా తూర్పు ఆఫ్రికా అతులా కుతులమవుతోంది. ఉత్తర టాంజానియాలో కురిసిన వర్షానికి వరదలు సంభవించాయి. రాజధాని డోడోమాకు ఉత్తరాన 300 వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న కటేష్ పట్టణంలో మొన్నభారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా సంభవించిన వరదల ధాటికి కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో సుమారు 47మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 85 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. టాంజానియా అధ్యక్షురాలు సమియా సులుహు హస్సన్ ప్రస్తుతం దుబాయ్ పర్యటనలో ఉన్నారు. అక్కడ జరుగుతున్న కాప్ 28 పర్యావరణ సదస్సుకోసం ఆమె దుబాయ్ వెళ్లారు. ఇక దేశంలోని ప్రస్తుత పరిస్థితిని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలను కాపాడేందుకు తగినచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## చౌహాన్‌కు మేలుచేసిన 'లాడ్లీ బెహనా'



**భోపాల్, డిసెంబరు 4:** మధ్యప్రదేశ్ ఎన్నికల్లో ముచ్చటగా ఐదుసార్లు అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం ఈసారి శివరాజ్‌సింగ్ చౌహాన్ చేపట్టిన సంక్షేమకార్యక్రమాలేనని తెలుస్తోంది. ప్రత్యేకించి మహిళలకోసం ఏర్పాటుచేసిన లాడ్లీ బెహనా పథకం ఈ ఎన్నికల్లో చౌహాన్‌కు ఎంతో మేలుచేసింది. మహిళా ఓటుబ్యాంకు మొత్తం బిజెపికే పట్టంకట్టారు. లాడ్లీ బెహనా పథకంతో మహిళలు ఆర్థికంగా స్వతంత్రులుగా నిలదొక్కుకునేందుకు ఉపకరిస్తుంది. ఈపథకమే ఇపుడు బిజెపిగెలుపునకు మాస్టర్‌స్ట్రోక్‌గా పనిచేయడంతోపాటు ఐదోసారి సీఎంగా చౌహాన్ పగ్గాలుచేపట్టేందుకు దోహదంచేసింది. ముఖ్యమంత్రి లాడ్లీబెహనా పథకం ఈఏడాది మార్చినెలలోనే ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈపథకం కింద 23-60 ఏళ్లమధ్యఉన్న మహిళలు ప్రతినెల వారి బ్యాంకు ఖాతాలకు వెయ్యిరూపాయలు చొప్పున పొందుతారు. ఈ మొత్తంక్రమేపీ మూడువేల రూపాయలు పెంచుతామని బిజెపి ప్రకటించింది. మహిళలను ఆర్థిక స్వతంత్రులుగాచేయడమే ఈ పథకం లక్ష్యమని వారి ఆరోగ్యం, పౌష్టికాహార అవసరాలను కూడా తీరుస్తుందని చౌహాన్‌ప్రభుత్వం ప్రకటించింది. వివాహితలు, 23-60 ఏళ్లమధ్యలో ఉన్న మహిళలు ఈపథకానికి అర్హులు. వితంతువులు, విడాకులు పొందినవారు, ఒంటరి మహిళలు వంటివారికి కూడా ఈ పథకం వర్తిస్తుంది. వారి వార్షిక ఆదాయం 2.5 లక్షలకు మించి ఉంటేవారు అర్హులు కాదు. ఈ పథకం కింద రాష్ట్రంలో 1.25 కోట్లమంది మహిళలు ఎంపికయ్యారు. వారికి 99శాతం పథకం సొమ్ము ఖాతాల్లో జమచేసారు. కేవలం 100 రోజుల్లోనే ఇదంతా పూర్తి చేస్తారు. ఇందుకోసం వందలాదిగా శిబిరాలు ఏర్పాటుచేసి మహిళల రిజిస్ట్రేషన్ పూర్తిచేసారు. ఆధార్ డేటాబేస్‌తో ఈపథకం పూర్తిచేసినట్లు ఎంపి రాష్ట్ర ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఎండి అభిజిత్ అగర్వాల్ తెలిపారు. మధ్యప్రదేశ్‌లో 23 వేల పంచాయతీలు,ఏడువేలకుపైగా వార్డులున్నాయి. మూడునెలల్లోనే 40 మంది సభ్యుల బృందం ఈ ప్రనరకియను పూర్తిచేసింది. ఏటా పెంచుకుంటూ మూడువేల రూపాయలకు పెరుగుతుందని చెప్పారు. ఎన్నికల సంవత్సరంలో ఈపథకం చౌహాన్‌కు, బీజేపీకి బాగా ఉపయోగపడింది. 15-49 ఏళ్లమధ్యవయసు మహిళలు 23 శాతం మంది ఉన్నారు. 55శాతం మంది మహిళల్లో రక్తహీనత కనిపిస్తున్నది. వీరందరికి సంక్షేమం దృష్ట్యా ఇలాంటి పథకాలు ఉపకరిస్తాయని నిపుణులుచెపుతున్నారు. 40శాతం మహిళలకు సొంతంగా జాయింట్‌గా ఇళ్లున్నాయి. 38.5 శాతం మందికి సొంతంగా మొబైల్ ఫోన్లు ఉన్నాయి. కార్మికశక్తిలో పట్టణగ్రామీణప్రాంతాల్లో గణనీయంగా పనిచేస్తున్నారు. ఈపథకం కేవలం మహిళల కోసమేనని ప్రవేశపెట్టిన చౌహాన్ ప్రభుత్వం ఆ పథకం ఫలాలను ఎన్నికల్లో సాధించింది.




## మాల్దీవులు నుంచి దళాలు వెనక్కి

### అంగీకరించిన భారత్: మయిజు

**మాలే, డిసెంబరు 4:** ద్వీప దేశమైన మాల్దీవుల్లో మోహరించిన దళాలను వెనక్కి తీసుకునేందుకు భారత్ అంగీకరించినట్లు ఆదేశ అధ్యక్షుడు మహ్మద్ మయిజు వెల్లడించారు. ఈ మేరకు ఆయన మీడియాకు తెలియచేశారు. దుబాయ్ వేదికగా పర్యావరణ సదస్సు కాప్-28 సమావేశాలు కొనసాగుతున్న విషయం విదితమే. అయితే ఈ సందర్భంగా భారత్ ప్రధాని మోడీ, మయిజు సమావేశం అయ్యారు. దీనిలో అభివృద్ధి, ఆర్థిక తదితర అంశాలపై చర్చలు జరిపారు. 'సదస్సులో భాగంగా ప్రధాని మోడీతో భేటీలో పలు అంశాలపై చర్చలు జరిపాం. అయితే మా దేశంలో ఉన్న భారత దళాలను వెనక్కి తీసుకోవాలని మరోసారి కోరాం. దీనికి ఢిల్లీ ప్రభుత్వం అంగీకరించింది. అంతేకాకుండా అభివృద్ధి ప్రాజెక్టుకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసేందుకు కూడా అంగీకరించాం' అని మయిజ్జు పేర్కొన్నారు. కాగా ప్రధాని మోడీ మాల్దీవులు అధ్యక్షుడితో జరిపిన చర్చలను ఎక్స్ వేదికగా తెలిపారు. 'అధ్యక్షుడు మయిజు'తో సమావేశం సందర్భంగా అభివృద్ధి సహకారం, ఆర్థిక సంబంధాలతోపాటు భారత్-మాల్దీవుల సంబంధాలను మరింత బలోపేతం చేసే అంశాలపై చర్చించాం' అని తెలిపారు. ఇదిలా ఉండగా, భారత్‌కు చెందిన దాదాపు 70 మందితో కూడిన సైన్యం ప్రస్తుతం మాల్దీవుల్లోఉంటోంది. భారత్‌సహకారంతో ఏర్పాటు చేసిన రాడార్ స్టేషన్లు, నిఘా విమానాల నిర్వహణ బాధ్యతలను చూస్తోంది. తాను అధికారంలోకి వస్తే భారత్ బలగాలను వెనక్కి పంపిస్తానని మయిజు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే మాల్దీవులకు అధ్యక్షుడిగా మయిజు ప్రమాణం చేసిన ఒక రోజు వ్యవధిలోనే తమ దేశం నుంచి భారత దళాలను వెళ్లిపోవాలని, తాము పూర్తి స్వతంత్రంగా ఉండాలని భావిస్తున్నట్లు తెలిపారు.

## హమాస్ స్థావరాలపై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్



**హమాస్, డిసెంబరు 4 :** ఇజ్రాయెల్ భీకర వైమానిక దాడులను ప్రారంభించింది. నిన్న ఒక్క రాత్రే వందల కొద్దీ హమాస్ స్థావరాలపై దాడులు చేసింది. మరోవైపు గాజా పరిస్థితిపై చర్చించేందుకు అమెరికాకు చెందిన కీలక సభ్యుల బృందం ఇజ్రాయెల్‌కు వెళ్లనుంది. హమాస్‌తో యుద్ధాన్ని పునఃప్రారంభించిన తర్వాత ఇజ్రాయెల్ దాడుల తీవ్రతను ఏ మాత్రం తగ్గించలేదు. నిన్న రాత్రి దాదాపు 200 హమాస్ లక్ష్యాలపై వైమానిక దళం బాంబింగ్ చేసింది. ఐడీఎఫ్ దళాలు చేపట్టిన భూతల ఆపరేషన్‌కు మద్దతుగా ఈ దాడులు చేపట్టినట్లు తెలుస్తోంది. దీనిపై ఐడీఎఫ్ స్పందిస్తూ.. తమ నెగెవ్ బ్రిగేడ్ గాజాలోని పలు హమాస్ స్థావరాలను ధ్వంసం చేసిందని పేర్కొంది. ముఖ్యంగా ఉత్తర గాజాలోని బెయిట్ హౌస్‌లో ఉన్న ఓ పాఠశాలలో హమాస్ స్థావరాన్ని గుర్తించారు. దీనిని ఇజ్రాయెల్ దళాలపై దాడులకు వాడుతున్నట్లు చెప్పారు. ఆ స్కూల్ కాంప్లెక్స్‌లోనే దళాలు రెండు సొరంగాలకు చెందిన ద్వారాలను కనుగొన్నాయి. వీటిల్లో ఒకదానిలో ఇజ్రాయెల్ దళాల కోసం ఏర్పాటు చేసిన ట్రాప్‌ను గుర్తించి నిర్వీర్యం చేశారు. క్షిపణులు, గన్స్‌తో సంచరిస్తున్న హమాస్ కార్లను తాము ప్రధానంగా లక్ష్యంగా చేసుకొన్నట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. మరోవైపు ఇజ్రాయెల్ నౌకదళం కూడా గాజాతీరంలో హమాస్ అబ్జర్వేషన్ పోస్టులే లక్ష్యంగా దాడులు చేసింది. బందీగా ఉన్న యోనాతన్ సమారానో అనే యువకుడిని హమాస్ హత్యచేసినట్లు ఇజ్రాఎల్ దళాలు అతడి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశాయి. అతడి మృతదేహం ఇప్పటికీ హమాస్ ఆధీనంలోనే ఉందని పేర్కొన్నాయి. అక్టోబర్ 7న నోవా మ్యూజిక్ ఫెస్టివల్‌పై హమాస్ దాడి చేసిన సమయంలో ఇతడిని కిడ్నాప్ అనంతరం అతడితో సంబంధాలు తెగిపోయాయి. కొన్నాళ్లకు అతడతోపాటు ఉన్న మిత్రుల మృతదేహాలు బయటపడ్డాయి. అతడిని కూడా హమాస్ కాల్చేసినట్లు తర్వాత తెలిసింది. యుద్ధం తర్వాత గాజా పరిస్థితిపై చర్చించేందుకు అమెరికాకు చెందిన ఓ బృందం ఇజ్రాయెల్‌కు వెళ్లనున్నట్లు వైట్‌హౌస్ ప్రకటించింది. అమెరికా ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ ఆధ్వర్యంలోని బృందం ఇజ్రాయెల్‌లోని కీలక అధికారులు,వెస్ట్‌బ్యాంక్‌లోని పాలస్తీనా అథారిటీ నేత మహమూద్ అబ్బాస్‌తో భేటీ కానున్నారు.

## నా మాటలను బిజెపి వక్రీకరించింది..

### సనాతన వివాదంపై ఉదయనిధి



**చెన్నై, డిసెంబరు 4:** సనాతన వివాదంపై తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ మరోసారి స్పందించారు. కరూర్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ప్రధాని మోడీ, బిజెపిని తప్పు పట్టారు. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని తాను చేసిన ప్రకటనపై మరోసారి వివరణ ఇచ్చుకొన్నారు. తాను గతంలో చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోడీవాడుకొన్నారని ఆరోపించారు. 'నేను నరమేధానికి పిలుపు ఇచ్చినట్లు ప్రధాని చెప్పారు. ఈ క్రమంలో నేను అనని మాటలు కూడా అన్నట్లు మోడీ ప్రజలకు చెప్పారు. కానీ నేను ప్రతి ఒక్కరిని సమానంగా చూడాలని మాత్రమే అన్నాను. దానిని వారు చిలువలు పలువలుగా వక్రీకరించారు. దీంతో దేశం మొత్తం నా వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి' అని పేర్కొన్నారు. 'నా తలపై ఓ బాబా రూ.5కోట్లనుంచి రూ.10కోట్ల బహుమతిని ప్రకటించారు. ప్రస్తుతం ఆ కేసు కోర్టులో నడుస్తోంది. నాకు న్యాయస్థానాలపై నమ్మకం ఉంది. వారు క్షమాపణ కోరారు. నేను మాత్రం అటువంటిదేమీ ఉండదని చెప్పాను. నేను స్టాలిన్ కుమారుడిని, కలైంజ్ఞర్ మనవడిని. వారి భావజాలాన్ని మాత్రమే గౌరవిస్తానని వెల్లడించాను' అని ఉదయనిధి స్టాలిన్ స్పష్టం చేశారు. సెప్టెంబర్ నెలలో తమిళనాడులో జరిగిన ఓ కార్యక్రమంలో ఉదయనిధి మాట్లాడుతూ, 'సనాతన ధర్మాన్ని నిర్మూలించాలి' అంటూ వ్యాఖ్యానించారు. సనాతన ధర్మం అనేది సామాజిక న్యాయానికి వ్యతిరేకమని పేర్కొన్నారు. దీనిపై దేశవ్యాప్తంగా దుమారం చెలరేగింది. దీంతో ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని అభ్యర్థిస్తూ 262 మంది ప్రముఖులు భారత ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశారు. ఇందులో మాజీ న్యాయమూర్తులు, మాజీ ఉన్నతాధికారులు కూడా ఉన్నారు.



## మ్యూనిచ్‌ను ముంచెత్తిన హిమపాతం

### స్తంభించిన జనజీవనం

**మ్యూనిచ్,డిసెంబరు 4 :** ఐరోపాలోని పలు దేశాల్లో విపరీతమైన మంచు కురుస్తోంది. హంగేరీ, స్వీడన్,జర్మనీ, స్విట్జర్లాండ్,ఎస్టోనియా, ఆస్ట్రియా, చెక్ రిపబ్లిక్ దేశాల్లో గత కొన్ని రోజులుగా భారీగా హిమపాతం కురుస్తోంది. రహదారులపై దట్టంగా మంచు పేరుకుపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా జర్మనీలో మంచు తుఫాను కారణంగా జనజీవనం పూర్తిగా స్తంభించింది. ఇక్కడ నిత్యం రద్దీగా ఉండే మునిచ్ విమానాశ్రయం పూర్తిగా మంచులోకూరుకుపోయింది. దీంతో 760 విమాన సర్వీసులు రద్దయ్యాయి. మొదట 2,3తేదీలలో విమానాల రాకపోకలను నిలిపివేశారు.

మూనిచ్ నగరంలోని బస్సులు, రైలు సర్వీసులు కూడా పూర్తిగా నిలిచిపో యాయి. ఇక్కడి సెంట్రల్ రైల్వే స్టేషన్‌ను మూసి వేసినట్లు జర్మనీ జాతీయ రైల్వే కంపెనీ వెల్లడిం చింది. దీంతో ఇక్కడి సెంట్రల్ రైల్వే స్టేషన్‌లో పెద్ద సంఖ్యలోప్రజలు చిక్కుకుపోయారు. మంచు తుఫాను ప్రభావంతో జర్మనీలోని చాలా ప్రాంతాలలో విద్యుత్ సరఫరా కూడాఆగిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక స్విస్ ఆర్థిక రాజధాని జ్యూరిచ్‌లోకూ ఇదే పరిస్థితి.పలు విమా నాలు అధికారులు రద్దు చేశారు. తీవ్ర హిమపాతం కారణంగా ప్రముఖ ఫుట్‌బాల్ లీగ్ బుండెస్లిగలో బెరిన్ మునిచ్- యూనియన్ బెర్లిన్ మధ్య రెండవ తేదీన మ్యాచ్ కూడా హిమపాతం కారణంగా రద్దయింది. మ్యాచ్ ఆరంభానికి ముందేఐదున్నర గంటల ముందే మంచు తీవ్రంగా కురవడంతో భద్రత రీత్యా ఆటను నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. మ్యాచ్‌ను త్వరలో మళ్లీ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

## నాసా కంటే ఎక్కువ డేటా ట్రాన్స్‌ఫర్!



**టోక్యో,డిసెంబరు 4 :** ప్రస్తుత పరిస్థితుల్లో ఏ చిన్న సందేహం వచ్చినా తెలుసుకునేందుకు ఇంటర్నెట్‌లో వెతుకుతుంటాం. సాంకేతిక అందుబాటులోకి వచ్చాక ఇంటర్నెట్ వినియోగం పెరిగిపోయింది. అందుకే వినియోగదారులకు వేగవంతమైన ఇంటర్నెట్ సేవలను అందించేందుకు కంపెనీలు పోటీపడుతున్నాయి. తాజాగా జపాన్‌కు చెందిన పరిశోధకుల బృందం ప్రపంచంలోనే అధిక ట్రాఫిక్ కలిగిన ఇంటర్నెట్‌ను సరఫరా చేసి రికార్డు నెలకొల్పారు. ఆప్టికల్ ఫైబర్ ద్వారా సెకనుకు 22.9 జరిగిన యూరోపియన్ కాన్ఫరెన్స్ ఆన్ ఆప్టికమ్యూనికేషన్‌లో ఈ పరిశోధన నివేదికను సమర్పించారు. జపాన్‌కు చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్స్ టెక్నాలజీ (ఎన్ఐసీటీ) సెకనుకు 22.9 పెటాబిట్‌ల (1పెటాబిట్ అంటే 10 లక్షల మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది.ప్రపంచంలోనే అత్యధిక ట్రాఫిక్ కలిగిన డేటాను ఇంటర్నెట్ ద్వారా సరఫరా చేశారు. దీంతో ఇంటర్నెట్‌లోని మొత్తం ట్రాఫిక్‌ను సెకండ్ బై సెకండ్ 22 సార్లు ప్రసారం చేయవచ్చు. నాసా కూడా సెకనుకు 46 టెరాబిట్‌ల డేటాను మాత్రమే ట్రాన్స్ ఫర్ చేస్తోంది. ప్రస్తుతం ప్రపంచం అత్యంత వేగంగా దాదాపు సెకనుకు 10 గిగాబిట్ డేటాను ట్రాన్స్ ఫర్ చేసే అవకాశం ఉంది. కానీ చాలా వరకు సెకనుకు వందల మెగాబిట్ డేటాను మాత్రమే సరఫరా స్పీడ్‌ను సాధించడానికి కొన్ని అభివృద్ధి చెందుతున్న సాంకేతికలను ఉపయోగించింది. డేటాను ప్రసారం చేయడానికి ఒక కోర్ ఛానల్‌కు బదులుగా, 38 ఫైబర్ కేబుళ్లను వినియోగించింది.

వీటిలో ఒక్కోటి 3 మోడ్‌ల చొప్పున మొత్తం 114 ఛానెల్‌ల ద్వారా డేటాను ప్రసారం చేశారు. ప్రతి ఛానెల్‌లోని ప్రతి మొడ్ ద్వారా 750 వేవ్‌లెంత్, 18.8 టెరాహెడ్జెస్ బ్యాండ్ విడ్త్‌తో ఈ డేటాను పంపించినట్లు తెలిపింది. అయితే కనెక్షన్‌లోని కొన్ని లోపాలు సవరించి ఆప్టిమైజ్ చేయడం వల్ల దాని ప్రస్తుత వేగం సెకనుకు 24.7 పెటాబిట్‌కు చేరుకోగలదని బృందం సభ్యులు తెలిపారు. అయితే, ఇకపై మనకు కావాల్సిన ఎంత డేటా అయినా సెకనులో డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అనుకుంటున్నారేమో. ఈ డేటాను డీకోడ్ చేయడానికి సంక్లిష్టమైన సిగ్నల్ ప్రాసెసింగ్ ఉంటుందని చెప్పింది. దీనికి ఎంఐఎంఓ రీసీవర్లు అని పిలువబడే ప్రత్యేక పరికరాలు నెట్‌వర్క్‌లో ఇన్‌స్టాల్ చేయాలని వివరించింది. ప్రస్తుతం 4కోర్ వర్షన్ ద్వారా ఒక్కోమోడ్ విధానంలో సెకనుకు 1పెటాబిట్ డేటా ట్రాన్స్ ఫర్ చేసే అవకాశం ఉందని తెలిపింది.

## ఇండొనేసియాలో బద్దలైన అగ్ని పర్వతం

### 11 మంది పర్వతారోహకుల మృతి

**జకార్తా, డిసెంబరు 4:** ఇండోనేషియాలోని పశ్చిమ ప్రాంతంలో ఓ అగ్ని పర్వతం బద్దలైంది. ఈ ఘటనలో 11మంది పర్వతారోహకులు మృతి చెందారు. మరో 12 మంది ఆచూకీ గల్లంతైంది. సుమత్రా దీవిలో మౌంట్ మరపిలో ఉన్న అగ్నిపర్వతం విస్ఫోటనంచెందడంతో బూడిత ఆకాశంలో మూడు వేల మీటర్ల ఎత్తుకు వ్యాపించింది. ఈ ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే రెస్క్యూ బృందాలు ఆ ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. 'అగ్ని పర్వతం విస్ఫోటనం జరిగిన సమయంలో ఆ ప్రాంతంలో మొత్తం 75 మంది పర్వతారోహకులు ఉన్నట్లు మా వద్ద సమా చారం ఉంది. వారిలో 49 మందిని కాపాడాం. 11 మంది మరణించారు. మరో 12 మంది ఆచూకీ తెలియాల్సి ఉంది. కాపాడిన వారిలో కొందరు స్వల్పంగా గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నాం. గల్లంతైన వారి ఆచూకీ కనుగొనేందుకు సహాయక బృందాలు ప్రయత్నిస్తున్నాయి' అని పడాంగ్ సెర్చ్ అండ్ రెస్క్యూ ఏజెన్సీ అధిపతి అబ్దుల్ మాలిక్ తెలిపారు. ఇండోనేషియాలోని మౌంట్ మరపి ప్రాంతంలో అధికారులు రెండో ప్రమాద హెచ్చరి కను జారీచేశారు. వారాంతం కావడంతో పర్వతారోహ కులు ట్రెక్కింగ్ చేసే సమయంలో అగ్ని పర్వతం ఒక్కసారిగా విస్ఫోటనం చెందడంతో ప్రాణ నష్టం జరిగిందని అధికారులు తెలిపారు.



# తాడిపత్రిలో ఉద్రిక్తత

## టిడ్కో లబ్దిదారులకు న్యాయం చేయాలని మున్సిపల్ చైర్మన్ జెసి ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ: పోలీసులతో జెసి ప్రభాకర్‌రెడ్డి వాగ్వాదం

**అనంతపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో**
తాడిపత్రి పుట్లూరు రోడ్డు ఆర్‌డిటి కాలనీలో నా ఇల్లు నాసొతం అనే కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి చేపట్టారు. తాడిపత్రి టౌన్‌లో టిడిపి కార్యకర్తలతో ర్యాలీ చేపట్టిన జెసి ప్రభాకర్‌రెడ్డిని ర్యాలీకి అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకోవడంతో పోలీసులతో వాగ్వివాదం చేసి మరోసారి ఈ కార్యక్రమం చేపడతామంటూ టిడిపి కార్యకర్తలకు చెప్పి తన నివాసానికి వెళ్లిపోయారు. వివరాలు ఇలా ఉన్నాయి. తాడిపత్రి మున్సిపల్ పరిధిలో ఉన్న లబ్దిదారులకు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం మొదటి విడుదల 3009, రెండో విడుదల 3520 గృహాలు మంజూరు చేసింది. లబ్దిదారులకు జి.ప్లస్ త్రీ అపార్ట్‌మెంట్ నిర్మించి గృహాలు ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇ ందులో మూడు రకాలుగా విభజించి 430 చదరపు అడుగుల ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు లక్ష రూపాయలు, 400 చదరగొడుగులు ఉన్న సింగిల్ బెడ్ రూమ్‌కి 50 వేల రూపాయలు, 370 చదరపులు అడుగులు ఉన్న గదులకు 500 రూపాయలు చెల్లించేలా ప్రతిపాదనలు సిద్ధం చేసి లబ్దిదారుల నుంచి మొత్తాలను మున్సిపాలిటీకి కట్టించుకున్నారు. వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టిడ్కో గృహాల నిర్మాణాలను పట్టించుకోలేదు. తాడిపత్రిలో సుమారు 670 మంది లబ్దిదారులను తొలగించారు. త్వరలోనే గృహాలు ప్రారంభిస్తామని అధికారులు ప్రజాప్రతినిధులు చెప్పిన అమలుకు నోచుకోలేదు. ఈ నేపథ్యంలో జెసి ప్రభాకర్‌రెడ్డి నా ఇల్లు నా సొతం అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి తాడిపత్రి పుట్లూరు రోడ్‌లోని ఆర్డిటి కాలనీలో ఉన్న టిడ్కో ఇళ్ల ముట్టడి కార్యక్రమానికి తాడిపత్రి టౌన్‌లో ర్యాలీగా బయల్దేరి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసేందుకు వెళ్తుంగా పోలీస్‌స్టేషన్ సర్కిల్‌లో ర్యాలీ చేయడానికి అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు అడ్డు కోవడంతో తాడిపత్రి టౌన్ పోలీస్ స్టేషన్ వద్దకు జెసి ప్రభాకర్‌రెడ్డి, టిడిపి కార్యకర్తలు బైఠాయించారు. పోలీసులతో కొద్దిసేపు వాగ్వివాదంచేసి జెసి ప్రభాకర్‌రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలతో మా ట్లాడుతూ ఈ కార్యక్రమం మరోసారి చేపడదా మంటూ చెప్పి తన నివాసానికిబయల్దేరడంతో సమస్యసర్దు మణిగింది.

# రైతులు మనోధైర్యంతో ఉండాలి

## తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది: మంత్రి వేణు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** ప్రకృతి పరీక్షను ఎదుర్కొనేందుకు రైతులు మనోధైర్యంతో ఉండాలని రాష్ట్ర బీసీ సంక్షేమం సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ అన్నారు. సోమవారం కాకినాడ జిల్లా కాజులూరు మండలంలోని పలు గ్రామాల్లో రైతులు వరి పంటలు కోసి ధాన్యం రాశులు పోసిన ప్రాంతాలను మంత్రి తహసీల్దార్ , వ్యవసాయశాఖ అధికారులు, విఆర్ఓ రైతు నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాల కృష్ణ మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల వల్ల తడిసిన ధాన్యం రైతుల నుండి కోనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని విధాల మేలు చేసే విధంగా చర్యలు చేపట్టిందని, రైతులు వద్ద ఉన్న ధాన్యం అంతా కోనుగోలు చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. అందుకు రైతులు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. వర్షం కొంచెం తగ్గిన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. సంచులు, కాంట్రాక్టర్లు, లారీలు అన్ని సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఏ రైతు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన చెప్పారు. ప్రకృతి మనకు ఒక పరీక్ష పెట్టిందని ఆ పరీక్ష ఎదుర్కొనడానికి రైతులు మనోధైర్యంగా ఉండాలని ఆయన అన్నారు. రైతు పక్షాన ప్రభుత్వం ఉందని ఆయన తెలిపారు. అందులో భాగంగా రైతుకు ఎటువంటి కష్టం కలగకుండా బాధ్యత తీసుకున్నామని మంత్రి తెలి పారు. రైతులు ఎవరూ కూడా ఇబ్బందులు పడకూ డదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాజులూరు తహసీల్దార్ సాయి సత్యనారాయణ, వ్యవసాయ శాఖ అధికారి అశోక్, విఏఓ, వాలంటీర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


## రాజ్యసభ వైస్‌చైర్మన్ ప్యానెల్‌లో విజయసాయిరెడ్డి కొనసాగింపు

**విశాఖపట్నం, డిసెంబర్ 4,ప్రభాతవార్త:** రాజ్యసభ వైఎస్ చైర్మన్ ప్యానెల్‌ను పునర్వ్యవస్థీకరించినట్టు సోమవారం రాజ్యసభ చైర్మన్ జగదీప్ దణ్‌కడ్ రాజ్యసభలో ప్రకటించారు. దీనిలో భాగంగా రాజ్యసభ చైర్మన్‌గా జగదీప్‌ధన్‌కడ్, డిప్యూటీచైర్మన్ హరివంశ్‌నారాయణ్, వైస్‌చైర్మన్ ప్యానెల్ సభ్యులుగా విజయసాయిరెడ్డి, డా క్టర్ సుస్మిత్‌పాత్ర, సుఖేందు శేఖర్‌రాయ్, కార్తీకేయశర్మ, పులోదేవి నేతమ్, ఫాంగ్నోన్ కొన్యాక్, దర్శన సింగ్, సోనాల్ మాన్సింగ్‌లు ప్యానెల్‌లో ఉన్నారు.

# ఎపిలో 667కోట్లతో డామ్‌ల పునరుద్ధరణ

## కోటి 30 లక్షల మందిని విమానం ఎక్కించిన ఉడాన్

## రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు కేంద్రమంత్రి జవాబు



**విశాఖపట్నం, డిసెంబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** విమాన ప్రయాణం గురించి కలలో కూడా ఆలోచించని సామాన్య ప్రజలు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉడాన్ యోజన్ వల్ల విమాన ప్రయాణం చేయగలుగుతున్నారని, ఉడాన్ యెజాన్ కింద ఇప్పటివరకు కోటి 30లక్షల మంది విమాన ప్రయాణం చేశారని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో 667 కోట్లతో 31 డామ్‌ల పునరుద్ధరణకు ఆమోదం తెలిపినట్లు కేంద్ర జలశక్తిశాఖ సహాయమంత్రి బిశ్వేశ్వర్‌తుడు వెల్లడించారని ఎంపీ విజయసాయి చెప్పారు. కేంద్రం ఆమోదించిన మొత్తం 31 ప్రాజెక్టుల్లో సర్ ఆర్డర్ కాటన్ బ్యారేజ్ , శైలం ప్రాజెక్టు, రైవాడ రిజర్వాయర్లకు సంబంధించి ప్రభుత్వం పునరుద్ధరణ ప్రణాళికలను రూపొందించి ఇప్పటికే ప్రపంచ బ్యాంకు ఆమోదం కోసం సెంట్రల్ వాటర్ కమిషన్‌కు సమర్పించినట్లు మంత్రి తెలిపారు. డ్రిప్ ప్రోగ్రాం కింద పునరుద్ధరణ కోసం డామ్‌లను ఎంపిక చేసే బాధ్యత ఆయా రాష్ట్రాలు, ప్రాజెక్టును అమలు చేసే ఏజెన్సీలదేనని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికను పునర్నిర్మాణ పనులు చేపట్టి లీకేజీలను ఆరికట్టి తదుపరి నష్టాన్ని నివారించిందన్నారు. రాయల చెరువు డామ్‌కు సంబంధించి శాశ్వత పునర్నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ 25.20 కోట్ల బడ్జెట్‌తో ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఏపీ ప్రభుత్వం తెలిపిందన్నారు.

# సకల శుభకరం సహస్ర లింగార్చన

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** దుర్గమ్మ ఆలయంలో పవిత్ర కార్తీకమాసంలో అర్చకస్వాములు లోకంసంక్షేమంగా వుండాలని ప్రార్థిస్తూ సహస్ర లింగార్చనను కార్తీక సోమవారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో ప్రారంభించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో సహస్ర లింగాలను అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు.



# తీవ్రరూపం దాల్చిన 'మిచౌంగ్'

## తుఫాన్‌పై జిల్లా కలెక్టర్లతో సిఎం సమీక్ష

## అప్రమత్తంగా ఉండాలంటూ ఆదేశాలు

## బాధిత కుటుంబాలకు రూ.2,500లు ఆర్థికసాయం

## ధాన్యం సేకరణలో జాగ్రత్తలు తీసుకోవాలి





అంబాజీపేట మండలం ఇసుకపూడిలో నీట మునిగిన వరిచేను, రోడ్లపై రకాలతో కప్పిన వరి కుప్పలు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్4,ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్ర తుఫాన్‌గా రూపు దాల్చడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కోస్తాంధ్ర తీరంప్రాంతం ఆనుకుని నెల్లూరు నుండి బందరు వైపు సాగుతున్న మిచౌంగ్ తుఫాన్ మంగళవారం మధ్యాహ్నం లోపే తీరం దాటే అవకాశమున్నట్లు ఐఎండీ తెలిపింది. అత్యంత సమీపంలో దీంతో తీరప్రాంతం అల్లకల్లోలంగా మారుతోంది. ప్రస్తుతం కోస్తాంధ్ర తీరానికి అత్యంత సమీపంలో ఉన్న మిచౌంగ్ తుఫాన్ తీరానికి సమాంతరంగా 10 కి.మీ వేగంతో ముందుకు కదులుతోంది. ఇది మంగళవారం ఉదయానికి మరింత తీవ్రంగా మారబోతున్నట్లు ఐఎండీ అంచనా వేస్తోంది. దీని ప్రభావంతో కోస్తాంధ్ర జిల్లాలో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు పడుతున్నాయి. దీంతో వరి చేలు నీటమునిగాయి. పెను తుఫాన్ తీరం దాటే సమయంలో భారీ విధ్వంసం తప్పదని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే తుపాన్ ప్రభావిత జిల్లాలో పాఠశాలలకు శెలవు ప్రకటించారు. తుపాన్ పరిస్థితిని బట్టి తీరప్రాంతాల్లో మత్స్యకారుల్ని వేటకు వెళ్ళకుండా ఆదేశాలు జారీచేసారు. తుపాన్ నేపథ్యంలో తుపాన్ ప్రభావిత జిల్లాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. తూర్పుగోదావరి జిల్లాకు వివేక్ యాదవ్, కాకినాడ జిల్లాకు యువరాజ్, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు విజయలక్ష్మిలను ప్రత్యేక అధికారులుగా నియమించింది. తుపాన్ పరిస్థితులపై సీఎం జగన్మోహన్‌రెడి అధికారులతో సమీక్ష నిర్వహించారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో తుపాన్ ప్రభావిత జిల్లా కలెక్టర్లతో పర్చువల్‌గా పరిస్థితిని సీఎం సమీక్షించారు. తీసుకోవాల్సిన సహాయ, పునరావాస చర్యలు, ముందు జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తుఫాన్ పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. బాపట్ల సమీపంలో మంగళవారం సాయంత్రం తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖాధికారులు చెప్తున్నారని, గంటకు 110 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, 7వ తేదీ నాటికి పరిస్థితులు కుదుటపడే అవకా శాలున్నాయని తెలిపారు. జిల్లా కలక్టర్ల ఇప్పటికే నిధులు విడుదల చేసామని, అత్యవసర ఖర్చులకు ప్రతీ జిల్లాకు రూ.2 కోట్లు చొప్పున నిధులి వ్వాలని ఆదేశాలు జారీ చేసామన్నారు. ప్రతీ జిల్లాకు సీనియర్ అధికారులను నియమిం చామని, వీరంతా జిల్లా యంత్రాంగంతో కలిసి సహాయక చర్యలు పర్యవేక్షిస్తారన్నారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాలలో ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందని, పశువులకూ ఉలాంటి ప్రాణనష్టం జరక్కూడదని సూచించారు. కోతకు వచ్చిన ఖరీఫ్ పంటను కాపాడుకోవడం చాలా ముఖ్యమని, పంటకోయని ప్రాంతాల్లో వరి కోతలను వాయిదా వేసుకుంటే మంచిదని తెలిపారు. దీనిపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కోసిన ధాన్యాన్ని సేకరించడంపై అధికారులు దృష్టి సారించాలని, యుద్ధ ప్రాతిపధికన తేమ, రంగు లాంటి అంశాలను పట్టించుకోకుండా యుద్ధ ప్రాతిపధికన కొనుగోలు చేయాలన్నారు. తుపాన్ ప్రభావం ఉన్న ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. తుపాన్ ప్రభా విత ప్రాంతాల్లో ప్రజల ప్రాణాలను రక్షించ డంలోనూ. తుఫాన్ వలన, భారీ వర్షాల వలన దబ్బతినే అవకాశాలున్న ప్రాంతాల్లో వలంటరీ, సచివాలయ వ్యవస్థ, విలేజ్ క్లినిక్, ఆర్బీకేలను వినియోగించు కోవాలన్నారు. సహాయక శిబిరాలలో త్రాగునీరు, మందులు, మంచి ఆహారం అందివ్వాలని, సదుపాయాల విషయంలో ఎటువంటి లోటూ రాకూడదన్నారు. క్యాంపు నుండి ఇంటికి వెళ్ళేటప్పుడు ప్రతి ఒక్కరికీ రూ.1000లు లేదా కుటుంబానికి రూ.2,500 ఇచ్చి పంపించాలని సూచించారు. క్యాంపునకు రాకుండా ఇంటిలోకి నీరు చేరిన వారికి 25 కేజీల బియ్యం, కంది పప్పు, పామాయిల్, ఉల్లిపాయలు, బంగాళా దుంపలు కెజీ చొప్పున అందించా లన్నారు. వర్షాలు, గాలులు వలన కూలిన గుడిశెలకు రూ.10 వేలు అందించాలని, తుఫాన్ తగ్గుముఖం పట్టిన 24 గంటల్లో వలంటరీ, సచివాలయ వ్యవస్థను ఉపయోగించుకుని బాధితులను గుర్తించి ప్రభుత సహాయాన్ని అందించాలని సీఎం ఆదేశించారు. తూర్పు గోదావరి, కాకినాడ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాల కలెక్టర్లు ఆయా జిల్లాలోని అధికార యంత్రాగాన్ని అప్రమత్తం చేసారు. రెవెన్యూ, పోలీస్, ఎన్డీఆర్ ఎఫ్, ఎస్టీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసారు. మిచౌంగ్ తుఫాన్ వలన ఏర్పడే ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసారు.

### జిల్లాకు రెడ్ అలెర్ట్

### సిబ్బందిని అప్రమత్తం చేసిన జిల్లా కలెక్టర్,ఎస్పీ.. జిల్లా ప్రత్యేకాధికారిగా విజయలక్ష్మి

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుపాన్ దూసుకువస్తోంది. బలమైన ఈదురు గాలులతో ఎడతెరపిలేని భారీ వర్షాలకు నీట మునిగిన పంటను చూసిన అన్నదాతలు కన్నీరుమున్నీరు అవుతున్నారు. ఇది మరింత బలపడి డాక్టర బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాపై తీవ్ర ప్రభావం చూసుతోందని



వాతావరణశాఖ హెచ్చరించడంతో జిల్లాకు రెడ్ అలెర్ట్ ప్రటకించారు. మిచౌంగ్ తుఫాన్ జిల్లాపై తీవ్ర ప్రావం చూపుతోందని బలమైన గాలులతో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. సముద్రం నుండి కెరటాలు ఉదృతంగా ఎగిసిపడుతున్నాయి. తుపాన్ హెచ్చరికలతో పాఠశాలలకు రెండు రోజులు శెలవులు ప్రకటించారు. సీనియర్ అధికారిణి విజయలక్ష్మిని తుఫాన్ రక్షణ చర్యలకు ప్రత్యేకాధికారిణిగా ప్రభుత్వం నియమించింది. తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. కంట్రోల్ రూం నుండి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పీ శ్రీదర్‌లు పరిస్థితిని సమీక్షించి ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసారు.

### ఉప్పాడ- కాకినాడ బీచ్ రోడ్డు రాకపోకలు నిలిపివేత

బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను కారణంగా దయ మత్స్యకారులు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని కాకినాడ జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా అన్నారు. ఉప్పాడ తీరప్రాంత గ్రామాల్లో సోమవారం ఆమె పర్యటించారు. రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తీసుకు రావాలని, అన్ని వసతులు కల్పించాలని తహసీల్దార్ జీవిఎస్ ప్రసాద్‌ను ఆదేశించారు. తుఫాను కారణంగా గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తుంది. దీంతో జనజీవనం స్తంభించింది. సముద్ర కెరటాలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. మండలంలోని తీర ప్రాంతం, మత్స్యకారుల



గృహాలు కోతకు గురవుతుండటంతో మత్స్యకారులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఉవ్వె త్తిన ఎగసిపడే అలల కారణంగా ఉప్పాడ - కాకినాడ బీచ్ రోడ్‌లో రాకపోకలను నిలిపివేశారు. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా కొత్తపల్లి ఎస్సై పీవీసీ స్వామి నాయుడు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రోడ్డులో రాకపోకలు పూర్తిగా నిలిపి వేసినట్లు తెలిపారు. ప్రయాణికులు, స్థానికులు సహకరించాలని కోరారు. బీచ్ రోడ్డుకు ప్రత్యామ్నాయంగా ఉప్పాడ- పిఠాపురం, కొత్తపల్లి - పండూరు రోడ్డును వినియోగించాలని సూచించారు.

# సూర్యలంక తీరంలో ఎగిసిపడుతున్న అలలు

## 48 గంటలూ ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

## తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో సమీక్షలో బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా



సోమవారం బాపట్ల సూర్యలంక సముద్ర తీరంలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష,ఎస్పీ వకుల్ జిందాల్

**బాపట్ల రూరల్ (బాపట్ల జిల్లా), డిసెంబర్ 4,ప్రభాతవార్త :** మిచౌంగ్ తుఫాను ప్రభావం బాపట్ల పై ఉన్నందున ప్రజలు బయటకు వెళ్లరాదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. తుఫాను నేపథ్యలో సోమవారం జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష, ఎస్పీ వకుల్ జిందాల్, ఎమ్మెల్యే కోనా రఘుపతిలు సూర్యలంక సముద్ర తీర ప్రాంతంలో పర్యటించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ గుడిసెలలో నివాసముంటున్న వారిని తక్షణమే పునరాస కే ంద్రాలకు తరలించాలని అధికారులను అదేశించారు. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి రావాలన్నారు. పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసామన్నారు. పంట దెబ్బతినే అవకాశం ఉన్నందున అధికారులు తక్షణమే నష్ట అంచనా నమోదు చేయాలన్నారు. గాలులు అధికంగా వీచే అవకాశం ఉన్నందున ప్రజలు బయటకు రావద్దన్నారు. లోతట్టు ప్రాంతాలుగా గుర్తించి 111 గ్రామాల్లో అధికారులు పర్యటించాలన్నారు. తుఫాను కారణంగా ప్రాణ నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తుఫానుతో రాబోయే 48 గంటలు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని శాసన సభ్యులు కోనా రఘుపతి తెలిపారు. తుఫాను కేంద్రాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రా ష్ట్ర ముఖ్యమంత్రి వైఎస జగన్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అధికారులకు అదేశాలు ఇస్తున్నారన్నారు. జిల్లా యంత్రాంగం అప్రమత్తతో సమర్ధవంతంగా పనిచేస్తుందన్నారు. విపత్తులను ఎదుర్కోవడానికి యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. 35 మంది ఒక బృందంగా రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ముందస్తు ప్రణాళికతో అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిదిలో ప్రత్యేక బృందాలు, జేసిబి యంత్రాలను ,వాహనాలను సిద్దంగా ఉంచామన్నారు. ఆయన వెంట ఆర్డ్‌వో జి.రవీందర్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాధ్యతారాహిత్యంతో

# రైతులకు కష్టాలు

## తెలంగాణ రాజకీయ పరిస్థితులపై జగన్ మైండ్ బ్లాక్

## మీడియాతో టిడిపి సీనియర్ నేత బుచ్చయ్య చౌదరి

**అమరావతి, డిసెంబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతారాహిత్యం, చేతగాని తనంతో రైతులు తీవ్రమైన కష్టాలు అనుభవిస్తున్నారని, వరదలు, తుఫాన్లు వచ్చినా, కరవు పరిస్థితులు తలెత్తినా రైతులను ఆదుకోవాలనే కనీస స్పృహ కూడ పాలకులకు లేకుండా పోయిందని



టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి ఆరోపించారు. సోమవారం ఆయన తెదేపా జాతీయ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.. తుఫాన్ ప్రభావం కంటే పక్క రాష్ట్ర రాజకీయాల ఎఫెక్ట్ జగన్‌రెడ్డికి బాగా తగిలిందని అన్నారు. గోదావరని నీటిని పట్టిసీమ ద్వారా రైతులకు అందించటంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో నీరు అందక వరిపైరు ఎండిపోతోందన్నారు. ఆ ప్రాంతాల్లోనే కాదని, రాయలసీమకు కూడ జగన్ ప్రభుత్వం నీరు అందించలేకపోయిందన్నారు.. రైతుల గురించి ఆలోచించకుండా, వ్యవసాయం గురించి పట్టించుకోకుండా, నాగార్జునసాగర్ డ్యామ్‌పై కావాలనే నాటకాలు ఆడారని దుయ్యబట్టారు. నీటి కేటాయింపులకు సంబంధించిన ఇండెంట్ పెట్టకుండానే, పోలీసుల్ని డ్యామ్‌పైకి పంపి యుద్ధవాతావరణం సృష్టించారని ఆరోపించారు.

ప్రభుత్వం ఈ పని చేయకముందు, ప్రకాశం జిల్లాకు కనీసం మం చినీరు కూడ అందించలేకపోయిందన్నారు. ధాన్యం తడకుండా జగన్‌రెడ్డి రైతులకు టార్పాలిన్ పట్టాలు కూడ అందించలేదన్నారు. ఎన్ని ఆర్బీకేలు, ఎందరు అధికారులు రైతుల కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారో సిఎం చెప్పాలని డిమాండ్ చేశారు. తుఫాన్ ప్రభావం రాష్ట్రంపై ఉందని, రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఎలాంటి ముందస్తు చర్యలు చేపట్టలేదన్నారు. యంత్రాంగాన్ని సమాయతనతం చేయటంలో విఫలమైందని దుయ్యబట్టారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలకు కోటి రూపాయలు చొప్పున నిధులు విడుదల చేస్తే రైతుల సమస్యలు తీరిపోతాయా? అని ప్రశ్నించారు.. వరిపైరు కోతకొచ్చిందని, కొన్ని చోట్ల తుఫాన్ హెచ్చరికలతో రైతులు హార్వెస్టర్లతో ధాన్యం కుప్పలు పోసేశారని తెలిపారు.

# 15 మండలాల్లో వరికి తీరని ముప్పు

## పట్టణాల్లో ఎదురెక్కిన డ్రెయిన్లు

## ముసురుతో వనామీకి ఉసురు



సముద్ర తీర ప్రాంతం పెదమైనవాని లంక గ్రామంలో ప్రథమ చికిత్స కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ రాం సుందర్ రెడ్డి

**ప్రభాతవార్త - ఏలూరు, పశ్చిమ:** మిచౌంగ్ తుఫాను ఏలూరు, పశ్చిమ జిల్లాల్లో తీవ్రతను చూపించింది. గత రాత్రి మొదలైన వర్షం సోమవారం ఉదయం భారీగా మారింది. కుండపోతగా వర్షం కురవడంతో రెండు జిల్లాల్లో గల 15 మండలాల్లో వరికి భారీ నష్టం వాటిల్లింది. అధిక మండలాల్లో కోతలు పూర్తికాకపోవడం, కోతల ముందు తుఫాను భారీ వర్షం వదలకపోవడంతో నష్ట తీవ్రత కూడా పెరిగింది. అటు నూజివీడు డివిజన్ నుండి ఇటు బంగాళఖాతాన్ని ఆనుకుని వున్న నరసాపురం మండలం వరకు కుండపోత వర్షం రైతును చావుదెబ్బతీసింది. అధికారులకు ముఖ్యమంత్రి తడిసిన ధాన్యాన్ని కొనమని, తేమ శాతాన్ని ఏ మాత్రం పట్టించుకోవద్దని క్షేత్ర స్థాయిలో ఆధేశాలు జారిచేసిన అవి అమలుకావడానికి చాలా నిబంధనలు అడ్డుపడుతున్నాయి. వర్షం ఒకటి, రెండు రోజుల్లో వదిలితే కనీసం 50 శాతం ఖర్చులైన వస్తాయని భావిస్తున్న తరుణంలో వాన జోరు వల్ల ఆశలు ఆవిరైపోయాయి. ఎకరాకు 25 వేలు పైగానే ఖరీఫ్‌లో రైతులు పెట్టుబడి పెట్టారు. మధ్య డెల్టాలో కోతలు పూర్తయ్యా రభీకి చాలా మంది ఆకుమడులకు విత్తనాలు జల్లుకున్నారు. ఈ పరిస్థితుల్లో అవి కూడా నామరూపాల్లేకుండా పోయాయి. ఉండి, వీరవాసరం, భీమవారం, ఆకివీడు, తాడేపల్లిగుడెం, తణుకు, పెరవలి మండలాల్లో కోతలు చాలా వరకు పుర్తై ధాన్యం రాశులపై వుంది. అకాల వర్షంతో బరకాల సమస్య కూడా రైతులకు ఇబ్బందిగా మారింది. అటు కృష్ణ జిల్లాల్లో వున్న పాత మండలాలు ఇప్పుడు ఏలూరు జిల్లాల్లో కలిసాయి. ఇటు బంగాళఖాతం ఆనుకుని నరసాపురం, భీమవరం, ఆకివీడు, మొగల్తూరు మండలాలు వున్నాయి. దీంతో తుఫాను ప్రభావం రెండు జిల్లాల మీద పడింది. జిల్లా కలెక్టర్ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ సుందర్ రెడ్డి, ఆర్డీఓ అంబరీష్ తీర గ్రామాల్లో పర్యటించారు. పెదమైనవా నిలంక, పేరుపాలెం, కే.పి.పాలెం ప్రాంతాల్లో సహాయ శిబిరాలు ఏర్పాటు చేసారు. ప్రాధమిక వైద్య కేంద్రాలను తెరిచారు. భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విఫ్ ముదునూరి ప్రసాదరాజు పరామర్శించి ధైర్యం చెప్పారు. అవసరమైనచోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయమని ఆధేశించారు. కుండపోత వర్షం వల్ల పట్టణ ప్రాంతాల్లో పరిస్థితి దయనియంగా మారింది. వర్షపు నీరు లాగకపోవడంతో మున్సిపల్ డ్రెయిన్లు పొంగి నీరు రోడ్లపై చెరువులుగా మారింది. ఆచంట, యలమంచిలి, పాలకొల్లు ప్రాంతాల్లో వర్షపాతం భారీగా నమోదయ్యింది. పాలకొల్లులో గత రాత్రి నుండి 13 సెంటిమీటర్లు, ఆచంటలో 9 సెంటిమీటర్లు, యలమంచిలిలో 7 సెంటిమీటర్లు, నరసాపురంలో 67.6 మి.మీ. వర్షపాతం నమోదయ్యింది. అత్యధికంగా పాలకొల్లు లో వర్షం పడడంతో డ్రెయిన్లు పొంగి ప్రవహిస్తు న్నాయి. ఈ మండలంలో కనీసం 20 శాతం కూడా వరి కోతలు పూర్తికాలేదు. అధిక వర్షపాతం వల్ల యలమంచిలి, పోడూరు, పాలకొల్లు రూరల్ మండలాల్లో పంటలను నష్టపోయారు. ముసు రుతో, చలిగాలులతో వనామి చెరువులు కూడా దెబ్బతిన్నాయి.

# జీఎస్టీ సేవా కేంద్రాలతో అక్రమాలకు అడ్డకట్ట

## విజయవాడలో జీఎస్టీసేవాకేంద్రాలను ప్రారంభించిన మంత్రి బుగ్గన, రాష్ట్ర వ్యాప్తంగా 12 కేంద్రాలు ఏర్పాటు

**విజయవాడ,డిసెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:**వ్యాపార వర్గాలకు అత్యంత పారదర్శకమైన, సరళీకృతమైన రిజిస్ట్రేషన్,పన్ను చెల్లింపు విధానాన్ని అందుబాటులో ఉంచుతున్నట్లు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక,వాణిజ్యపన్నులు,నైపుణ్యాభివృద్ధి శిక్షణ, శాసన వ్యవహారాల శాఖ మంత్రి బుగ్గన రాజేం ద్రనాథ్‌రెడ్డి తెలిపారు. సేవల పన్ను(జీఎస్టీ) చెల్లింపులో అక్రమాల అడ్డకట్ట వేయాలనే ఉద్దేశంతో సేవా కేం ద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సోమవారం విజయవాడ యనవలకు దురు రోడ్డు,కృష్ణానగర్‌లోని రాష్ట్ర పన్నుల జాయింట్ కమీషనర్ కార్యాలయంలో మంత్రి బుగ్గన జీఎస్టీ సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వ్యాపార నిర్వహణలో పన్ను చెల్లింపు అనేది బాధ్యత్తో కూడిన భాగమన్నారు. కొందరు నకిలీ ఆధార్‌కార్డు,గుర్తింపు పత్రాల సహాయంతో జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేయించుకుని రెండు, మూడేళ్ళు పన్ను చెల్లించి,తరువాత ఎగవేతకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్(ఐటీసీ) ఎగవేతకు పాల్పడుతున్నారని వీటికి అడ్డకట్ట వేయడంతో పాటు వ్యాపారులకు. వినియోగదారులకు మేలు జరిగే అత్యంత సరళమైన


విజయవాడలో జీఎస్టీ సేవా కేంద్రాన్ని ఆవిష్కరిస్తున్న ఆర్థిక మంత్రి బుగ్గన

పకడ్బంది విధానాన్ని అమలు చేసేందుకు జీఎస్టీ కౌన్సిల్. జీస్టీ సేవా కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయం జరిగిందన్నారు. ఆధార్, బయోమెట్రిక్ ధృవీకరణ ద్వారా చాలా సులభంగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు ఈ కేంద్రాలు వీలు కల్పిస్తాయన్నారు. పన్ను చెల్లింపుకు సంబంధించిన ప్రక్రియలో ఉన్న క్లిష్టతలు తొలిగిపోనున్నట్లు తెలిపారు. ప్లాట్ దేశం బుకింగ్ విధానం వల్ల సమయం కుడా ఆదా అవుతుందన్నారు. డాక్యుమేంటేషన్ తనిఖీ ప్రక్రియ కుడా సులభతరం అవుతుందన్నారు. దేశంలో పైలెట్ ప్రాజెక్టులో భాగంగా గుజరాతీ, పుదుచ్చేరిలో ఈ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఇప్పుడు మన రాష్ట్రంలో ఈ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు 12 జీఎస్టీ సేవా కేంద్రాలు ప్రారంభమైనట్లు వివరించారు, సామాన్య వ్యాపారులకు కుడా అనుకూలరీతిలో ఏదైనా విధానం ఉంటే దాన్ని రాష్ట్రంలో అమలు చేయాలన్న ఉద్దేశందతో ఈ కేంద్రాల ఏర్పాటును కోరడం జరిగిందన్నారు. ఆ మేరకు జీఎసీ ట సేవా కేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు. విజయవాడ కృష్ణానగర్ జీఎస్టీ సేవాకేంద్రం సేవలను చాక్లెట్లు,బిస్కెట్లు తయారు చేసి అమ్మే భాస్కర్ అనే వ్యాపారి తొలిసారిగా వినియోగించుకున్నట్లు వెల్లడించారు. ఏడాదిన్నరగా రాష్ట్రంలోని పన్నుల విభాగంలో ఎన్నో సంస్కరణలను తీసుకుని వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ఎన్,గుల్జా ర్,చీఫ్ కమీషనర్ ఆఫ్ కస్టమ్స్ అండ్ ఇన్‌డైరెక్ట ట్యాక్సె స్(విశాఖ) సంజయ్‌పంత్, జీఎస్టీఎన్ సీఇవో(నూ ్యఢిల్లీ), మనీష్‌కుమార్ సిన్హా, జీఎస్టీఎన్ ఎగి ్జక్యూటివ్ వైఎస్ ప్రెసిడెంట(న్యూఢిల్లీ), ధీరజ్ రస్తోగి, రాష్ట్ర పన్నుల చీఫ్ కమీషనర్ ఎం. గిరిజాశంకర్, జాయింట్ కమిషనర్ అభిషిక్త కిశోర్ తదితరులు హాజరయ్యారు,

# వైఎస్సార్సీ పతనానికి కౌంట్‌డౌన్

## ద్వారంపూడి దోచుకున్నదంతా కక్కిస్తాం: మాజీ మంత్రి జవహర్



**అమరావతి, డిసెంబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** తాడేపల్లి ప్యాలెస్ నుంచి వస్తున్న పైడిగ్రీని తిని ద్వారంపూడి లాంటివారు మొరుగుతున్నారని టిడిపి సీనియర్‌నేత, మాజీ మంత్రి కెఎస్ జవహర్ ఆరోపించారు. లోకేష్ వేసే ప్రతి అడుగు, చెప్పే ప్రతి మాట వైకాపా పాలకుల గుండెల్లో తుపాకీ తూటాల్లా దిగుతున్నాయన్నారు. యువత భవిష్యత్తుకు ప్రజల మధ్యకు యువనేత వచ్చారని, యువగళం యాత్రకు అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని తెలిపారు. అదిచూసి ఓర్వలేని జగన్‌రెడ్డి తన పెంపుడు ఎమ్మెల్యేలు, మంత్రులకు స్క్రిప్ట రాసి వాళ్ల చేత మొరిగిస్తున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయటం చేతకాక అప్పుల ఊబిలోకి నెట్టి చివరకు గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని జవహర్ దుయ్యబట్టారు. కోడి కత్తి డ్రామాలు, గొడ్డలివేట్లు, దొంగదారుల్లో అధికారం దక్కించుకునే సంస్కారం వైకాపాలోనే ఉందన్నారు.. నమ్మిన ప్రజలను మోసం చేయటం, వైకాపా నైజం అని అన్నారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగబద్ధంగా ధర్మ మార్గంలో చట్ట సభలకు వెళ్తారు తప్ప.,. దొడ్డి దారిన కాదన్నారు.. వైకాపా ఎంపిలు రాజ్యసభకు ఎలా వెళ్లారని జవహర్ ప్రశ్నించారు. అది కూడా దొడ్డిదారేనా? అన్నారు.. వైకాపా నేతలకు రాజ్యాంగమన్నా, చట్టాలన్నా లెక్కలేకుండా పోయిందని దుయ్యబట్టారు. లోకేష్ ఓడిపోయనా కృంగిపోలేదని, ప్రజల మధ్యనే ఉండి ప్రజానాయకుడిగా ఎదిగారన్నారు.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు చూసి వైకాపాకు ఓటమి భయం పట్టుకుందన్నారు. అందుకే దిగజారుడు రాజకీయం మొదలుపెట్టా రని జవహర్ విమర్శించారు.. ఎన్ని అడ్డదారులు తొక్కినా , ఎన్ని డ్రామాలు ఆడినా, ఏం చేసినా ఈ సారి అధికారంలోకి రాబోయేది తెదేపా పార్టీనే అని అన్నారు. వైకాపా పతనానికి కౌంట్‌డౌన్ మొదలైందన్నారు. వైకాపా దుకాణం సద్దుకునే సమయం దగ్గర పడిందనాననరు. ద్వారంపూడి లాంటి వారు దొడ్డి దారిన దారుణంగా సంపాదించి ఏ దొడ్డిలో ఎంత దాచిపెట్టారు. అనేదానిపై అధికారంలోకి రాగానే బయటపెడతా మన్నారు.. తప్పకుండా న్యాపరంగా శిక్షపడేలా చేస్తామన్నారు.

# తెలంగాణ ఫలితాలతో వైఎస్సార్సీలో అంతర్మథనం..!

## గెలుపుధీమాలో తెలుగుదేశం

**ఆదోని,డిసెంబరు 4,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి భారీ విజయాన్ని అందించిన విషయం రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు తెలిసిన విషయమే ఎన్నికల సమయంలో వైసిపి నేతలు వైకాపా సోషల్ మీడియా విభాగాలు బిఆర్ఎస్ పార్టీకే తెలంగాణ ప్రజలు,ఆంధ్ర సెట్లీస్ ఓటు వేయాలని సోషల్ మాధ్యమాల ద్వారా ప్రచారం చేసినా ఓటమి పాలు కావడంతో తెలంగాణ ఫలితాలు మరో 3,4 మాసాల్లో జరగబోతున్న ఆంధ్ర ఎన్నికలపై ప్రభావం చూపుతాయని వైసిపి నేతల్లో అంతర్మథనం మొదలైనట్లు తెలుస్తుంది. దశాబ్దకాలంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రోజు నుంచి ఎన్నో సంక్షేమ పథకాలు,మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు, పరిశ్రమలు, ప్రాజెక్టులు చేపట్టాము,దేశవ్యాప్తంగా రైతులను రాజుగా చేసిన ప్రభుత్వం మా తెలంగాణ ప్రభుత్వమే అంటూ ఏడాదికి రైతులకు ఎటువంటి ఆంక్షలు లేకుండ ఎన్ని వందల ఎకరాలు ఉన్నా ఎకరాకు రూ.10వేలు చొప్పున రైతులకు అందించిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కింది. అంతటి బలమైన పార్టీనే ప్రజా వ్యతిరేకత సునామీలో కొట్టుకుపోయి ఓటమిపాలు కావడంతో వైకాపా నేతల గుండెల్లో రైళ్లు పరుగెత్తుతున్నాయనడంలో సందేహం లేదు. ఆంధ్ర పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో ఏ పనులు చేపట్టాలన్నా,ఏ అభివృద్ధి పనులు చేయాలన్నా కనీసం కోటి రూపాయల లోపల పనులు ఉన్నా ముఖ్యమంత్రి నుండి నిధులు విడుదల కానిదే పనులు జరగవు. ఒకవేళ పనులు జరిగినా కాంట్రాక్టర్లకు బిల్లులు పడవు అనేది విపక్ష పార్టీలు తరచూ ఆరోపణలు చేస్తుంటారు. దీనికి తోడు ఇసుక,రాష్ట్ర మద్యం పాలసీ విధానం ఇవే కాకుండ వైసిపి నేతలపై భూ ఆరోపణలు,ప్రశ్నిస్తే దాడులపై అనేక రకాల ప్రభుత్వ వ్యతిరేక ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ తరుణంలో నియోజకవర్గం వారిగా తీసుకుంటే నేతలు వైకాపా ప్రభుత్వం ఏర్పడక ముందు ఒక్క అవకాశం,ఒక్క అవకాశం అంటూ హామీలు,వరాలు కురిపించి నాలుగున్నరేళ్లుగా అభివృద్ధిని గాలికి వదిలేసి కేవలం సంక్షేమ పథకాలకే పరిమితమయ్యారని రాష్ట్రవ్యాప్తంగా కోడైకూస్తుంది. అంతో ఇంతో అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీకే ఓటమి తప్పలేదంటే గెలిపించిన వైసిపి కార్యకర్తలను పట్టించుకోకుండ వదిలేసి,నాలుగున్నరేళ్లుగా రాజధాని లేని అభివృద్ధికి నోచుకోని ఆంధ్రాగా పేరు తీసుకొచ్చిన వైసిపి ప్రభుత్వానికి ప్రజలు ఏ రకంగా తీర్పునిస్తారో వైసిపి నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలని తెలుగుతమ్ముళ్లు తెలుపుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వైసిపికి సహకరిస్తుంది. ఈ రెండు పార్టీల మధ్య రహస్య సంబంధాలు ఉన్నాయని ఎంతోకాలంగా తెలుగు ప్రజలలో చర్చ జరుగుతున్న వేళ,బిఆర్ఎస్ పార్టీ ఓటమిపాలు కావడంతో ఏపిలో జరుగనున్న ఎన్నికలకు వైకాపా నేతల్లో అలజడి మొదలైనట్లు తెలుస్తుంది.

ఈ క్రమంలో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి చక్రం తిప్పిన రేవంత్‌రెడ్డి ఏపిలో వచ్చే ఎన్నికలకు తన రాజకీయ గురువు చంద్రబాబుకు తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వ మార్పు కోసం తనవంతుగా కృషి చేస్తారని తెలుస్తోంది. బాబు ఈ ఎన్నికల కోసం తెలంగాణ రాష్ట్రంలో పోటీ చేయకుండ విరమించుకున్నా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు తాజా ఎన్నికల ఫలితాలపై ఆంధ్రాలో గెలుపు ధీమాలో ఉన్నారని చెప్పుకోవచ్చు. తన శిష్యుడు రేవంత్‌రెడ్డి హవా కొనసాగడం,బిఆర్ఎస్‌కు పరాజయం ఎదురు కావటం చంద్రబాబు వ్యూహంలో ఓ భాగమేనంటూ సోషల్ మీడియా వేదికగా తెలుగుతమ్ముళ్ల బహిరంగంగానే తెలుపుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వచ్చింది. ఆంధ్రాలో జరగనున్న ఎన్నికలకు రేవంత్‌రెడ్డి,బాబుకు గురుశిష్యుల బంధం చూపిస్తారని చర్చ జరుగుతుంది. రేవంత్‌రెడ్డికి రాజకీయ ఓనమాలు నేర్పించింది చంద్రబాబు అనేది తెలుగు ప్రజలందరికీ తెలుసు. ఇక తెలుగుదేశం పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి నాటి నుండి నేటివరకు ఎప్పుడు చంద్రబాబును విమర్శించలేదు. స్కిల్ కేసులో చంద్రబాబును అరెస్టు చేసిన క్రమంలో కూడా చంద్రబాబుకు మద్దతుగా రేవంత్‌రెడ్డి అనేక మార్లు వైసిపి ప్రభుత్వంపై వ్యాఖ్యలు చేసి తాను చంద్రబాబు మనిషినేననే రేవంత్‌రెడ్డి తన మాటల ద్వారా స్పష్టం చేశారు. తెలంగాణలో ఎన్నికల ఫలితాలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని షాక్‌కు గురి చేయగా,టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు మాత్రం కొత్త ఉత్సాహాన్ని ఇచ్చినట్లుగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. మొత్తంగా చూసుకుంటే తెలంగాణ రాష్ట్రంలో పోటీకి కూడా టిడిపి అభ్యర్థులను నిలపకుండ వ్యూహాత్మకంగా రేవంత్‌రెడ్డి కోసమే చంద్రబాబు నిర్ణయం తీసుకున్నాడని ప్రచారమైన వేళ,తాజాగా వచ్చిన తెలంగాణ ఫలితాలు మాత్రం తెలుగు తమ్ముళ్లకు, పసుపు దళానికి నూతన ఉత్తేజాన్ని కలిగిస్తున్నాయని చెప్పొచ్చు.

దీంతో తెలంగాణలో అభయహస్తం గెలుపుతో..ఆంధ్రాలో తెలుగుదేశం గెలుపు ఖాయమని తెదేపా నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# సతీష్‌కుమార్ ఓటమి భరించలేక యువకుడి ఆత్మహత్యాయత్నం

## అధైర్యపడకండి.. అండగా ఉంటా: మాజీ ఎమ్మెల్యే వొడితల

**హుస్నాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త :** హుస్నాబాద్ బిఆర్ఎస్ పార్టీ శాససభ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ ఓటమి పాలు కావడం పట్ల మనస్థాపానికి గురైన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కూతాటి విజయ్ భాస్కర్ ఆదివారం రాత్రి విషతుల్య రసాయనాలు తాగి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించాడు. విషయం గమనించిన కుటుంబ సభ్యులు విజయ్‌భాస్కర్‌ను హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు ప్రాథమిక చికిత్స చేసి పరిస్థితి విషమంగా ఉండడంతో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అంతకు ముందు హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకునేందుకు నిరాకరించిన విజయ్‌భాస్కర్‌తో బిఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీష్‌కుమార్‌తో వైద్యులు ఫోన్‌లో మాట్లాడించారు. సతీష్‌కుమార్ మాట్లాడుతూ రాజకీయాల్లో గెలుపు ఓట ములు సహజమని వాటి కోసం ఇలా చేయడం సరికాదని నచ్చజెప్పి వైద్యం చేయించుకునేందుకు ఒప్పించారు.తన ఓటమి పట్ల కార్యకర్తలు,నాయకులు ఆందోళన చెంది ఇలాంటి కార్యక్రమాలు పాల్పడి తనను బాధించవద్దన్నారు. ఓడిపోయినా నమ్ముకున్న కార్యకర్తల కొరకు ఎప్పటికి అండగా ఉంటానన్నారు.

# బిఆర్ఎస్ ఓటమితో ఆగిన భూనిర్వాసితుని గుండె

**ములుగు, డిసెంబరు 4, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం ఓటమి పాలైందన్న విషయాన్ని తెలుసుకొని భావోద్వేగానికి గురై గుండెపోటుతో వ్యక్తి మరణించిన సంఘటన ములుగు మండలం మామిడ్యాల గ్రామంలో చోటుచేసుకుంది. కొండపోచమ్మ సాగర్‌లో భూములు కోల్పోయి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అందని కుటుంబాలకు ఎన్నికల తర్వాత ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నేరుగా సిఎం కెసిఆర్ వారితో మాట్లాడి వారికి రావాల్సిన ప్యాకేజీలన్నింటినీ అందిస్తామని ఓ సమావేశంలో ఆయన హామీ ఇచ్చారు. ఆదివారం రోజు ఎన్నికల కౌంటింగ్ పూర్తయి బిఆర్ఎస్ ప్రభుత్వానికి సరిపడా సీట్లు రాక కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందన్న విషయం తెలుసుకున్న రాచకొండ సత్తయ్య(50) తన మేనల్లుడు నవీన్‌తో ఫోన్‌లో మాట్లా డుతూ హామీ ఇచ్చిన ప్రభుత్వమే లేనప్పుడు మాకు ప్యాకేజీ ఇచ్చేది ఎవరు అంటూ భావోద్వేగానికి గురై చాతిలో నొప్పి వస్తుం దంటూ స్పృహ కోల్పో వడంతో అతన్ని స్థానికులు ఆసుపత్రికి తరలి స్తున్న క్రమంలో మా ర్గమధ్యంలో మృతి చెందాడు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని గ్రామస్తులు, మృతునికి బంధువులు కోరుతున్నారు.


రాచకొండ సత్తయ్య (ఫైల్)

# టిఎస్‌పిఎస్‌సి చైర్మన్‌గా ప్రొ.కోదండరాం?

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్‌సి) చైర్మన్‌గా టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాంను నియమించే అవకాశం ఉన్నట్లు సమాచారం. తెలంగాణ అసెంబ్లీకి జరగిన ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ సమస్య ప్రధాన అంశంగా మారింది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుద్యోగులు పేపర్ లీకేజ్‌లు, గ్రూప్ 1, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణలో వైఫల్యం వంటి సమస్యలను ఎదుర్కొన్నారు. దీంతో టీఎస్‌పీఎస్‌సి చైర్మన్‌ను మార్చకపోవడం వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చింది. ఈ కారణంగా నిరుద్యోగులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఓట్లు వేశారు. ఎన్నికల ప్రచార సమయంలోనే కాంగ్రెస్ పార్టీ ఈ అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించింది. దీంతో టీఎస్‌పీఎస్‌సికి నిఖార్సైన తెలంగాణ ఉద్యమకారుడు పదవులకు దూరంగా ఉన్న ప్రొ.కోదండరాం వంటి విద్యావేత్తకు పదవి అప్పగిస్తే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందనే ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే టీఎస్‌పీఎస్‌సి చైర్మన్‌గా ప్రొ.కోదండరాంను నియమించే అవకాశం ఉందని జోరుగా ప్రచారం జరుగుతోంది.

# టిఎస్‌అసెంబ్లీలో పెరిగిన మహిళా ఎమ్మెల్యేలు

## 2014లో 9 మంది ఎన్నిక, 2018లో 6కు పడిపోయిన సంఖ్య

## ఈసారి 10 మందికి పెరిగిన ప్రాతినిధ్యం



**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఈ సారి మహిళా ఎమ్మెల్యేల సంఖ్య పెరగనుంది. మొదటిసారి రెండంకెల సంఖ్యలో మహిళలు అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించారు. అయితే ఈ సంఖ్య కూడా బాగా తక్కువనే చెప్పాలి. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీలతో పాటు, స్వతంత్రులు అందరూ కలిపి మొత్తం 221 మంది మహిళలు తాజాగా జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీలోకి దిగారు. వీరిలో కేవలం 10 మంది మాత్రమే విజయం సాధించారు. వీరిలో కాంగ్రెస్ నుండి అత్యధికంగా 6గురు, బిఆర్ఎస్ నుండి 4గురు మహిళలు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలుగా పాలకుర్తి నుండి యశ్విని‌రెడ్డి, ములుగు నుండి దనసరి అనసూయ, వరంగల్ తూర్పు నుండి కొండా సురేఖ, నారాయణపేట్ నుండి చిట్టెం పర్ణికారెడ్డి, సత్తుపల్లి నుండి మట్టా రాగమయి కోదాడ నుండి పద్మావతిరెడ్డి విజయం సాధించారు. బిఆర్ఎస్ నుండి సికింద్రాబాద్ కంటోన్మెంట్ నుంచి లాశ్యనందిత, మహేశ్వరం నుండి సబితాఇంద్రారెడ్డి, ఆసిఫాబాద్ నుండి కోవల లక్ష్మి, నర్సాపూర్ నుండి వాకిట సునీతాలక్ష్మారెడ్డి గెలుపొందారు. రాష్ట్ర వ్యాప్తంగా 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు జరిగిన ఎన్నికల్లో మొత్తంగా 221 మంది మహిళలు పోటీ చేయగా, వీరిలో ప్రధాన రాజకీయ పార్టీల నుండి 34 మంది మహిళలు ఎన్నికల గోదాలోకి దిగారు. అత్యధికంగా భారతీయ జనతా పార్టీ (బిజెపి) నుండి 13 మంది మహిళలకు టిక్కెట్ దక్కింది. కాంగ్రెస్ పార్టీ నుండి 12 మందికి, భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) నుండి 8 మంది, జనసేన పార్టీ నుండి ఒకరికి అసెంబ్లీ టికెట్లు దక్కాయి. అయితే వీరిలో 10 మంది మాత్రమే గెలుపొందారు.

కాంగ్రెస్ నుండి 6 గురు మహిళలు, భారత రాష్ట్ర సమితి నుండి 4గురు ఉన్నారు. గెలిచిన ఈ 10 మందిలో నలుగురు తొలిసారిగా అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసిన వారే కావడం విశేషం. 2014 అసెంబ్లీ ఎన్నికల నుండి చూస్తే 10 మంది మహిళలు తెలంగాణ అసెంబ్లీలోకి అడుగుపెట్టడం ఇదే తొలిసారి. వీరిలో సబితాఇంద్రారెడ్డి, గొంగిడి సునీతారెడ్డి, దనసరి అనసూయ, హరిప్రియ, పద్మాదేవేందర్‌రెడ్డి, కోవాలక్ష్మి, సునీతాలక్ష్మారెడ్డి, బడే నాగజ్యోతి, 2014 ఎన్నికల్లో అప్పటి తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్ఎస్, ప్రస్తుత భారత రాష్ట్ర సమితి) నుండి పద్మాదేవేందర్‌రెడ్డి, కోవ లక్ష్మి, కొండా సురేఖ, బొడిగె శోభ, గొంగిడి సునీతారెడ్డి, అజ్మీరా రేఖానాయక్, కాంగ్రెస్ నుండి గీతారెడ్డి, డీకె అరుణ, పద్మావతిరెడ్డి ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. అయితే 2018 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఆ సంఖ్య 6కు పడిపోయింది. ఆ ఏడాది అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కేవలం 6 గురు ఎన్నికయ్యారు. వీరిలో సబితాఇంద్రారెడ్డి, దనసరి అనసూయ అలియాస్ శీతక్క, భానోతు హరిప్రియ, అజ్మీరా రేఖానాయక్, గొంగిడి సునీతారెడ్డి, పద్మాదేవేందర్‌రెడ్డి ఉన్నారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా నేతలకు రాజకీయ పార్టీలు గణనీయమైన సంఖ్యలో టిక్కెట్లు కేటాయించాయి.

సిట్టింగ్ ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, గొంగిడి సునీతారెడ్డి, హరిప్రియ, పద్మాదేవేందర్‌రెడ్డిలను బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల బరిలోకి దింపింది. మాజీ ఎమ్మెల్యేలు, వారి బంధువులైన కోవా లక్ష్మి, సునీతాలక్ష్మారెడ్డి, బొడిగ నాగజ్యోతి, జి లాశ్యానందితకు టికెట్లు ఇచ్చి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయించింది. కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ మరియు, కొత్తగా టిక్కెట్లు ఇచ్చింది. దనసరి అనసూయ, పద్మావతిరెడ్డి, కొండా సురేఖ, సునీతారావు, సింగాపురం ఇందిర, పి విజయారెడ్డి, ఎం యశస్వినిరెడ్డి, చిట్టెం పర్ణికారెడ్డి, జి వెన్నెల, సరిత, కోట నీలిమలను కాంగ్రెస్ పార్టీ బరిలోకి దింపింది. నమరోవైపు భారతీయ జనతా పార్టీ అమరాజుల శ్రీదేవి, టి అరుణతార, డాక్టర్ భోగ శ్రావణి, రాణి రుద్రమరెడ్డి, మేఘారాణి, కంకనాల నివేదితారెడ్డి, భూక్యా సంగీతలను ఎంపిక చేసింది.

# కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై సిబిఐతో విచారణ జరపాలి



## ఆరు గ్యారంటీలకు ప్రాధాన్యత ఇవ్వాలి

## కేంద్రంలో కాంగ్రెస్ సర్కారు అవశ్యకత ఉంది: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** కాళేశ్వరం ప్రాజెక్ట నిర్మాణంపై ఇఎన్‌సి అనుమతులు లేకుండా రుణం ఎలా పొందారని, దీనిపై సిబిఐ విచారణ చేపట్టాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లాలోని ఇందిరాభవన్‌లో ఆయన సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఉద్యమ నాయకుడిగా కెసిఆర్‌కు రెండుసార్లు అధికారం అప్పగిస్తే 60 వేల కోట్లతో మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన రాష్ట్రాన్ని 6 లక్షల కోట్ల అప్పులతో అప్పుల కుప్పగా మార్చారని, దాంతో రాష్ట్రం దశాబ్దకాలం వెనకబడిందని అన్నారు. కామారెడ్డిలో కెసిఆర్ ఓటమి ప్రజలకు కెసిఆర్ పట్ల వ్యతిరేకతకు అద్దం పడుతోంది. కమీషన్ల కక్కుర్తితో నిధులు దుర్వినియోగం చేశారని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటువేస్తే డబుల్‌బెడ్ ఇల్లు రద్దుచేస్తారని ప్రచారంచేసి, లబ్ధిదారులను భయాందోళనలకు గురిచేశారని ఆరోపించారు. మోడీ పాలనలో పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో నిత్యావసర సరుకుల ధరలు పెరిగి, సామాన్యులపై భారం మోపారని, నల్లచట్టాలు తాత్కాలికంగా ఉపసంహరించుకున్నప్పటికీ రైతుల మెడపై ఇంకా నల్ల చట్టాల కత్తి వేలాడుతూనే ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల అమలుకు ప్రాధాన్యత ఇవ్వాలని, కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర జల వనరుల శాఖ అనుమతి లేవని పేర్కొన్నారని, సిడబ్ల్యూసి అనుమతి లేకుండా రుణ సౌకర్యం ఎలా కల్పించారని, అనుమతులు ఎలా మంజూరు చేశారనే అంశాలపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టాలన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పాలించలేదు.. తెలంగాణ ఐదేళ్లు వెనక్కి

## బండి సంజయ్ మార్పుతో బిజెపికి దెబ్బ : మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి


మీడియా సమావేశంలో బిజెపి జాతీయ కార్యవర్గసభ్యుడు, మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పరిపాలన చేయలేదని., సుమారు 7లక్షల కోట్ల అప్పులో ఉన్న రాష్ట్రాన్ని గట్టెక్కించలేదని బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యుడు, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జితేందర్‌రెడ్డి మాట్లాడారు. గెలుపోటములు రాజకీయంలో సహజమేనని తన కొడుకు మిథున్‌రెడ్డి సుమారు 20వేల ఓటర్ల వరకు సాధించాడని, సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

ప్రజలు మార్పు కోరుకున్నారని, బీఆర్ఎస్ వొద్దనుకున్నారని కేసీఆర్‌కు సెలవు చెప్పాలని నిర్ణయించుకున్నారని అందుకు నిదర్శనమే ఈ ఫలితాలన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ వచ్చే అవకాశం లేనందునా, తెలంగాణలో కాంగ్రెస్ హామీలను నెరవేర్చడం సాధ్యంకాదన్నారు. కాంగ్రెస్ అంటే స్కాంలు, మాఫీ యాలు, బెల్ట్ షాపుల దందా ఉంటుం దన్నారు. బీజేపీలో నాయకత్వ మార్పులు చోటు చేసుకోవడంతో రాష్ట్రంలో పటు ్టకోల్పోయినట్లు వెల్లడించారు. బీజేపీ అధ్యక్ష పదవి నుంచి బండి సంజయ్‌ను పక్కన పెట్టడంతో క్రమంగా కాంగ్రెస్ చేతిలోకి వెళ్లిపోయిందని చెప్పారు. యువకులు బండి సంజయ్ నాయకత్వాన్ని కోరుకున్నారని బండి వల్ల పార్టీకి పెద్ద ఎత్తున హైప్ వచ్చిందన్నారు. బీజేపీనుంచి బండి సంజయ్ ను తప్పించడంతో ప్రజలకు ఆల్టర్నేటివ్ లేక కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారని పేర్కొన్నారు. తెలంగాణలోనూ డబుల్ ఇంజిన్ సర్కారు వస్తేనే సమన్యాయం జరుగుతుందన్నారు.

2024లో కేంద్రంలో మోడీ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వమే వస్తుందని, ఇటీవల 3రాష్ట్రాల్లో బీజేపీ సాధించిన విజయాలే అందుకు నిదర్శనమన్నారు. సమావేశంలో బీజేపీ మహబూబ్‌నగర్ అభ్యర్థి మిథున్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి, ప్రేమేందర్‌రెడ్డి పాల్గొన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A, NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14